ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 03.01.2026 | సంపుటి :12 | సంచిక : 165 | పేజీలు :12 | వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370






## తల్లిదండ్రుల వాట్సప్‌కే హాల్‌టికెట్లు

**ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం**



హైదరాబాద్(జనంసాక్షి): ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ పరీక్షల హాల్‌టికెట్లను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్‌కి పంపనున్నట్టు ఇంటర్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో 45 రోజుల

మిగతా 2లో..

## తెలంగాణను కమ్మేసిన పొగమంచు..




**హైదరాబాద్- బెంగళూరు హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్**

**రహదారి కనబడక పరస్పరం నాలుగు లారీలు ఢీ**

హైదరాబాద్(జనంసాక్షి): నగర శివారు ప్రాంతాల్లో భారీగా పొగమంచు కమ్ముకుంది. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-

మిగతా 2లో..



# మార్చి 31లోగా

## మూసీ రివర్‌ఫ్రంట్ ప్రారంభం

- నదీ పునరుజ్జీవంతో నగరానికి మహర్దశ
- నిర్వాసితులకు పక్కా ఇళ్లు కట్టించి ఇస్తాం
- మూసీ పొడవునా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

"3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణను చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీలు నగరానికి తరలించాలని ప్రణాళిక. హైదరాబాద్? ప్రజల దాహార్తి తీర్చేందుకు 15 టీఎంసీలు తరలించాలని యోచన. మరో 5 టీఎంసీలు గండిపేటకు తరలించాలని ప్రణాళిక. రూ.7 వేల కోట్ల వ్యయంతో గోదావరి నదీ జలాలు తరలింపు. మూసీ, ఈసీ, గోదావరి నదుల సంగమంగా అభివృద్ధి పనులు. రాబోయే రెండేళ్లలో గోదావరి జలాలు గండిపేటకు తరలిస్తాం. మార్చి 31 లోగా టెండర్లు పూర్తి చేసి మొదటి దశ చేపట్టాలని యోచన చేస్తున్నాం. గండిపేట, హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 21 కి.మీ. మొదటి దశ పనులు చేస్తాం. రూ.4,100 కోట్ల ఏడీబీ రుణాలతో మొదటి దశ చేపట్టాలని యోచన చేస్తున్నాం." - ముఖ్యమంత్రి రేవంత్

- మూసీ పరివాహకరంలో నైట్‌బజార్‌ల అభివృద్ధి
- అంతర్జాతీయ కన్సల్టెంట్లతో ప్రణాళికలు
- డిపిఆర్ సిద్ధం కాగానే ఎమ్మెల్యేలకు వివరణ
- కొందరు కావాలనే మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- అసెంబ్లీలో మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ వివరణ

హైదరాబాద్(జనంసాక్షి): మూసీ పునరుజ్జీవనంతో హైదారబాద్ ఖ్యాతిని మరింత పెంచడంతో పాటు, మెరుగైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మూసీ పొడవునా గోదావరి నీటిని పారించి సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ క్రమంలో నిర్వాసితులకు పునరావసం కూడా కల్పిస్తామని అన్నారు. నిజాం ఎంతో ముందుచూపుతో మూసీ పొడవునా మంచి కట్టడాలు కట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో జరగిని చర్చలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు

మిగతా 2లో..

'వీబీ జీ - రామ్ జీ'ను వ్యతిరేకిస్తూ

## అసెంబ్లీ తీర్మానం

## అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నాం

**బీఏసీ నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు : హరీశ్**

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

**నెలాఖరులో నోటిఫికేషన్‌కు అవకాశం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**

వివరాలు 2వ పేజీలో..



## జలజగడాల పరిష్కారానికి కమిటీ

**నియమించిన కేంద్రప్రభుత్వం • ఇరు రాష్ట్రాల అధికారులకు చోటు**

న్యూఢిల్లీ(జనంసాక్షి):తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్

మిగతా 2లో..

## నేడు డీజీపీ ముందు బర్సే దేవా లొంగుబాటు



- మావోయిస్టు అగ్రనేతతో పలువురు సభ్యులూ కూడా..
- నేడు అధికారికంగా ప్రకటించనున్న శివధర్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా బర్సే బాధ్యతలు నిర్వర్తించారు. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీలో దేవా కీలకంగా ఉన్నారు. మావోయిస్టు పార్టీ సాయుధ బలగాల వ్యవహారాలను చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఛత్తీస్‌గఢ్‌లో ఒకే గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మావోయిస్టులకు ఆయుధాల సరఫరాలో దేవా కీలక పాత్ర పోషించారు.

మిగతా 2లో..

## కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే

- మాజీ సీఎంపై ముఖ్యమంత్రి రేవంత్ భాష తీరు దారుణం
- హరీశ్‌రావు బబుల్ షూటర్ మాత్రమే
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత వ్యాఖ్యలు



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయంగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్‌ను ఉరి తీయాంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మీద సీఎం భాష సరికాదన్నారు. కేసీఆర్‌ను ఒకసారి ఉరితీయాలంటే

మిగతా 2లో..

## కవిత కేసీఆర్ వదిలిన బాణమే

**అందులో అనుమానం లేదు: మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ వదిలిన బాణం కవిత అని ఆయన అభివర్ణించారు. కవిత కన్ఫ్యూజన్‌లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తోందని వ్యంగ్యంగా అన్నారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన తండ్రి మీద సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె.. హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదు? అంటూ కవితను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. సీఎం స్పందనపై కవిత శుక్రవారం కాస్తా ఘాటుగా స్పందించారు. దీనికి కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు. తనకు

మిగతా 2లో..



## కాల్వలో పడ్డ స్కూల్ బస్సు

- తృటిలో తప్పిన పెను ప్రమాదం
- 40 మంది విద్యార్థులకు గాయాలు

పెనుబల్లి(జనంసాక్షి): ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణేశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలు దేరింది. గణేశ్‌పాడు గ్రామ

మిగతా 2లో..

దుర్గం చెరువు ఆక్రమణ..

**ఎమ్మెల్యే కొత్తప్రభాకర్‌రెడ్డిపై**

## కేసు

హైదరాబాద్(జనంసాక్షి): నగరంలోని దుర్గం చెరువును ఆక్రమించారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కేసు నమోదు అయింది. హైడ్రా అధికారుల ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ను ఆక్రమించి పార్కింగ్‌కు వాడుతున్నారని అధికారులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డితో పాటు వెంకట్‌రెడ్డి అనే వ్యక్తిపై అధికారులు ఫిర్యాదు చేశారు.



ఖమేనీ పాలనపై ఇరాన్‌లో

## తిరుగుబాటు

**ధరల పెరుగుదల, కరెన్సీ విలువ పతనంతో దేశ ప్రజల ఆందోళనలు**

**టెహ్రాన్‌లో మొదలై దేశవ్యాప్తంగా విస్తరించిన నిరసనలు**

**అజ్నా, లోర్డెగాన్, కూహ్‌దాష్ట్ ప్రాంతాల్లో తారస్థాయికి ఆందోళనలు**

టెహ్రాన్(జనంసాక్షి):ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయిన ఇరాన్‌లో నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. పెరిగిన ధరలకు తోడు రికార్డు స్థాయిలో కరెన్సీ విలువ పడిపోవడంతో ప్రజలందరూ వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పతనానికి నిరసనగా ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో ఏడుగురు మరణించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో భద్రతా దళానికి చెందిన ఓ సభ్యుడు కూడా ఉన్నట్లు పేర్కొన్నాయి. ఇరాన్‌లో నెలకొన్న దారుణ పరిస్థితులను నిరసిస్తూ రాజధాని టెహ్రాన్‌లో ప్రారంభమైన ఈ అల్లర్లు, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా లూర్ తెగకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉండే అజ్నా, లోర్డెగాన్, కూహ్‌దాష్ట్ నగరాల్లో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ భవనాలపై ఆందోళనకారులను రాళ్లు రువ్వగా వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. కొన్ని చోట్ల పరిస్థితులు చేయి దాటిపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. శాంతికి విఘాతం కలిగించారనే ఆరోపణలతో పశ్చిమ టెహ్రాన్‌లోని మలార్డ్ జిల్లాలో 30, కూహ్‌దాష్ట్ నగరంలో 20 మంది నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

**ఒక అమెరికన్ డాలర్ విలువ దాదాపు 1.4 మిలియన్ రియల్స్**

అమెరికా డాలర్‌తో పోలిస్తే ఇరాని కరెన్సీ రియల్ విలువ దారుణంగా పడిపోయింది.

మిగతా 2లో..

### హద్దు మీరారో జాగ్రత్త!

- నిరసన కారులపై కాల్పులు జరిపితే మేం జోక్యం చేసుకోవాల్సి వస్తుంది
- ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

వార్త 2 లో

# నీరే కాదు.. విషాన్ని పంపిణీ చేస్తోంది

**ఇండోర్‌లో మరణాల నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రాహుల్ మండిపాటు**

**రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని ఆవేదన**



న్యూఢిల్లీ(జనంసాక్షి):కలుషిత నీరు తాగి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు అక్కడి ప్రభుత్వం నీరు కాకుండా.. విషాన్ని పంపిణీ చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని రాహుల్ విమర్శించారు. కలుషిత నీరు తాగడం వల్ల చాలా మంది ఇళ్లలో విషాదం నెలకొందని.. పేదలు నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. దీనికి తోడు అధికార భాజపా నేతలు నిర్లక్ష్యపు ప్రకటనలు చేయడాన్ని తప్పుబట్టారు. బాధిత కుటుంబాలకు ఓదార్పు ఇవ్వకుండా.. అహంకారంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 'మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటి గురించి గతంలో ప్రజలు పదే పదే ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? తాగే నీటిలో మురుగునీరు ఎలా కలిసింది? వెంటనే నీటి సరఫరా ఎందుకు ఆపలేదు? బాధ్యులైన అధికారులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?' అని రాహుల్ ప్రశ్నించారు.

మిగతా 9లో..



## మురుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే..

**ఇండోర్ మరణాలపై ఘటనలో అధికారుల వెల్లడి**

బోపాల్(జనంసాక్షి):మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో కలుషిత నీరు తాగి పలువురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని తాజాగా తెలిసింది వరుసగా కొన్నేళ్లపాటు దేశంలోని అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలి స్థానం దక్కించుకుంటోన్న ఇండోర్‌లో ఈ ఘటన

మిగతా 2లో..

ట్రంప్ వైఖరి వల్లే అమెరికా - భారత్

## దూరం..దూరం

- మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగత విభేదాలు..
- ఇది ఇరుదేశాల ప్రయోజనాలకు ప్రమాదకరం
- అమెరికా కాంగ్రెస్ సభ్యుడు సుహాస్ సుబ్రమణ్యం

వాషింగ్టన్(జనంసాక్షి):రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. భారత్‌తో అనుసరిస్తున్న విధానాలను అమెరికా కాంగ్రెస్ సభ్యుడు సుహాస్ సుబ్రమణ్యం తప్పుబట్టారు ట్రంప్ తన చర్యలతో భారత్- అమెరికాల మధ్య సంబంధాలను పూర్తిగా దెబ్బతీశారని ఆరోపించారు. ఇది ఇరు దేశాల ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. డెమోక్రటిక్ నేత సుబ్రమణ్యం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'ట్రంప్ తన తొలివిడత

మిగతా 2లో..



పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగదోసే

## కయ్యాలమారి

**దాని నుంచి తన ప్రజలను రక్షించుకొనే హక్కు భారత్‌కు ఉంది**

**విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్**



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉగ్రవాదం నుంచి తన ప్రజలను రక్షించుకొనే హక్కు భారత్‌కు ఉందని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగదోసే కయ్యాలమారి మన పొరుగు దేశమని పేర్కొంటూ ఈ వ్యాఖ్య చేశారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి విద్యార్థులతో మాట్లాడారు. అలాగే ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ.. "మనం ఏం చేయాలో.. ఏం చేయకూడదో ఇతరులు నిర్ణయించలేరు" అని తేల్చి చెప్పారు. "మీ పొరుగువారు చెడ్డవారు ఉండొచ్చు. దురదృష్టవశాత్తూ మన దేశానికీ ఉన్నారు. వారు ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తుంటే.. ఆ ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు మనకుంది. మనం ఆ హక్కును వినియోగించుకుంటాం. దానిని ఎలా వాడతామనేది మన నిర్ణయం పైనే ఆధారపడి ఉంటుంది. అంతేకానీ ఆ అంశంలో ఇతరులు ఎవరూ తల దూర్చలేరు. మనల్ని మనం రక్షించుకోవడానికి మనం చేయాల్సిందంతా చేస్తాం" అని జైశంకర్ వెల్లడించారు.

జనంసాక్షి www.janamsakshi.org
శనివారం 03.01.2026

# అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నాం

**బీఏసీ నిర్ణయాలకు విరుద్ధంగా సమావేశాల నిర్వహణ: హరీశ్‌రావు**



**హైదరాబాద్,జనవరి2(జనంసాక్షి):** అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, స్పీకర్ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్‌పార్క్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చాం. ప్రజాస్వామ్య విలువలకు అధికార పక్షం పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభ నిర్వహిస్తున్నారు. సభను సీఎం రేవంత్ బూతుల మయం చేశారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎంను విమర్శించవద్దని స్పీకర్ అంటే ఎలా? ప్రధానిని రాహుల్‌గాంధీ విమర్శించడం లేదా? మూసీ కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేయాలి. అసెంబ్లీని గాంధీభవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ మారుస్తున్నారు. మేం ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఈ క్రమంలో నేటి అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రేపటి సభకు హాజరు కావొద్దని పేర్కొన్నారు. శనివారం ఉదయం తెలంగాణ భవన్ లో కృష్ణా నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. బీఏసీలో మాట్లాడిన మాటలు, తీసుకున్న నిర్ణయాలు వేరు అసెంబ్లీలో పెట్టినవి వేరు.. బీఏసీలో తీసుకున్న నిర్ణయాలు పెట్టకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీకి సంబంధించి కొన్ని ప్రశ్నలను సభలో సంధించాం.. వాటిపై సమాధానాలు ఇవ్వకుండా సీఎం మాట్లాడుతున్నారు.. అసెంబ్లీని సీఎం బూతులమయం చేశాడని ఎద్దేవా చేశారు. ఇలా మాట్లాడిన స్పీకర్ ఆయనకి అడ్డు చెప్పలేదు.. బీఆర్ఎస్ కి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోతే ఇక సభకు ఎందుకు రావాలని హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్న సాగర్ నుంచే నీరు తెస్తున్నారా అని అడిగాం.. మూసీ ప్రక్షాళనకు నడుము బిగించిందే బీఆర్ఎస్.. బాడీ షేమింగ్ కు ముఖ్యమంత్రి పాల్పడుతున్నారు.. రౌడీషీటర్స్ ఇంకా మంచిగా మాట్లాడుతారని హరీష్ రావు అన్నారు. ఇక, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. మైక్ ఇవ్వకుండా శాసనసభలో కూర్చోవడం వేస్ట్.. స్పీకర్ పక్షపాత వైఖరికి నిరసనగా ఈ సెషన్ ను బీఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుంది.. సభలో అందరికీ సమాన హక్కులు ఉండాలి.. సీఎం అడ్డగోలుగా మాట్లాడితే స్పీకర్ అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని మాజీ మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

# మార్చి 31లోగా మూసీ రివర్‌ఫ్రంట్ ప్రారంభం

కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని దుర్భర పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని సిఎం తెలిపారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉందని, అందులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నామని వివరించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదని రేవంత్ వివరించారు. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని విపక్ష పార్టీలోని పలువురు కీలక నేతలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు. మూసీ కాలుష్యం కంటే కొందరు మనుషుల కడుపులో ఉన్న విషం అత్యంత ప్రమాదకరమన్నారు. తాను వివరాలు చెబుతుంటే ఎందుకు విషం కక్కుతున్నారంటూ విపక్ష సభ్యులను ఆయన సూటిగా నిలదీశారు. ప్రజలకు నిజాలు తెలియవద్దని చర్చ జరగకుండా చూడాలనుకుంటున్నారా? అని వారిని ప్రశ్నించారు. వివరాలు చెబుతుంటే నొప్పి ఎందుకు మీకు అంటూ విపక్ష సభ్యులపై ఆయన మండిపడ్డారు. మూసీకి అడ్డంగా పడుకుంటామంటున్న వారు..మొన్న వర్షాలు వచ్చినప్పుడు ఎక్కడికిపోయారంటూ వారిని సీఎం రేవంత్ రెడ్డి కడిగేశారు. కొంతమంది తనను రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటున్నారని.. రియల్ ఎస్టేట్ సైతం ఒక ఇండస్ట్రీనే అని ఆయన వివరించారు. హైటెక్ సిటీ నిర్మించాలనుకున్నప్పుడు కూడా ఇలాంటి విమర్శలే చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకు పట్టణీకరణ పెరుగుతుందని చెప్పారు. రాబోయే 20 ఏండ్లలో 75 శాతానికి పట్టణీకరణ పెరుగుతుందని తెలిపారు. తెలంగాణలో మూసీ నది 240 కిలోమీటర్లు ప్రవహిస్తుందన్నారు. అనంతగిరి హిల్స్ నుంచి వాడపల్లి వరకు మూసీ ప్రవాహం ఉందన్నారు. మూసీ, ఈసీ నదులు కలిసే చోటు బాపుఘాట్ నిర్మిస్తామని.. అందుకే అక్కడ గాంధీసరోవర్ ప్రాజెక్ట్ చేపట్టామని తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి జరుగు తుందని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనను మొదట 21 కిలోమీటర్లు చేయాలని చూస్తున్నామని.. హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. మార్చిలో తొలి దశ పనులు ప్రారంభిస్తామన్నారు. సంక్రాంతిలోగా తొలి దశ డీపీఆర్‌పై క్లారిటీ ఇస్తామని పేర్కొన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 51 కి.మీ మూసీ అభివృద్ధి చేస్తామని వివరించారు. 51 కి.మీ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. మీరాలం ట్యాంక్ కూడా మూసీ అభివృద్ధిలో భాగమేనని స్పష్టం చేశారు. ఈ ట్యాంక్‌పై రూ.450 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.



నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని మండిపడ్డారు. నదీ పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని చెప్పారు. మూసీ నది కలుషితం కారణంగా నల్లగొండ జిల్లాలో ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీటి నుంచి కాపాడాలని వేలాదిగా విజ్ఞప్తులు వచ్చాయన్నారు. ఏడాదంతా మూసీలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చి నిర్మిస్తామని తెలిపారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వచ్చే మూడు నెలల్లో అంచనాలు ఫైనల్ చేస్తామని ప్రకటించారు. ఏడీబీ బ్యాంకు రూ.4,100 కోట్ల రుణం ఇస్తుందన్నారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. డిపిఆర్ పూర్తయ్యాక అసెంబ్లీలో చర్చిస్తామని, సభ్యుల సూచనలు కూడా స్వీకరిస్తామని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. మీ నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో చెప్పాలని సూచించారు. పేదలకు మంచి ఇళ్లు కట్టించి వారికి మెరుగైన వసతులు కల్పిద్దామని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. తాము మంచి పని చేయాలనుకుంటున్నాం? మీ సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక ఎమ్మెల్యేలందరికీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి సలహాలు తీసుకుంటామని గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ‘వీబీ జీ - రామ్ జీ’ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం

**హైదరాబాద్(జనంసాక్షి):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ‘వికసిత్ భారత్– గ్యారెంటీ ఫర్ గ్రామీణ్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ చట్టం’ (వీబీ జీ రామ్ జీ) తీసుకొచ్చింది. దానిని వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. అత్యంత పేదల కోసం ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపనుంది.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు

- నెలాఖరులో నోటిఫికేషన్‌కు అవకాశం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్‌చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.రేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే..

చోటుచేసుకోవడం పలు ప్రశ్నలకు దారితీస్తోంది. ఆ నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. “భగీరథ్‌పుర్‌లోని మంచినీటి పైప్‌లైన్‌లో లీకేజీని గుర్తించాం. మరుగుదొడ్డి నుంచి ఆ పైప్‌లైన్ వెళ్తోంది. అదే నీటి కాలుష్యానికి కారణమై డయేరియా, తీవ్ర అనారోగ్యానికి దారితీసి ఉండొచ్చని అనుమానిస్తున్నాం” అని మీడియాకు వెల్లడించారు కలుషిత నీరు తాగడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ల్యాబ్ నివేదిక నిర్ధరించింది. ఈ నీరు తాగడంతో వారం రోజుల వ్యవధిలోనే 10 మంది మృతి చెందారని ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు. 1100 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారని, అందులో చాలామంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని మేయర్ చెప్పారు. బాధ్యులకు శిక్ష తప్పదని మధ్యప్రదేశ్ మంత్రి కైలాశ్ విజయ్‌వర్గీయ వెల్లడించారు.

# మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేస్తాం

- జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందిస్తాం
- పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై శ్రీధర్ బాబు
- నిపుణుల సలహాతో ముందుకు వెళ్లాలన్న కూనంనేని



**హైదరాబాద్(జనంసాక్షి):** మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం జరిగిందన్నారు. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత ముమ్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే పక్రియ చేపట్టాం అన్నారు. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర్ణయించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో ముమ్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం అని మంత్రి వెల్లడించారు. జీహెచ్ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారని శ్రీధర్ బాబు అన్నారు..

## తెలంగాణను కమ్మేసిన పొగమంచు..

బెంగళూరు హైవేలపై దట్టంగా అలముకోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పొగమంచుతో హైదరాబాద్- బెంగళూరు హైవేపై నాలుగు లారీలు పరస్పరం ఢీకొన్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. శంషాబాద్ నుంచి పాలమాకుల వరకు సుమారు 10 కి.మీ మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఔటర్ రింగ్ రోడ్డుపైనా పొగమంచుతో ఇబ్బందులు పడుతున్నారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. అబ్దుల్లాపూ ర్‌మెట్-ఘట్‌కేసర్ బైపాస్ మార్గంలో పది అడుగుల దూరంలోని వాహనాలు కూడా కనిపించడం లేదు. సూర్యోదయం తర్వాత కూడా పొగమంచు దట్టంగా అలముకుంది. ఇంతగా ఎప్పుడూ చూడలేదని వాహనదారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## తల్లిదండ్రుల వాట్సప్‌కే హాల్‌టికెట్లు

నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్‌నకు వారి పిల్లల హాల్‌టికెట్లను పంపనున్నారు. తద్వారా హాల్ టికెట్‌లో తప్పొప్పులను ముందే గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు హాల్‌టికెట్‌లో ముద్రించిన వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కి సమాచారం ఇవ్వాలని ఇంటర్ బోర్డ్ ఓ ప్రకటనలో తెలిపింది. హాల్‌టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం చిరునామాతో పాటు ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.

## నేడు డీజీపీ ముందు బర్సే దేవా లొంగుబాటు

నిన్న తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దు నుంచి బర్సే దేవా బృందాన్ని పోలీసులు తీసుకొచ్చారు. బర్సే లొంగుబాటు వివరాలను డీజీపీ శివధర్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించనున్నారు.

## కాల్వలో పడ్డ స్కూల్ బస్సు

శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిందే..

రేవంత్ రెడ్డిని పదిసార్లు ఉరి తీయాలంటూ మండిపడ్డారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కవిత మాట్లాడుతూ.. ఈ సమావేశాలకు కేసీఆర్ వచ్చి సమాధానాలు చెప్పకపోతే బీఆర్ఎస్ పని ఖతం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాల్సిందే అని పట్టుబట్టారు. సభకు రాకుండా పిల్ల కాకుల మీద సభా సమయాన్ని వదలొద్దంటూ హితవుపలికారు. ఈ విషయంలో ఒక కూతురుగా తన రక్తం ఉడుకుతోందన్నారు. ఉద్యమకారుడిని ఉరితీయాలని అంటే రక్తం మరుగుతోందని చెప్పారు. శాసన మండలి వద్ద మీడియాతో ఆమె చిట్‌చాట్ నిర్వహించారు. నా రాజీనామా ఆమోదం కోరేందుకు మండలికి వచ్చాను. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు సరికాదు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడి నోరు మూయించాలి. బీఆర్ఎస్ మనుగడ కొనసాగాలంటే ఆయన అసెంబ్లీకి రావాలి. నదీ జలాల అంశాన్ని పిల్లకాకుల మీద వదిలేయవద్దు. బీఆర్ఎస్‌లో బబుల్ షూటర్లకే డిప్యూటీ లోర్ లీడర్ పదవులు ఇచ్చారని కవిత వ్యాఖ్యానించారు. సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రేవంత్ తెచ్చిన ప్రాజెక్టులు ఎన్ని అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావును ఉద్దేశించి కవిత మరోసారి తీవ్రమైన ఆరోపణలు చేశారు. హరీష్ రావు ఒక బచ్చా అని అన్నారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏం తెలుసు అంటూ హరీష్‌ను టాగంట్ చేస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ సభకు రాకపోతే హరీష్ రావే అన్నీ చూసుకోవడం సరికాదని.. కేసీఆర్ సభకు వచ్చి సమాధానం చెప్పాలని కవిత వ్యాఖ్యలు చేశారు.

## కవిత కేసీఆర్ వదిలిన బాణమే

సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ఎవరు ఏమన్నా అంటే కౌంటర్ ఇస్తానన్నారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మంత్రి పదవి కోసం తాను ఏ రోజు పాకులాడలేదని చెప్పారు. మంత్రి పదవి కావాలంటూ తాను ఎవరిని అడగలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవినే తాను త్యాగం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనకు, తన తమ్మునికి మధ్య ఎటువంటి గొడవలు లేవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# జలజగడాల పరిష్కారానికి కమిటీ



సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వాములై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.

**పరిష్కారానికి కేంద్రం చొరవ: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** జల వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోట్ఫి÷ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

## ఖమేనీ పాలనపై ఇరాన్‌లో తిరుగుబాటు

ప్రస్తుతం ఒక అమెరికన్ డాలర్ విలువ దాదాపు 1.4 మిలియన్ రియల్స్ పలుకుతోంది. దీని ప్రభావంతో ఇరాన్‌లో డిసెంబర్ నాటికి వార్షిక ద్రవ్యోల్బణం 52 శాతానికి చేరుకుంది. ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆమాంతం పెరిగాయి. అణు సామర్థ్యాన్ని ఇరాన్ బలోపేతం చేసుకుంటోందన్న కారణంతో గతేడాది జూన్‌లో ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ మరింత దారుణంగా పడిపోయింది. పాశ్చాత్య దేశాల ఆంక్షల వల్ల చమురు ఎగుమతులు తగ్గడంతో ఇరాన్‌లో పరిస్థితి మరింత ఊహించనంతగా దిగజారింది. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమై రోడ్లపై వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు.నిరసనకారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానన్న ఇరాన్ అధ్యక్షుడుదేశంలో ఆందోళనల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పందించారు. నిరసనకారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అంతర్గత వ్యవహారాల మంత్రిని ఆదేశించారు. అయితే ఆందోళనకారులతో చర్చలకు సిద్ధమని సంకేతాలు పంపినప్పటికీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం తన చేతుల్లో లేదన్నారు. ఇరాన్‌లో నెలకొన్న ఆందోళనల వెనుక విదేశీ నిఘా సంస్థల హస్తం ఉందని ప్రభుత్వ వర్గాలు, స్థానిక మీడియా ఆరోపిస్తున్నాయి.

దేశం నుంచి ముల్లాలు వెళ్లిపోవాలంటూ నినాదాలు 2022లో మహసా అమిని ఉద్యమం తర్వాత ఇరాన్‌లో ఇంత పెద్ద స్థాయిలో ఆందోళనలు ఇప్పుడే జరుగుతున్నాయి. అప్పట్లో హిజాబ్ చట్టాలకు వ్యతిరేకంగా నిరసనలు జరగ్గా, ఇప్పుడు దేశం నుంచి ముల్లాలు వెళ్లిపోవాలంటూ అయతుల్లా అలీ ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.

## హద్దు మీరారో.. జాగ్రత్త!

**వాషింగ్టన్(జనంసాక్షి):** ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసన కారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై కాల్పులు జరిపితే తాము జోక్యం చేసుకుంటామన్నారు. వారిని రక్షించుకుంటామని, ప్రతిస్పందనకూ పూర్తి సంసిద్ధతతో ఉన్నామంటూ ఇరాన్‌ను హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారి తీస్తుందన్నారు. తమ జాతీయ భద్రత ‘రెడ్ లైన్’ వంటిదని, దీన్ని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందన్నారు. దేశంలో పెరిగిన ధరలు, కరెన్సీ విలువ పడిపోవడంతో ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. ఈ పరిస్థితులను నిరసిస్తూ దేశమంతటా ఆందోళనలు జరుగుతున్నాయి. పలు ప్రావిన్సుల్లో తీవ్ర ఆగ్రహంతో పోలీసుల కార్లకు నిరసనకారులు నిప్పుపెట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంతోపాటు అనేకమంది గాయపడ్డారు. తాజా పరిణామాలపై ట్రంప్ స్పందించారు.

## ట్రంప్ వైఖరి వల్లే అమెరికా - భారత్ దూరం.. దూరం

- మోదీతో ట్రంప్‌నకు వ్యక్తిగత విభేదాలు..
- అమెరికా కాంగ్రెస్ సభ్యుడు సుహాస్ సుబ్రమణ్యం
- ఇది ఇరుదేశాల ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలకు ప్రమాదకరమని హెచ్చరిక

పాలనలో తీసుకున్న చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఇప్పుడు వ్యవహరిస్తున్నారు. తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి)తో సంబంధాలను బలోపేతం చేశారు. ఇప్పుడు మోదీతో ఆయనకు వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లుగా కన్పిస్తోంది. దానివల్ల చాలా ఏళ్లుగా బలంగా ఉన్న ఇరుదేశాల సంబంధాలను ఆయన చెడగొట్టుకుంటున్నారు. ఇది ఇరుదేశాలకు మంచిది కాదు’ అని ఆయన అన్నారు. భారత్ (ఎనిటతిజీ)తో సంబంధాలను బలోపేతం చేసుకోవడం అమెరికాకు చాలా ముఖ్యమని, ముఖ్యంగా చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి ఇది సాయపడుతుందన్నారు. ట్రంప్ విధించిన సుంకాలు ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలను తీవ్రంగా దెబ్బతీశాయని సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు. అమెరికా కాంగ్రెస్‌లో ఉభయపక్షాలు భారత్‌తో సంబంధాలకు కట్టుబడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విదేశాంగ విధానం దెబ్బతిందని.. ఇది తనను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. అన్ని యుద్ధాలను ముగిస్తామంటూ ట్రంప్ అధికారంలోకి వచ్చారని.. కానీ దానికి పూర్తి విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# మాంజా పంజా.. తస్మాత్ జాగ్రత్త..

- చైనా మంజా వాడితే కఠిన చర్యలు
- సోదాలు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు



హైదరాబాద్, జనవరి2 (జనంసాక్షి) : నైలాన్ 'చైనీస్' మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మృత్యువకు కారణం అవుతోంది. ఇది శోచనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్ల, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ వైర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర్ణం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది. మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు తనిఖీలు చేపట్టారు. చైనీస్ మంజా అమ్మకాలపై నిషేదం ఉందని, అమ్మితే కఠినచర్యలు తప్పవవని సైబరాబాద్ పోలీసుల సూచనలు చేశారు. చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దన్నరు. చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మిద్దెపై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయ కూడదు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం. విస్తృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు. రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి. చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు. వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి. చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించ కూడదు. చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు

- మజ్లిస్ కోసమే సభ పెట్టినట్లుగా ఉంది
- మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి



హైదరాబాద్, జనవరి2 (జనంసాక్షి) : అసెంబ్లీలో కాంగ్రెస్, మజ్లీస్ కుమ్మక్కు అయ్యాయని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మండిపడ్డారు. శాసనసభలో గంటల తరబడి మైక్‌ను మజ్లీస్‌కు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఓవైసీ కోసమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ పెట్టిందా అని ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో రాకేశ్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పదాన్ని మరిచిపోయిందని విమర్శించారు. హిందూ ఎమ్మెల్యేలను విస్మరిస్తుందని మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ విషయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్‌లో హిందూ ఎమ్మెల్యేలకు అవమానం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ ఎమ్మెల్యేలు ఉన్న చోట అభివృద్ధి ఎందుకు జరగడం లేదని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. తమ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.500 కోట్లు ఇచ్చిందని ఓవైసీ అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ప్రస్తావించారు. అత్యధిక పన్ను కడుతున్న హిందువుల సొమ్మును ముస్లింలకు దోచి పెడుతున్నారని ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేదని.. తోక లేదని ఎద్దేవా చేశారు. దోచుకోవడానికి అప్పుడు కాళేశ్వరం.. ఇప్పుడు మూసీని తెరమీదకు తెచ్చారని దెప్పిపొడిచారు. గ్రామీణ తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని ఆరోపణలు చేశారు. భూముల ధరలు పెంచుకునేందుకే.. గ్రామాలను పట్టణీకరణ చేస్తోందని అన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులతో నిజామాబాద్ జిల్లాకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాకు నష్టం చేయొద్దని హితవు పలికారు. నిజాంసాగర్ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పుణ్యకాలం గడిచిపోయిందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల కాంగ్రెస్ పాలన డీపీఆర్‌లకే సరిపోతుందని విమర్శించారు. చిన్న అంశంపైన భయపడి వాకౌట్ చేస్తే ఎలా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా కల్పిస్తామని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలకు హరీశ్‌రావు, కవితలపై ఫిర్యాదు చేయాలని సూచించారు. కవిత సరైన ఆధారాలతో హరీశ్‌రావుపై ఫిర్యాదు చేస్తానంటే తాను సపోర్టు చేస్తానని స్పష్టం చేశారు. మండలి చైర్మన్ తక్షణమే కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్ చేశారు. కవిత రాజీనామా ఆమోదించకపోవడంతో శాసన వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోతుందని చెప్పుకొచ్చారు. మండలి చైర్మన్‌ను తాను కలిసి కవిత రాజీనామా ఆమోదించాలని కోరుతానని పైడి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు.

## వరంగల్ మహానగర పునర్నిర్మాణం వేగవంతం చేయండి

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల వేదిక చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



వరంగల్ (జనంసాక్షి) : విధ్వంసమైన వరంగల్ మహానగర పునర్నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా హన్మకొండ బాలసముద్రంలో తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్ర జిల్లాల పునర్విభజన ఒక ప్రహసనంగా మారిందని, జనాభా ప్రాతిపదిక గాని , వైశాల్యం, వనరుల లభ్యత ,అభివృద్ధి సామర్థ్యం లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోకుండా కేవలం చౌకబారు రాజకీయ ప్రకటనలతో ప్రజలను ప్రలోభ పెట్టే ఎత్తుగడలతో వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు ముక్కలు చేసి ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని కాకతీయ చరిత్రను విధ్వంసం చేయడానికి పూనుకున్నారని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ గత పాలకులపై ధ్వజమెత్తారు. ప్రస్తుత పాలకులు ఈ నగర పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఈరోజు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు డాక్టర్ సంగని మల్లేశ్వర్, సాయిని నరేందర్, డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్,మెరుగు బాబు యాదవ్, డాక్టర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల బెదిరింపులపై జోక్యం చేసుకోండి

- ముఖ్యమంత్రి రేవంత్‌కు సామాజిక కార్యకర్తల లేఖ

హైదరాబాద్ (జనంసాక్షి) : సంగారెడ్డి జిల్లాలో ప్రతిపాదిత రసాయన పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణకు ముందు పోలీస్ బెదిరింపులపై సీఎం రేవంత్‌రెడ్డికి సామాజిక కార్యకర్తలు లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సామాజిక కార్యకర్తలు, పర్యావరణ కార్యకర్తలు, శాస్త్రవేత్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో ఈ నెల 3న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు ముందు పోలీసుల బెదిరింపులు, పరిపాలనా జోక్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ, మల్గి గ్రామంలో ప్రతిపాదిత ఫార్మాల్డిహైడ్ మరియు రెసిన్ తయారీ పరిశ్రమకు సంబంధించింది. ఈ పరిశ్రమ వల్ల గాలి, నీరు, వ్యవసాయం, ప్రజల జీవనోపాధులు, ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు పడే అవకాశం ఉందని, మల్గి పరిసర గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత వారం రోజులుగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ) సభ్యులు, శాస్త్రవేత్తలు మరియు సామాజిక కార్యకర్తలతో కలిసి, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని కరపత్రాలు, గ్రామ స్థాయి సమావేశాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమాలు ప్రభావిత గ్రామస్తుల అభ్యర్థన మేరకే చేపట్టినవని సంఘాలు వెల్లడించాయి. టీపీజేఏసీ జిల్లా కన్వీనర్, పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు వై.అశోక్ కుమార్‌ని, జహీరాబాద్ డీఎస్పీ సంప్రదించి గ్రామాలకు వెళ్లవద్దని, అవగాహన కార్యక్రమాల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు కార్యకర్తలు ఆరోపించారు. ఇది పౌర సమాజ కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నంగా, శాంతియుతంగా మరియు చట్టబద్ధంగా జరుగుతున్న ప్రజా పాల్గొనదలుచుకున్న చర్యలను అడ్డుకునే చర్యగా వారు అభివర్ణించారు. ఈ ఆదేశాలు జిల్లా పరిపాలన ఒత్తిడితోనే వచ్చాయని కూడా వారు అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి గ్రామస్తులు, కార్యకర్తలపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా చూడాలని, జిల్లా సివిల్ మరియు పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తమ వినతిలో వారు కోరారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లే కార్యకర్తలపై ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు లేదా ఇతర బలవంతపు చర్యలు చేపట్టబోమని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలు ప్రభావిత ప్రజలు తమ అభిప్రాయాలను అధికారికంగా నమోదు చేయడానికి ఉన్న కీలక ప్రజాస్వామ్య వేదికలని పౌర సమాజ సంఘాలు పేర్కొన్నాయి. భయ వాతావరణాన్ని సృష్టించడం లేదా ప్రజల పాల్గొనడాన్ని పరిమితం చేయడం పర్యావరణ పరిపాలన తోపాటు ప్రజాకేంద్రీత పాలన సూత్రాలను దెబ్బతీస్తుందని వారు హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఇటీవలి స్థానిక పత్రికా కథనాలు కూడా ఈ ప్రతిపాదిత పరిశ్రమపై ప్రజల వ్యతిరేకత పెరుగుతున్నట్లు సూచిస్తున్నాయి. కాలుష్య ప్రమాదాలు, రసాయన ప్రమాదాలు, రాష్ట్రాల మధ్య పర్యావరణ ప్రభావాలు, అలాగే తగిన అత్యవసర సేవలు మరియు వైద్య మౌలిక వసతుల లేమి వంటి అంశాలపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు ఈ కథనాలు పేర్కొన్నాయి.ప్రజాభిప్రాయ సేకరణను న్యాయంగా, పారదర్శకంగా మరియు భయరహితంగా నిర్వహించాలని కోరుతూ ఈ ప్రతినిధ్యానికి తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ), నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ (ఎన్ఏపీఎం), తెలంగాణ, రైతు స్వరాజ్య వేదిక, సైంటిస్ట్స్ ఫర్ పీపుల్, క్లైమేట్ ఫ్రంట్ ఇండియా, క్లైమేట్ ఫ్రంట్ హైదరాబాద్, హ్యూమన్ రైట్స్ ఫోరం, అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఏపీసీఆర్), నేషనల్ అలయన్స్ ఫర్ క్లైమేట్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ జస్టిస్ (ఎన్ఏసీఈజే), తెలంగాణ, దళిత్ బహుజన్ ఫ్రంట్, అక్షరం, అలీఫా, వాయిస్ ఆఫ్ ది పీపుల్ వంటి ప్రజాసంఘాలు, పౌర సమాజ సంస్థలు మద్దతు ప్రకటించాయి.



## సీఎం ప్రజావాణిలో 304 దరఖాస్తులు

హైదరాబాద్ (జనంసాక్షి) : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 304 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 66, రెవెన్యూ శాఖకు సంబంధించి 29, ఇందిరమ్మ ఇండ్ల కోసం 156 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 53 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

# వివాదంలో గ్రోక్ చాట్‌బాట్

న్యూఢిల్లీ, జనవరి2 (జనంసాక్షి) : ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. అసభ్య పదాలు, తిట్లతో విరుచుకుపడుతున్నట్లు గ్రోక్‌పై ఆరంభంలో విమర్శలు వచ్చాయి. రాజకీయంగానూ పక్షపాతంగా ఉందన్న ఆరోపణలూ వినిపించాయి. తాజాగా ఓ కొత్త ట్రెండ్ కారణంగా గ్రోక్ మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణ మహిళ ఫొటోను అశ్లీలంగా మార్చాలని ప్రాంప్ట్ ఇవ్వడం, దానికి గ్రోక్ సంకోచం లేకుండా సమాధానం ఇస్తుండడం వివాదస్పదమవుతోంది. దీంతో మహిళల మార్ఫింగ్ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. మహిళల గోప్యతకు సంబంధించిన ఈ అంశంపై తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా ఎక్స్‌లో నడుస్తున్న అసభ్యకర ట్రెండ్ గురించి మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నా. ఏఐ గ్రోక్‌ను ఉపయోగించి కొందరు మహిళల చిత్రాలను మార్ఫ్ చేస్తున్నారు. మహిళ ఫొటోలను అశ్లీలంగా మార్చాలని గ్రోక్‌కు ప్రాంప్ట్ ఇచ్చి.. వచ్చిన ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. ఏఐని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదు. గ్రోక్ కూడా ఇలాంటి ప్రాంప్ట్‌లను అంగీకరిస్తోంది. ఇది మహిళల భద్రతకు, వారి హక్కులకు భంగం కలిగిస్తోంది. ఇది కేవలం అనైతికమే కాదు.. నేరం కూడా అని ప్రియాంక చతుర్వేది పేర్కొన్నారు.

# మూసీ ప్రణాళికలను స్పష్టం చేయాలి

- పేదలకు అన్యాయం జరగకుండా చూడాలి
- అసెంబ్లీలో ఎఐఎం సభ్యుడు అక్బరుద్దీన్



హైదరాబాద్, జనవరి2 (జనంసాక్షి) : మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా? మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ? ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

## యాదాద్రి తరహాలో కొండట్టు అభివృద్ధి

- మండలిలో బిఆర్‌ఎస్ సభ్యుడు రమణ డిమాండ్

హైదరాబాద్,జనవరి2(ఆర్ఎన్ఎ):ఉత్తర తెలంగాణలో అతిపెద్ద దేవాలయం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి ఆలయం మాదిరిగానే వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివృద్ధి చేయాలని కేసీఆర్ భావించారని తెలిపారు. అందుకే ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొండగట్టు ఆలయ పనులను నిలిపివేసిందని విమర్శించారు. ఈ జీవో నిలుపుదలపై సమీక్ష చేశారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కొండగట్టు ఆలయ పరిధిలోకి 600 ఎకరాల భూమిని తెచ్చారని.. కానీ ప్రొసీడింగ్స్ అమలు చేయడం లేదని ఎల్.రమణ తెలిపారు. ఘాట్ రోడ్డు నిర్మాణం, పలు అభివృద్ధి పనుల కోసం రూ.500 కోట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని అన్నారు. ఆ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

## మూసీకంటే కంపుగా రేవంత్ వ్యాఖ్యలు: హరీష్



హైదరాబాద్, జనవరి2 (జనంసాక్షి) : సీఎం రేవంత్ రెడ్డి మాటలు మూసీ కంటే కంపుగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సభలో ఉన్న సభ్యులందరికీ సమానమైన హక్కులు ఉంటాయని ఆయన తెలిపారు. సభ్యుల హక్కులను కాపాడాల్సింది స్పీకరేనని స్పష్టం చేశారు. ఏడు రోజులు సభ నడుపుతామని బీఏసీలో చర్చించామని హరీశ్‌రావు తెలిపారు. కానీ బీఏసీ కాపీలో 7 రోజులు అని ఎక్కడా లేదని పేర్కొన్నారు. సభ ఎజెండా వివరాలు అర్ధరాత్రి 2 గంటలకు వస్తే.. సభ్యులు ఎలా ప్రిపేర్ అవుతారని ఆయన ప్రశ్నించారు. కాగా, రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణ అంశంపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# యూరియా కొరతపై వాయిదా తీర్మానం

- తిరస్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- చర్చించాల్సిందేనంటూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల పట్టు



హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రెండోరోజు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. యూరియా కొరతపై చర్చ జరపాలంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఇలా చేయడం సరికాదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రతీ అంశంపై జవాబు చెబుతామని తెలిపారు. ప్రశ్నోత్తరాలు జరుగుతున్నాయని... ముఖ్యమైన అంశాలపై చర్చించాల్సి ఉందన్నారు. సభకు సహకరించాల్సిందిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మంత్రి శ్రీధర్ కోరారు. సభ్యుల ఆందోళనల నడుమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అంతకుముందు అసెంబ్లీ మెంబర్స్ ఎంట్రీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేశారు. యూరియా కొరతపై చర్చించాలంటూ ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు. ఈ మేరకు తెలంగాణలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభలో వెంటనే చర్చ జరపాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాయిదా తీర్మానం పెట్టారు.

# టూవీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ప్రమాదంలో దంపతుల దుర్మరణం

హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) : ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహేద్ నగర్‌లో చోటు చేసుకుంది. సూర్యాపేట జిల్లాకు చెందిన తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు ఇటీవల దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో నివసిస్తున్న తమ కుమార్తె వద్దకు వచ్చారు. గురువారం సాయంత్రం ట్యాంక్ బండ్ చూసేందుకు వారు బైక్‌పై బయలుదేరారు. మూసారాంబాగ్ హైటెక్స్ మోటర్స్ సమీపంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ ఆర్డినెరీ బస్సు.. వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దంపతులు రోడ్డుపై పడిపోయారు. వారిపై నుంచి బస్సు వెనుక టైర్ వెళ్లడంతో తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

## నేరుగా జీరో అవర్‌తో ప్రారంభం దారుణం

- బీఆర్‌ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద

హైదరాబాద్, జనవరి2 (జనంసాక్షి) : నేరుగా జీరో అవర్‌తో శాసనసభ సమావేశాలను ప్రారంభించడం భారతదేశ చరిత్రలో తాను ఎన్నడూ చూడలేదని అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద అన్నారు. క్వశ్చన్ అవర్ లేకుండా, ఓ ఎజెండా లేకుండా, సబ్జెక్టు లేకుండా నేరుగా జీరో అవర్‌తో సభను ప్రారంభించడం ఈ మూర్ఖపు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలనే చూస్తున్నమని ఆయన వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో రేపటి ఎజెండా ఏమిటనేది ముందు రోజే సభ్యులకు తెలియజేస్తే సంబంధిత టాపిక్స్‌పై ఫలవంతమైన చర్చకు అవకాశం ఉంటుందని వివేకానంద అన్నారు. సభను పద్ధతిగా నడపాలని ఆయన హితవు పలికారు.

# ప్రకృతి సంహారం మానవాళి స్వీయ వధకు వేదిక

భారతదేశమే కాదు, ఇప్పుడు ప్రపంచమంతా ప్రకృతి యుద్ధభూమిగా మారింది. హిమాలయం నుండి ఆరావళి వరకు, వింధ్యం నుండి పశ్చిమ కనుమల వరకు, దండకారణ్యం నుండి ఈశాన్య అరణ్యాల వరకు మన సహజ వారసత్వం అంతా మొండిగా కొల్లగొడుతున్నారు. ప్రపంచ వన్యప్రాణి నిధి (డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.) 2022 నివేదిక ప్రకారం, గత 50 సంవత్సరాలలో జంతుజాలంలో 68% తగ్గింది. ఇది జరిగింది ప్రధానంగా మానవుల ప్రవర్తన వల్లే. భారతదేశంలో మాత్రమే, 2001 నుండి 2020 వరకు 18,000 చదరపు కిలోమీటర్ల అటవీ భూమి తగ్గిపోయింది ? ఇది పాకిస్థాన్ దేశపు విస్తీర్ణంతో సమానం.

**కార్పొరేట్ దోపిడీ – రాక్షసత్వం :** విశ్వసనీయ అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం, ప్రపంచ( సీఓ2) ఉద్గారాల్లో 70 శాతం కంటే ఎక్కువ 100 కంపెనీల నుండి వస్తున్నాయి. భారతదేశంలో, అటవీ, ఖనిజ, నీటి సంపదపై సంప్రదాయ హక్కులు కలిగిన గిరిజనులు, స్థానిక సంఘాలు ప్రధాన బాధితులు. ఆధునికత పేరుతో సాగుతున్న త్రవ్వకాలు ప్రకృతి సమతుల్యతకు ఘోరమైన దెబ్బతీస్తున్నాయి. ఉదాహరణకు, ఛత్తీస్గఢ్ లోని 'బైలాడిలా' ఇనుప ఖనిజ గనుల వల్ల ఆ ప్రాంతంలో సుమారు 10,000 హెక్టార్ల అడవులు నాశనమయ్యాయి. నీటి నాణ్యత ఘోరంగా క్షీణించింది. ఈ కార్పొరేట్ సామ్రాజ్యాలు దేశీయ, విదేశీ మార్కెట్లకు మన ఖనిజ సంపదను దోచుకుపోతున్నాయి, వాటి వెనుక స్థానిక సంఘాల వలస, ఆరోగ్య సమస్యలు, జీవనోపాధి నష్టం వంటి దుర్భర విషాదాలు దాగి ఉన్నాయి.

**శాసన రంగంలో రక్షణ పొరలు పగిలిపోవటం :** సుప్రీంకోర్టు ఆరావళి విషయంలో ఇచ్చిన నిర్వచనం (100 మీటర్ల ఎత్తు = కొండ; రెండు కొండలు 500 మీటర్లలో = పర్వతశ్రేణి) వాస్తవానికి పర్యావరణ రక్షణలో ఒక భయంకరమైన చిన్న తలుపును తెరిచింది. ఈ నిర్వచనంతో, అనేక పవిత్రమైన, పర్యావరణ దృష్ట్యా కీలకమైన ప్రకృతి నిర్మాణాలు "రక్షణ వలయం" నుండి బయటపడతాయి. ఆరావళిలో ఇప్పటికే 31,000కి పైగా అక్రమ గనులు పనిచేస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. హర్యానా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీకి సహజ రక్షణ కవచమైన ఈ పర్వతశ్రేణి ధ్వంసమైతే, ఈ ప్రాంతం ఎండిపోయే వరదలు, గాలి కాలుష్యం, నీటి సంక్షోభం వంటి ఘోర విపత్తులకు గురవుతుంది.

**ప్రకృతి ప్రతీకారం:** ఇప్పటికే ప్రారంభమైన నాశనం : ప్రకృతి విధ్వంసం ఇప్పుడు కేవలం భవిష్యత్తు భయం కాదు. ప్రస్తుత వాస్తవం. 2018 కేరళ వరదలు, 2013 ఉత్తరాఖండ్ మహాప్రమాదం, 2021 చెన్నై వరదలు ఇవన్నీ అతి వర్షానికి దారితీసిన అక్రమ అటవీ నిర్మూలనకు నేరుగా సంబంధించినవే. గత ఐదు దశాబ్దాలలో ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన 12,000 ప్రకృతి విపత్తుల వల్ల 20 లక్షలకు పైగా ప్రాణాలు పోయాయి. ఇది మన చర్యలకు ప్రకృతి సమర్పించే బిల్లు మాత్రమే. భారతదేశం ప్రపంచంలోనే ప్రకృతి విపత్తులకు అత్యంత హాని గురి అయిన దేశాల్లో ఒకటిగా నిలిచింది. విశ్వ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఓ.) గణాంకాల ప్రకారం, ప్రపంచంలో అత్యంత కాలుష్యం గల నగరాల్లో 14 భారతదేశంలోనే ఉన్నాయి. ఇది మన భూమి, నీటి, వాయు మాధ్యమాన్ని పాడుచేసే విధ్వంసక పనుల ఫలితమే.

**ప్రతిఘటనలు, అణచివేతలు :** పర్యావరణ ఉద్యమకారులు, శాస్త్రవేత్తలు, గిరిజన సమాజాలు వందలాది పోరాటాలు చేస్తున్నారు. కానీ, సంపద మరియు అధికార శక్తుల ముందు వారి స్వరాలు అణగదొక్కబడుతున్నాయి. నక్సలైట్, రాజద్రోహి వంటి లేబుల్లు అతికించి, పర్యావరణ కార్యకర్తలను బలవంతంగా మౌనం వహించేలా చేస్తున్నారు. 2010 నుండి 2020 మధ్యకాలంలో భారతదేశంలో 200కి పైగా పర్యావరణ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. వీరిలో చాలా మంది గిరిజనులు లేదా స్థానిక సంఘాలకు చెందినవారు. ఇది ప్రశ్నించే శక్తులను అణిచివేయడానికి రాజ్యం మరియు కార్పొరేట్ ప్రయోజనాల మధ్య సంభవించే ఘోరమైన ఒకానొక కూడలిని సూచిస్తుంది.

**భవిష్యత్తు – అపాయ సంకేతాలు – పరిష్కార మార్గాలు :** ఈ క్షణంలో కూడా, ఆరావళి పర్వతాలు తమ రక్షణ కోసం అల్లాడుతున్నాయి. ఈ ప్రకృతి రక్షకుడు పతనమైతే, ఉత్తర భారతదేశం అంతా ఎడారీకావడానికి ఎక్కువ కాలం పట్టదు.

**దీర్ఘకాలిక ప్రభావాలు మరింత భయంకరంగా ఉంటాయి:**

1. జలసంబంధ విపత్తులు: నీటి వనరులు ఎండిపోతాయి, వరదలు మరింత వినాశకారిగా మారతాయి.
2. వ్యవసాయ విపత్తు: మట్టి సారం తగ్గటం, వర్షపాతం అస్థిరత వల్ల వ్యవసాయ ఉత్పత్తులు క్షీణిస్తాయి.
3. ఆరోగ్య విపత్తు: కాలుష్యం వల్ల శ్వాస, హృదయ వ్యాధులు వ్యాప్తి చెందుతాయి.
4. జీవవైవిధ్య నష్టం: అనేక స్థానిక జాతులు అంతరించిపోతాయి, ఆహార గొలుసు ముక్కలు ముక్కలవుతుంది.

**చివరిగా.. మనిషే మార్పు తీసుకురావాలి**

"ప్రకృతిని మనం కాపాడితే, ప్రకృతి మనలను కాపాడుతుంది" ఈ సూత్రం ఇప్పుడు జీవిత మరణాల ప్రశ్నగా మారింది. ప్రతి పర్వతం పడిపోవడం, ప్రతి నది కలుషితమవడం, ప్రతి అడవి అదృశ్యమవడం, ఇవన్నీ మన శ్వాస, మన ఆహారం, మన భవిష్యత్తుపై దాడులు. సుప్రీంకోర్టు స్టే ఒక తాత్కాలిక విజయం కావచ్చు. కానీ, నిజమైన యుద్ధం మన మనస్సుల్లో, మన విధానాల్లో, మన జీవన విధానంలో జరగాలి.

**మన తరువాతి తరాలు మనను ప్రశ్నిస్తాయి:** "మీరు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? మీరు ఎందుకు పోరాడలేదు?" మన జవాబు ఏమిటో చెప్పే అవకాశం మనకు లేకుండా, మనం ఇప్పుడే చర్య తీసుకోవాలి. ప్రకృతి సంహారం మానవాళి స్వీయ వధకు సమానం . ఈ హెచ్చరిక మనం గ్రహించేలోపే నిమిషానికి మనకు భూమి, నీరు, గాలి, ఆహారం మిగిలి ఉంటాయో లేదో ఆ నిమిషం మీద ఆధారపడి ఉంటుంది.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## యుద్ధకాండ

నేను ఎన్నో గొప్ప యుద్ధాలు చేసాను
ఎందరినో ఓడించాను.
ఎన్నో రాజ్యాలు జయించాను.
ఎందరో హతులయ్యారు
క్షతగాత్రులయ్యారు
విజేతగా నిలిచాను.
విజయ గర్వంతో పొంగి పోయాను.
ఈ చరిత్ర నిర్మాతను నేనని
వేన వేలు వీరుడిగా కొలిచారు
ఎటు చూసినా విజయ గీతికలే!
నా జీవితమంతా యుద్ధాలతోనే
సరిపోయింది
పగలు లేదు రాత్రి లేదు
నిద్ర లేదు నిరంతం మెలకువే
ఎన్నడూ సుఖమన్నది లేదు
చరిత్ర నిండా ఎన్నో
విజయ చిహ్నాలు
రాజ భవనాల నిండా
ఎక్కడ చూసినా అవే
విజయ గీతికలు

కాలం గిర్రున తిరిగింది
కొత్త తరాలు వచ్చాయి
కొత్త అవసరాలు పెరిగాయి
కొత్త ఆయుధాలు వచ్చాయి
కొత్త యుద్ధాలు పెరిగాయి
యుద్ధాల తీరు మారింది
నా యుద్ధ విజయ చిహ్నాలు
మ్యూజియంగా మారుతున్నాయి.
చరిత్ర లో కొత్తపుటలు
పెరుగుతున్నాయి
నా చరిత్ర అడుగున
మరుగు పడుతున్నది
నేను కీకారణ్యాల గుండా
రహదారులు వేసాను
యుద్ధాల్లో రహదారుల నిర్మాణంలో
ఎంత రక్తం నేల రాలిందో
ఎందరి చెమట ఇంకిందో
విజయ గర్వంతో ఉప్పొంగి పోయాను
నా విజయాలు
కథలు గాథలుగా వినపడుతున్నాయి
కాలం చరిత్రను అక్షరీకరించింది
పుస్తకం తెరిచినపుడే
అది స్ఫూర్తి అవుతుంది
ఒక పాఠమవుతుంది
ఒక పాట అవుతుంది
ఒక అనుభవం అవుతుంది
ఒక జ్ఞాపకమవుతుంది
ఒక జ్ఞాన సంచయమవుతుంది
నేను ఎన్నో గొప్ప యుద్ధాలు చేసాను
అవన్నీ ఇపుడు తెరవని పుస్తకంలా మవునంగా
వుండి పోయాయి
నా ఆయుధాలు
మ్యూజియాలయ్యాయి.

**బిఎస్ రాములు**
**8331966987**

భారతదేశంలో గ్రామీణ..

# నిరుద్యోగ సమస్య పరిష్కారం ఎప్పుడు?

భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగ సమస్య దేశ ఆర్థిక, సామాజిక నిర్మాణానికి తీవ్రమైన సవాలుగా కొనసాగుతోంది. భారతదేశ జనాభాలో సుమారు 65% నుంచి 70% వరకు ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ ప్రధానంగా వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అయితే వ్యవసాయం మౌసమిక స్వభావం కలిగిన రంగం కావడం, భూముల విభజన పెరగడం, ఆధునిక యాంత్రీకరణ వల్ల మానవశ్రమ అవసరం తగ్గిపోవడం వంటి కారణాల వల్ల గ్రామీణ ఉపాధి అవకాశాలు క్రమంగా క్షీణిస్తున్నాయి. దీని ఫలితంగా గ్రామీణ నిరుద్యోగం ప్రత్యక్షంగా మాత్రమే కాకుండా దాగి ఉన్న నిరుద్యోగ రూపంలో కూడా విస్తరిస్తోంది.

2017–18లో భారతదేశ గ్రామీణ నిరుద్యోగ రేటు సుమారు 5.3%గా నమోదైంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగం సుమారు 6.0%గా ఉంది. 2020–21లో కోవిడ్ మహమ్మారి ప్రభావంతో గ్రామీణ ఉపాధి వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. ఆ కాలంలో గ్రామీణ నిరుద్యోగం సుమారు 7.0% వరకు పెరిగినట్లు వివిధ ఆర్థిక అధ్యయనాలు సూచిస్తున్నాయి. పట్టణాల నుంచి వలస కార్మికులు పెద్ద సంఖ్యలో గ్రామాలకు తిరిగి రావడం, వ్యవసాయేతర రంగాలు మూతపడటం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పనిలేకపోవడం తీవ్రమైంది.

2021 తరువాత ఆర్థిక కార్యకలాపాలు క్రమంగా పునరుద్ధరించబడటంతో గ్రామీణ నిరుద్యోగం కొంత మేర తగ్గింది. 2023–24 నాటికి గ్రామీణ నిరుద్యోగ రేటు సుమారు 4.2%కు చేరుకుంది. 2025 డిసెంబర్ వరకు లభ్యమైన గణాంకాలను పరిశీలిస్తే గ్రామీణ నిరుద్యోగం 4.3% నుంచి 4.8% మధ్యలో మారుతూ ఉన్నట్లు కనిపిస్తోంది. గణాంకాల పరంగా ఇది తగ్గుదలగా కనిపించినప్పటికీ, గ్రామీణ ఉపాధి నాణ్యతను పరిశీలిస్తే సమస్య తీవ్రత ఇంకా తగ్గలేదని స్పష్టమవుతుంది. ఎందుకంటే అధిక సంఖ్యలో ప్రజలు తక్కువ ఆదాయం ఇచ్చే, భద్రతలేని, మౌసమిక ఉపాధులకే పరిమితమవుతున్నారు.

గ్రామీణ నిరుద్యోగానికి ప్రధాన కారణం వ్యవసాయంపై అధిక ఆధారపడటమే. వ్యవసాయం ఇప్పుడు ఎక్కువగా యంత్రాధారితంగా మారడంతో శ్రమకు డిమాండ్ తగ్గింది. చిన్న మరియు సన్నకారు రైతుల సంఖ్య పెరగడంతో కుటుంబ సభ్యులంతా వ్యవసాయంలో ఉన్నప్పటికీ వాస్తవానికి పని అందరికీ ఉండడం లేదు. దీనిని దాగి ఉన్న నిరుద్యోగంగా ఆర్థిక శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. మరోవైపు గ్రామీణ యువత విద్యా అర్హతలు పెరుగుతున్నప్పటికీ, వారికి తగిన నైపుణ్యాధారిత ఉద్యోగాలు గ్రామాల్లో అందుబాటులో లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, సూక్ష్మ మరియు చిన్న ఉపాధి కేంద్రాలు తక్కువగా ఉండటం వల్ల వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు పరిమితమవుతున్నాయి. విద్యా వ్యవస్థ మరియు ఉద్యోగ మార్కెట్ అవసరాల మధ్య ఉన్న అంతరం కూడా నిరుద్యోగాన్ని పెంచుతోంది. డిగ్రీలు సాధించిన యువత కూడా ప్రాక్టికల్ నైపుణ్యాల లోపం కారణంగా ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. మహిళల విషయంలో ఈ సమస్య మరింత తీవ్రమైనది. గ్రామీణ మహిళల్లో పని చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, సామాజిక పరిమితులు మరియు స్థానిక ఉపాధి లోపం కారణంగా వారు ఉద్యోగ రంగంలోకి రావడం లేదు.

గ్రామీణ నిరుద్యోగం పెరిగిన కొద్దీ వలసలు కూడా పెరుగుతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వైపు యువత తరలిపోవడం వల్ల పట్టణాల్లో నిరుద్యోగం, నివాస సమస్యలు మరియు అసంఘటిత కార్మిక వ్యవస్థ మరింత విస్తరిస్తోంది. ఈ వలసలు గ్రామీణ కుటుంబ వ్యవస్థను బలహీనపరుస్తున్నాయి. వ్యవసాయ రంగంపై యువత ఆసక్తి కోల్పోవడం దీర్ఘకాలంలో దేశ ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది.ప్రభుత్వ ఉపాధి పథకాలు గ్రామీణ ప్రజలకు తాత్కాలిక ఊరటను అందిస్తున్నప్పటికీ, అవి శాశ్వత పరిష్కారంగా మారలేకపోతున్నాయి. పని హామీ పథకాలు ఆదాయాన్ని కొంత స్థిరంగా ఉంచుతున్నా, ఉత్పాదకత పెంచే నైపుణ్యాలను విస్తృతంగా అందించలేకపోతున్నాయి. గ్రామీణ ఉపాధి విధానాలు కేవలం పనిదినాల సంఖ్య పెంపుపైనే కాకుండా, నాణ్యమైన మరియు స్థిరమైన ఉపాధి సృష్టిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తును పరిశీలిస్తే గ్రామీణ నిరుద్యోగ పరిస్థితి ఆర్థిక వృద్ధి దిశ, ప్రభుత్వ విధానాలు మరియు నైపుణ్యాభివృద్ధి వేగంపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత ధోరణులు కొనసాగితే 2030 నాటికి గ్రామీణ నిరుద్యోగం 4.0% నుంచి 4.5% మధ్యలో ఉండే అవకాశం ఉంది. 2040 నాటికి ఇది 3.5% నుంచి 4.0%కు తగ్గవచ్చని అంచనా. వ్యవసాయేతర రంగాలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించి, విద్యా?నైపుణ్య అనుసంధానం బలపడితే 2050 నాటికి గ్రామీణ నిరుద్యోగం 3.0% నుంచి 3.8% మధ్యకు తగ్గే అవకాశం ఉంది.దీర్ఘకాలికంగా భారత్ స్థిరమైన ఆర్థిక వృద్ధి సాధించి, గ్రామీణ పారిశ్రామికీకరణను సమర్థవంతంగా అమలు చేస్తే 2100 తరువాత గ్రామీణ నిరుద్యోగం 2.0% నుంచి 2.5% స్థాయికి పరిమితం కావచ్చు. అత్యంత అనుకూల పరిస్థితుల్లో 250 నాటికి గ్రామీణ నిరుద్యోగం 1.0% నుంచి 2.0% మధ్యలో స్థిరపడే అవకాశం ఉందని ఆర్థిక అంచనాలు సూచిస్తున్నాయి. అయితే వాతావరణ మార్పులు, సాంకేతిక ఆటోమేషన్, జనాభా మార్పులు వంటి అంశాలు ఈ అంచనాలను ప్రభావితం చేసే అవకాశమూ ఉంది.

2.ముగింపుగా చెప్పాలంటే, భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగ సమస్య కేవలం గణాంకాల సమస్య కాదు; ఇది జీవన ప్రమాణాలు, వలసలు, సామాజిక అసమానతలు మరియు భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన లోతైన సమస్య. 2025 వరకు గ్రామీణ నిరుద్యోగం కొంత నియంత్రణలో ఉన్నప్పటికీ, దీర్ఘకాలిక పరిష్కారం కోసం వ్యవసాయంపై ఆధారాన్ని తగ్గించి, గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన, నైపుణ్యాధారిత మరియు గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం అత్యవసరం. గ్రామాలను కేవలం శ్రమ నిల్వలుగా కాకుండా ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దినప్పుడే భారతదేశం సమతుల్యమైన, స్థిరమైన అభివృద్ధి సాధించగలదు.

మొత్తంగా పరిశీలిస్తే భారతదేశంలో గ్రామీణ నిరుద్యోగ సమస్య అనేది తాత్కాలిక ఆర్థిక అస్థిరత ఫలితం మాత్రమే కాదు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక లోపాల ప్రతిఫలనం. వ్యవసాయ రంగం మీద అధిక ఆధారపడటం, భూముల విభజన, శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవడం, ఆధునికీకరణ వల్ల మానవ శ్రమ అవసరం తగ్గిపోవడం గ్రామీణ ఉపాధి అవకాశాలను నిరంతరం సంకుచితం చేస్తున్నాయి. గణాంకాల పరంగా గ్రామీణ నిరుద్యోగం 2017–18లో 5.3% నుంచి 2025 నాటికి సుమారు 4.5% పరిధికి తగ్గినప్పటికీ, ఈ తగ్గుదల గ్రామీణ జీవన వాస్తవాన్ని పూర్తిగా ప్రతిబింబించడం లేదు. ఎందుకంటే పని ఉన్నప్పటికీ ఆదాయం తక్కువగా ఉండటం, ఉద్యోగ భద్రత లేకపోవడం, మౌసమిక ఉపాధి మీద ఆధారపడటం వంటి సమస్యలు గ్రామీణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి.

గ్రామీణ నిరుద్యోగం పెరిగిన కొద్దీ వలసలు కూడా పెరుగుతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వైపు యువత తరలిపోవడం వల్ల పట్టణాల్లో నిరుద్యోగం, నివాస సమస్యలు, అసంఘటిత కార్మిక వ్యవస్థ మరింత విస్తరిస్తోంది. ఈ వలసలు గ్రామీణ కుటుంబ వ్యవస్థను బలహీనపరుస్తున్నాయి. వ్యవసాయంలో యువత ఆసక్తి కోల్పోవడం దీర్ఘకాలంలో ఆహార భద్రతపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. కాబట్టి గ్రామీణ నిరుద్యోగాన్ని నిర్లక్ష్యం చేయడం అనేది దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమే అవుతుంది.

ప్రభుత్వ ఉపాధి పథకాలు గ్రామీణ ప్రజలకు తాత్కాలిక ఊరటను అందిస్తున్నప్పటికీ, అవి శాశ్వత పరిష్కారంగా మారలేకపోతున్నాయి. పని హామీ పథకాలు ఆదాయాన్ని కొంత స్థిరంగా ఉంచుతున్నా, ఉత్పాదకత పెంచే నైపుణ్యాలను అందించడంలో పరిమితంగా ఉన్నాయి. గ్రామీణ ఉపాధి విధానాలు కేవలం పనిదినాల సంఖ్య పెంచడంపై కాకుండా, నాణ్యమైన ఉపాధి సృష్టిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు, సేవారంగ కార్యకలాపాలు విస్తరించకుండా నిరుద్యోగ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యం కాదు. విద్యా వ్యవస్థలో కూడా మార్పులు అత్యవసరం. గ్రామీణ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అందించకపోతే, డిగ్రీలు ఉన్నా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. 2030 నాటికి గ్రామీణ నిరుద్యోగం 4.0% చుట్టూ స్థిరపడాలంటే, విద్యా?నైపుణ్య అనుసంధానం బలపడాలి. వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమలు, ఆహార ప్రాసెసింగ్, గ్రామీణ హస్తకళలు, డిజిటల్ సేవలు వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు అవసరం.


దీర్ఘకాలికంగా చూస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని తగ్గించడం భారతదేశ సమగ్ర అభివృద్ధికి కీలకం. 2040 మరియు 2050 దశాబ్దాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికీకరణ, సాంకేతిక విస్తరణ సక్రమంగా జరిగితేనే నిరుద్యోగం 3.0% నుంచి 3.5% స్థాయికి తగ్గే అవకాశం ఉంటుంది. లేకపోతే గణాంకాలు తగ్గినట్టు కనిపించినా, దాగి ఉన్న నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇది సామాజిక అసంతృప్తి, ఆదాయ అసమానతలను పెంచుతుంది. 250 వరకు అంచనా వేస్తే, గ్రామీణ నిరుద్యోగం పూర్తిగా నిర్మూలించబడే అవకాశం చాలా తక్కువ. అయినప్పటికీ సమగ్ర ఆర్థిక వృద్ధి, గ్రామీణ పెట్టుబడులు, విద్యా సంస్కరణలు సమన్వయంగా అమలైతే నిరుద్యోగం 1.0% నుంచి 2.0% మధ్యలో నియంత్రణలోకి రావచ్చు. ఇది ఒక ఆదర్శ పరిస్థితి మాత్రమే. వాతావరణ మార్పులు, సాంకేతిక ఆటోమేషన్, జనాభా మార్పులు వంటి అంశాలు ఈ అంచనాలను ప్రభావితం చేయవచ్చు. అంతిమంగా చెప్పాలంటే, గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కారం ప్రభుత్వ విధానాల బాధ్యత మాత్రమే కాదు. సమాజం, విద్యా సంస్థలు, ప్రైవేట్ రంగం మరియు గ్రామీణ ప్రజలు అందరూ భాగస్వాములుగా మారాల్సిన అవసరం ఉంది. గ్రామాలను కేవలం శ్రమ నిల్వలుగా కాకుండా ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దినప్పుడే భారతదేశం సమతుల్య అభివృద్ధి సాధించగలదు. గ్రామీణ ఉపాధికి గౌరవం, స్థిరత్వం మరియు భద్రత కల్పించగలిగితేనే దేశం నిజమైన సామాజిక న్యాయం వైపు అడుగులు వేయగలదు.



**డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# సావిత్రిబాయి పూలే పోరాటానికి లాహూజి సాల్వే తోడ్పాటు





భారతదేశ హిందూ సామాజిక వ్యవస్థలో భాగంగా కులానికి ఉన్న ప్రాముఖ్యత, కులానికి ఉన్న శక్తి ఏంటో మనందరికీ తెలిసిన విషయమే. మరి ఆ కుల వ్యవస్థ మూలంగానే 10% ఉన్న అగ్ర కుల సమాజ ఆధిపత్య ధోరణి వల్ల రెండు వేల సంవత్సరాలుగా భారతదేశంలో 90% ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ లకి మరియు అగ్ర కుల స్త్రీలకు కూడా విద్యనభ్యసించే హక్కు లేకుండా సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అనగతొక్కబడినారు. భారతదేశానికి స్వాతంత్రం, గణతంత్రం వచ్చిన తదనంత రమే గత 75 ఏళ్ల నుండి మాత్రమే దేశంలోని బీసీ ఎస్సి ఎస్టీలు మరియు అగ్ర కుల స్త్రీలు చదువుకోగలుగుతున్నారు. మరి స్వాతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న శూద్రులైన బీసీలు, పంచములైన ఎస్సిలు, ఆదివాసిల కోసం,అన్ని కులాల స్త్రీల హక్కుల కోసం, విద్య కోసం మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు దేశ అగ్రకుల పండితులకి అభిముఖంగా అలుపెరగని సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన పోరాటం చేశారు. వారి పోరాట ఫలిత మూలంగానే నేడు బీసీ ఎస్సి ఎస్టీ, అగ్ర కుల స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ చదువుకోగలుగుతున్నారు. అందులో భాగంగానే మహాత్మా జ్యోతిరావు పూలే భార్య ఐన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసిస్తూ హక్కులు పొందుతున్నారనేది ఎవరు కాదనలేని చారిత్రక సత్యం. నాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగం మూలంగానే నేడు ఆధునిక భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావులు చేత, విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నది.

మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, ఖండాలా తాలూకాలోని నయాగావ్ గ్రామంలో జనవరి 3 న 1831 లో సావిత్రిబాయి జన్మించింది.ఆనాటి సామాజిక కట్టుబాట్ల దృష్ట్యా తన తొమ్మిదవ యేటనే జ్యోతిరావు పూలేతో సావిత్రిబాయికి వివాహం జరిగింది. పూలే దంపతులకి వివాహమైన తదనంతరం సాంప్రదాయక జీవితంలో భాగంగా పిల్లలు కనలని ఆలోచన కలిగి లేకుండా సమాజంలో వెనుకబాటుకి గురవుతున్న పీడితులే తమ బిడ్డలుగా భావించి సొంత బిడ్డల్ని కూడా కలిగి ఉండకుండా బీసీ ఎస్సి ఎస్టీల కోసం,మహిళల అభ్యున్నతి కోసం దేశంలోని అగ్రకుల సమాజ పండితులు,నాయకులకి వ్యతిరేకంగా గొప్పనైన సామాజిక రాజకీయ పోరాటాలు చేశారు. అందులో భాగంగానే నాడు భారత రాజ్యాంగానికి ముందు నుండి ఉన్న మనుస్మృతి మూలంగా బీసీ ఎస్సి ఎస్టీలకు, అన్ని కులాల మహిళలకి హక్కులు లేని కారణంగా మహిళల సామాజిక రాజకీయ హక్కుల కోసం, మహిళల విద్య కోసం పూలే దంపతులు మనో సంకల్ప బద్ధులై మొట్టమొదటిసారిగా 1848 లో పూణేలో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను ప్రారంభించారు. నిరక్షరాస్యులైన సావిత్రిబాయిని మహాత్మా జ్యోతిరావు పూలేనే స్వయంగా విద్యావంతురాలని చేసి తాము స్థాపించిన పాఠశాలకి ప్రధాన మహిళా విద్యావంతురాలని చేశాడు. వారు స్థాపించిన మొదటి పాఠశాలలో 9 మంది విద్యార్థులు చేరగా వారికి సావిత్రిబాయి పూలే గారే ప్రధానోపాధ్యాయురాలు.వీరు స్థాపించిన మొదటి పాఠశాల ఆరు నెలలపాటు కొనసాగి మూతపడింది. కొన్ని నెలల తర్వాత మరొక భవనంలో మళ్లీ పాఠశాలని ప్రారంభించారు, అది నిర్వహిస్తున్నందుకుగాను నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా అగ్రకుల సమాజం నుండి తీవ్రమైన వ్యతిరేకతని పూలే దంపతులు ఎదుర్కొన్నారు. స్త్రీల విద్యను వ్యతిరేకించే అగ్రకుల ఛానీదాస పురుషులు గుంపుగా నిలబడి సావిత్రిబాయిని అసభ్య పదజాలంతో తిట్టేవారు. ఎన్నో నెలలపాటు ఆమె ఈ సామాజిక అవరోధాలని ధైర్యంగా ఎదుర్కొన్నది. అగ్రకుల సమాజం నుండి నాయకులుగా చలామణి అవుతున్న పురుష ఛాందసవాదుల తప్పుడు మాటలను, భౌతిక దాడులని తట్టుకోలేక బోధన వృత్తిని నిరాకరిస్తానని జ్యోతిరావు పూలే కి చెప్పడంతో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఆలోచన మేరకు సామాజిక పరివర్తనకి సంకల్ప బద్ధులై తాను పాఠశాల కి వెళ్లే మార్గంలో పాత వస్త్రాలు ధరించేది. బడుగు బలహీన వర్గాల పిల్లలకి మహిళలకి చదువు చెప్పే క్రమంలో వెళ్లే మార్గమధ్యలో అగ్రకుల పురుషులు సావిత్రిబాయి పై పేడ నీళ్లు పోసేవారు, రాళ్లతో కొట్టేవారు, తప్పుడు మాటలు కూసేవారు. వాటిని అన్నింటిని భరిస్తూ పాఠశాలకు వెళ్లాక అగ్రకుల పురుష చందాసవాదులు కరాబ్ చేసిన బట్టల్ని పాఠశాలకు వెళ్లాక తన సంచిలో తీసుకెళ్లిన మరో వస్త్రాలని ధరించి పిల్లలకి చదువు చెప్పి ఇంటికి వచ్చేది.సావిత్రిబాయి పూలే పై అగ్రకులాలు చేసే దాడులను గమనించిన మాతంగి(మాదిగ) కులానికి చెందిన కర్రసము వీరుడైన లాహుజు సాల్వే సావిత్రి భాయ్ పూలేకి అంగ రక్షకుడిగా ఉండి ఆమె చేసే పోరాటానికి అండుదండగా ఉన్నాడు. అప్పటి నుండి సావిత్రిభాయి పూలే పై అగ్రకుల సమాజం దాడులు చేయడానికి భయపడేది.లాహుజీ సాల్వే సహకారంతోనే నిర్భయంగా సావిత్రిబాయి పూలే పాఠశాలకి వెళ్లి పీడిత కులాల విద్యార్థులకి జ్ఞాన బోధ చేయగలిగింది.

పూలే దంపతులు సామాజిక పరివర్తన కోసం స్త్రీల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న పట్టుదలని జీర్ణించుకోలేని నాటి అగ్రకుల పురుష చాందసవాదులు జ్యోతిరావు పూలే తండ్రి ఐన గోవిందరావు దగ్గరికి వెళ్లి పూలే దంపతులపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ఫిర్యాదులు చెప్పేవారు.శూద్ర సమాజం, స్త్రీలు విద్యావంతులు అయితే సమాజం భ్రష్టు పట్టి పోతాది, దేవుళ్ళు కోప పడతారని, మానవ సమాజం కి ముప్పు వస్తుంది అనే ఎన్నో మూఢనమ్మకాలు నాటి అగ్రకుల పురుష ఆదిపత్య పండితులు,నాయకులు చెప్పేవారు.అగ్రకుల పురుష ఆధిపత్య పండితుల చెప్పుడు మాటలు విని గోవిందరావు పూలే మహాత్మా జ్యోతిరావు పూలేని 1849 లో ఇంటి నుండి బహిష్కరిస్తాడు. భర్త యొక్క అడుగుజాడల్లోనే సమసమాజ స్థాపన కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి కూడా జ్యోతిరావు పూలే తోనే మరణించేవరకు ప్రయాణించింది.

అలా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళ సంఘాన్ని స్థాపించింది. దాని ద్వారా మానవ హక్కుల గురించి, మరెన్నో సామాజిక సమస్యల గురించి, సామాజిక విలువల గురించి, స్త్రీల అభ్యున్నతి గురించి,స్త్రీలను చైతన్య పరచడానికి జ్ఞాన బోధ చేస్తూ ఎంతగానో కృషి చేసింది. సావిత్రిబాయి కేవలం ఉపాధ్యాయు రాలు,సామాజిక విప్లవకారిణి మాత్రమే కాదు ఆమె గొప్ప రచయిత్రి కూడా.1854లో సావిత్రిబాయి తన కవితా సంపుటి "కావ్యపూలే"ను ప్రచురించింది.ఆనాటి సామాజిక పరిస్థితి ఆమె కవిత్వం అద్దం పడుతుంది. స్త్రీల సాధికారత కోసం, వితంతువుల సంక్షేమం కోసం పూలే దంపతులు ఎంతగానో కృషి చేశారు. నాటి సామాజిక పరిస్థితుల దృష్ట్యా వితంతువులు పునర్వివాహాలు చేసుకోవడానికి అవకాశం లేదు, వితంతువులుగా ఉండి గర్భిణులైన స్త్రీల కోసం స్వేచ్ఛగా బ్రతకడానికి పునర్వివాహం చేసుకొని కుటుంబ జీవితాన్ని గడపడానికి 1853లో శరణాలయాలు స్థాపించింది. సత్యం అనే ఆదర్శాన్ని కేంద్రంగా చేసుకొని పూలే దంపతులు 1873 సెప్టెంబర్ 24 న "సత్యశోధక్ సమాజ్" అనే సామాజిక ఆధ్యాత్మిక సంస్థని ప్రారంభించారు. ఆ సంస్థ ముఖ్య ఉద్దేశం సత్యాన్ని బోధించడమే అంతేకాకుండా ఆ సంస్థ ద్వారా బ్రాహ్మణ పురోహితులు లేకుండా అనేక మంది నూతన దంపతులకు పూలే దంపతులు దగ్గరుండి వివాహం జరిపించారు. పూలే దంపతులు ఒక్క స్త్రీల విద్య కోసం మాత్రమే కాకుండా, నాడు సామాన్య రైతులను అగ్రకుల వడ్డీ వ్యాపారస్తులు పెట్టే ఇబ్బందులకి వ్యతిరేకంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు.

జ్యోతిరావు పూలే మరణాంతరం సావిత్రిబాయి ఒక్కతే సత్యశోధక్ సమాజ్ సంస్థని తన భుజస్కందాలపై వేసుకొని విజయవంతంగా నడిపించింది. జ్యోతిరావు పూలే మరణాంతరం పూలే ఆస్తికోసం వరసకి సోదరుడైన వ్యక్తి వచ్చి పూలే దంపతులు దత్తతగా తీసుకున్న బ్రాహ్మణ వితంతువుకి పుట్టిన యశ్వంతరావు తో గొడవ పడుతుంటే అట్టి పరిస్థితుల్లో ఎంతో సమయస్ఫూర్తి ప్రదర్శించి సావిత్రిబాయినే జ్యోతిరావు పూలే చితికి నిప్పు పెట్టింది. ఈ సంఘటన భారతదేశ చరిత్రలోనే చాలా అరుదైనది చారిత్రకమైనది ఎందుకంటే నాడు సామాజిక పరిస్థితుల దృష్ట్యా భర్త చితికి భార్యలు నిప్పు పెట్టే అవకాశం లేకుండే కాబట్టి తప్పుడు సామాజిక కట్టుబాట్లని, మూఢనమ్మకాలని సావిత్రిబాయి ధైర్యంగా ఎదుర్కొని పోరాడింది. 1896 లో మరాఠ ప్రాంతంలో తీవ్రమైన కరువు సంభవించగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి అభాగ్యుల తరపున పోరాడి నిధులు మంజూరు చేయించి తనలో ఉన్న సామాజిక సేవా గుణాన్ని, మాతృత్వాన్ని చాటుకున్నది.1897లో పూణే పరిసర ప్రాంతాల్లో భయంకరమైన అంటూ వ్యాధులు వచ్చాయి అలాంటి పరిస్థితుల్లో రోగులకి సేవ చేయడంలో భాగంగా సావిత్రిబాయి ప్లేగు వ్యాధికి గురై 1897 మార్చి 10 న తుది శ్వాశ విడిచి అమరత్వం పొందింది. అయితే నేటి ఆధునిక స్వాతంత్ర భారతంలో స్త్రీలు విద్యావంతులు కావడానికి నాడు మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు చేసిన అసాధారణ పోరాటమే ఫలితమే. అంతేకానీ భారతదేశంలో ఏ మత దేవుళ్ళు కూడా బీసీ ఎస్సి ఎస్టీల కోసం, అన్ని కులాల స్త్రీల విద్య కోసం స్వయంగా పోరాడినట్లు చారిత్రకంగా, శాస్త్రీయబద్ధంగా నిరూపితం కాలేదు.! కాబట్టి ఒక్క బీసీ ఎస్సి ఎస్టీ, స్త్రీలకె కాదు భారతదేశంలో చదువుల తల్లి అంటే ఒక్క సావిత్రిభాయి పూలే అనే అనేకమంది మేధావుల, విద్యావంతుల,సామాన్య ప్రజల అభిప్రాయం. వాస్తవానికి బడుగు బలహీన కులాల హక్కుల కోసం, మహిళల విద్య కోసం,వారి అభ్యున్నతి కోసం ఏ మత దేవుళ్ళు పాటుపడినట్లు భౌతిక వాస్తవ చరిత్ర లేదు కాబట్టి కళ్ళ ముందు జరిగిన శాస్త్రీయంగా నిరూపితమవుతున్న సావిత్రిబాయి పూలేనే నిజమైన చదువుల తల్లిగా కొలవడం ఆరాధించడం చేస్తున్నారు.కాబట్టి సావిత్రిబాయి పూలే గారినికి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత "భారత రత్న" పురస్కారం ఇచ్చి, చదువుల తల్లిగా అధికారికంగా గుర్తించాలని అదే వారికి ఇచ్చే నిజమైన గౌరవమని,అదే సామాజిక విలువలకి, నైతిక విలువలకి,మానవత్వానికి నిదర్శనమని ఎందరో తాత్వికులలైన మేధావుల,విద్యావంతుల అభిప్రాయం.

ఆనాడు లాహుజీ సాల్వే సహకారంతో మిశ్రమంగా పోరాడి సావిత్రిబాయి పూలే మంచి ఫలితాలు సాధించగా, వారి స్ఫూర్తితోనే నేడు తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీల విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల రిజర్వేషన్స్ కోసం బీసీ కులానికి చెందిన జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్. కలెక్టర్ చిరంజీవులు, బాలరాజు గౌడ్ మరియు బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ వ్యవస్థాపకులైన ఎస్సీ మాదిగ కులానికి చెందిన డా. విశారదన్ మహారాజ్ ఉమ్మడిగా సామాజిక న్యాయం కోసం, పీడిత కులాల రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, సామాజిక పరివర్తన కోసం నీతి నిబద్ధతతో కృషి చేస్తున్నారు. కాబట్టి అగ్రకుల సమాజం చేత పీడితులైన బీసీ ఎస్సీ ఎస్టీలు కలిసి ఉద్యమించడం అనేది నేడు కొత్తగా జరుగుతున్న విధానం కాదు, ఆనాటి సాహూ మహారాజ్, మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు, అంబేద్కర్, కాన్షీరాం స్ఫూర్తితో నేడు 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక నాయకులైన జస్టిస్. ఈశ్వరయ్య, చిరంజీవులు, బాలరాజు గౌడ్, విశారదన్ మహారాజ్ పోరాటం చేస్తున్నారు.ఇది బహుజన మహనీయుల సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన ఉద్యమానికి కొనసాగింపు ప్రక్రియగా చూడాలనేది నేటి సమకాలీన మేధావులు, విద్యావంతులు, సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.



**పుల్లెంల గణేష్ (సోషల్ థింకర్)**
**9553041549**

# విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి

- జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జనవరి 2 (జనం సాక్షి) :** విద్యార్థులలో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికి తీయాలని, ఇలాంటి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలతో వారి ప్రతిభ కనబడుతుందని నారాయణ పేట జిల్లా ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. తనకు సైన్స్ అంటే చాలా ఇష్టం అని, అలాగని మిగతా సబ్జెక్టులు ఇష్టం లేదని కాదు అని అన్నారు. తాను ఓ ఇంజినీర్ అని ఆయన తెలిపారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ పేట మండలంలోని జాజా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రద ర్శన (సైన్స్ ఫేర్) కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూవికారాబాద్ జిల్లా కలెక్టర్ గా ఉన్న తనకు నారాయణ పేట జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారని, ఈ రోజు ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న స ృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. తనకూ ప్రయో గాలు చేయడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, చిన్నపుడు తమ ఇంట్లో ఒక ఎలక్ట్రీషియన్ స్విచ్ బోర్డు కనెక్షన్ ఇవ్వడం చూసి తాను స్విచ్ బోర్డు రిపేర్ చేశానని, కానీ అప్పుడు బోర్డ్ మొత్తం కాలిపోయిందని చెప్పారు. చిన్నప్పటి నుంచి చిన్న చిన్న ప్రయోగాలు చేస్తుండాలని, ఫెయిల్ అయినా నేర్చుకోవా లని విద్యార్థులకు సూచిం చారు. బాటిల్ కి రంధ్రాలు పెట్టి నీళ్ళు ఎంత శాతం బయటికి వెళ్తాయో పరీక్షిం చాలన్నారు. చదువు పరంగా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతి, సౌకర్యాలు కల్పిస్తుం దని, విద్యార్థులు ఎక్కువ సమయం తరగతి గదుల్లో గడపాలని ఆయన సూచిం చారు. జిల్లాకు చెందిన విద్యార్థులు ఎక్కడో శ్రీహరి కోటకు వెళ్లాల్సిన అవసరం లేదని, మన జిల్లా (కొడంగల్ నియోజక వర్గం)లోని కోస్గిలోనే వచ్చే విద్యా



సంవత్సరం లోపు బిర్లా ప్లానిటోరియం ఏర్పాటు అవుతుందని, అలాగే దౌల్తా బాద్ లో సైన్స్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. భవిష్యత్తు అంతా మీదే అని, తల్లిదండ్రుల కల నెరవేర్చేందుకు విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో డ్రగ్స్ ప్రభావం ఉందని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. జీడీపీ ప్రకారం మన దేశం నాలుగో స్థానంలో ఉందని, ఇంకా మెరుగు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు మంచి జ్ఞానం ఇవ్వడం మా బాధ్యత అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు గురువులకు గౌరవం ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగం. జాతీయ సైన్స్ ఫిక్షన్ దినోత్సవం రోజున జిల్లాలో ఇంతటి గొప్ప కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలన్నారు. కామారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లోనూ ప్రతిభ చాటాలని విద్యార్థులకు సూచించారు. ఇండియా, చైనా దేశాలలో రోబో ద్వారా సేవలు పొందడం జరుగుతోందని, కరోనా సమయంలో రోబోల చేత మందులు పంపించిన ఘనత కూడా ఉందని ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తెలిపారు. ఫిక్షన్ డెవలప్ త్రూ సైన్స్ అని చెబుతూ ఇలాంటి సైన్స్ ఫేర్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ ద ృక్పథంతో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత సమాజంలో సైన్స్ ముఖ్యం అని, సైన్స్ లేనిదే జీవితం లేదు అని ట్రైనీ కలెక్టర్ స్పష్టం చేశారు. దక్షిణ భారత స్థాయితో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయి సైన్స్ ఫేర్ లలోనూ ప్రతిభ చాటి ప్రపంచానికి మనమేంటో చూపించాలన్నారు. బావి భారత శాస్త్రవేత్తలుగా జిల్లా విద్యార్థులు ఎదిగి నోబెల్ బహుమతి సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆకాంక్షించారు. అంతకు ముందు రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పోస్టర్లను ఆర్టీవో మేఘా గాంధీతో కలిసి ఇన్ ఛార్జీ కలెక్టర్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ ఆవిష్కరిం చారు. అలాగే రహదారి భద్రత నియమాలు పాటిస్తామని అందరూ సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో కలిసి ఇన్స్ ఫైర్ అవార్డ్స్ - 2024- 25 కు సంబంధించిన ప్రదర్శనలను ప్రారంభించారు. సౌర సైకిల్, బుజ్ వైర్, అంబులెన్స్ లైన్ క్లియర్, ఆటోమేటిక్ ఇంజన్ లాకింగ్ సిస్టం, ఫ్లడ్ ప్రొటెక్ట్ హెూమ్, స్మార్ట్ షూ, సీలింగ్ డస్ట్ క్యాచర్ విత్ అంబ్రెల్లా, ఆటోమేటిక్ ఫాగ్ మేకర్ మిషన్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, రి ఫారెస్టేషన్ విత్ డ్రోన్, పచ్చిరొట్టెల ఎరువులు, సూక్ష్మ జీవ నాశని - కలుపు మొక్కల తీసివేత ప్రయోగాలను కలెక్టర్ ప్రతీక్ జైన్ తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, ఎంపీపీ శివారెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, నాగార్జున రెడ్డి, ఆర్టీవో నెంబర్ పోషల్ రాజేష్ , ఎం ఓ వో విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎంఈఓలు బాలాజీ, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, వెంకటయ్య, మధ్యాహ్న భోజన పథకం సమన్వయకర్త యాదయ్య శెట్టి, ప్రవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. సుదర్శన్ రెడ్డి, ట్రెస్మా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్, తపస్, పి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకు చెందిన జీ హెచ్ ఎంలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని సర్వే నిర్వహించి ముస్లింలకు అప్పగించాలి

- తహసీల్దార్ రవీందర్ ను కలిసిన గోవిందపూర్ గ్రామస్తులు



**మోమిన్‌పేట, జనవరి 2 (జనం సాక్షి) :** మండల పరిధిలోని గోవిందపూర్ గ్రామంలో ముస్లింలకు కేటాయించిన 1 33 సర్వేనెంబర్ లోని 9 గంటల భూమిని ముస్లింల స్మశాన వాటిక కోసం కేటాయించారు ప్రస్తుతం ఇరుగుపొరుగువారు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు 9 గుంటల భూమిని ముస్లింలకు స్మశాన వాటిక నిమిత్తం సర్వే నిర్వహించి కేటాయించాలని శు క్రవారం తహసిల్దార్ రవీందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు స్మశాన వాటిక స్థలాన్ని కొందరు భూ బకాసురులు కబ్జాలు చేస్తూ పదం గడుపుతున్నారు అని భూ బకాసురుల నుండి స్మశాన వాటిక స్థలాన్ని కాపాడి ముస్లిం పేద ప్రజలకు స్మశాన వాటిక కోసం 9 గంటల భూమిని కేటాయించి మిగతా భూమిని ఎవరికైనా ఇచ్చుకోండి అని గ్రామకులు తహసిల్దార్ రవీందర్ కు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క ృష?వేణి గోవింద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి సురేందర్ మొహమ్మద్ ఖజా గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ బైండ్ల బుచ్చయ్య ఉరడి రవీ వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు వచ్చిన హామీలను అమలు చేస్తాం

- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**కాప్రా, జనవరి 2 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు క ృషి చేస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి.పి.సి.సి) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లూ ఉద్యమకాలకు హామీ ఇచ్చారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య, ఏం. కోదండరాం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, ల ఆధ్వర్యంలో వివిధ ఉద్యమకారుల సంఘాల ప్రతినిధులు శాసనమండలి ఆవరణలో మంత్రులను కలిసి మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకాలకు, గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ అంశాలపై ప్రభుత్వ ప్రజలతో చర్చించి హామీల అమలు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జె.ఏ.సి. కన్వినర్ - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, జి. దయానంద్, ముతా కొండ స్వామి, జగన్ యాదవ్, శ్రీధర్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



**మర్పల్లి, జనవరి 2 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోనీ రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాకుకు కొద్ది దూరం లో నీటి కాలువ లో గుర్తు తెలియని వ్యక్తి మ ృతదేహం కనిపించింది. శుక్రవారం రైల్వే స్టేషన్ దగ్గరలో పనులు చేస్తున్న కూలీలకు నీటి కాలువలో ఓ వ్యక్తి మ ృతదేహం తేలి కనిపించింది. గమనించిన కొందరు కూలీలు, రైల్వే సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ట్రైన్ లో బిక్షాటన చేసే వ్యక్తి చనిపోయి ఉండవచ్చని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న మర్పల్లి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి మ ృతదేహాన్ని తాళ్ల సహాయంతో బయటికి తీసి మ ృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మూడు, నాలుగు రోజులు క్రితం నీటిలో పడి ఆ వ్యక్తి చనిపోయి ఉండవచ్చని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చైనా 'మాంజా'లతో ముప్పు...

- తస్మాత్ జాగ్రత్త..
- సైబరాబాద్ కమిషనరేట్

**శేరిలింగంపల్లి, జనవరి 2 (జనంసాక్షి) :** చైనా మాంజాలతో ప్రజలకు ఎంతో ముప్పు ఉందని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయం నుండి ఓ ప్రకటన వెలువడింది. నైలాన్ 'చైనీస్ మాంజా' గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆకాశంలో ఎగిరే గాలిపటం మానసిక ఆనందాన్ని కలిగిస్తుంటే దానికోసం వినియోగిస్తున్న చైనా మాంజా మ ృత్యువుని ముద్దాడేలా చేస్తుందని అధికారులు వివరించారు. చైనా మాంజాలు మార్కెట్లోకి వచ్చినప్పటినుండి మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోందని, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ - చందానగర్ జాతీయ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చుట్టుకొని తీవ్ర గాయాలపాలైన ఘటనలు పలుమార్లు కలకలం రేపాయని గుర్తు చేశారు. ఇటీవల బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడంవలన మెడకు తీవ్ర గాయమయ్యిందని, అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడంవల్ల మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటంతో ఏమరపాటుగా పలు ప్రమాదాలు చోటు



చేసుకుంటున్నాయన్నారు. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర?ం పూత ఉండటంతో అత్యంత పదునుగా, మరింత ప్రమాదకరంగా మారుతోందని, ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే అది మెడ యొక్క చర్మాన్ని కోసివేసి తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదంవుందని తెలిపారు. మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టం కలుగుతోందని, పిచ్చుకలు, కాకులు, గద్దల రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మ ృతి చెందుతున్న ఘటనలుకూడా పలు సందరాేలో చోటుచేసుకుంటున్న విషయాన్ని పునరుదాటించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రతద ృష్ట్యా చైనా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై ఇప్పటివరకు 53 కేసులు నమోదయ్యాయని అధికారులు వివరించారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీ ఆఫీస్‌ను సర్కిల్ ఆఫీస్‌గా మార్చాలి



**మహేశ్వరం, జనవరి 2 (జనంసాక్షి) :** తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంను సర్కిల్ కార్యాలయంగా మార్చాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్ రవి నాయక్, సామెల్ రాజ్ మాట్లాడుతూ...తుక్కుగూడ ప్రాంతంలో 50-70 వేల మంది నివసిస్తున్నారన్నారు. సామాన్య ప్రజలు ప్రతి పని కోసం శంషాబాద్ కమీషనర్ కార్యాలయంకు రావాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. తుక్కుగూడలో సర్కిల్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పునూతల శ్రీనివాస్, వెంకట్ రాజ్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**బొంరాస్‌పేట, జనవరి 2 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఏర్పుమల్ల గ్రామ సర్పంచ్ బందెయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్ తో కలిసి శు క్రవారం రెండు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా వడ్డించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి,భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు సర్దార్,ప్రశాంత్ కుమార్,అంగన్వాడీ టీచర్లు సుజాత, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ పునర్నిర్మాణానికి భక్తుల విరాళం

- శాశ్వత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రూ.20వేల116
- చిన్ముద్ర ఆశ్రమం అయ్యప్ప స్వాముల చేయూత

**తాండూరు, జనవరి 2 (జనంసాక్షి) :** పట్టణంలోని ఇందిరానగర్ రామామందిర పునర్‌నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళం అందజేశారు. ఇందులో భాగంగా శుక్రవారం తాండూరు కాంగ్రెస్ పార్టీ యువ సీనియర్ నాయకులు భరత్ రెడ్డి కుమారుని పుట్టిన రోజు సందర్భంగా శ్రీ రామ మందిరం పునర్నిర్మాణానికి వంతుగా విరాళాన్ని అందించారు. తాండూరు పట్టణం ఇందిరా నగర్‌లో పునర్ నిర్మిస్తున్న శ్రీ రామ మందిర దేవాలయానికి తన కుమారుడు శాశ్వత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దేవాలయ పునర్ నిర్మాణం కోసం తన వంతుగా రూ. 20వేల 116 దేవాలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు భరత్ రెడ్డి దంపతులను కుటుంబ సభ్యులను అభినందించారు. అదేవిధంగా దేవాలయ పునర్ నిర్మాణం కోసం దాతలు తమ వంతు సాయం



అందించి దేవాలయ పురోగతికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. తాండూర్ పట్టణం ఇంద్రనగర్లో గల ఏకైక శ్రీ రామా మందిరం పునర్మానం కోసం అయ్యప్ప స్వాముల చేయూత. ఇందిరానగర్లో శ్రీ రామ మందిరం పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మానానికి పట్టణంలోని బసవన్న కట్ట సమీపంలో గల చిన్ముద్ర అయ్యప్ప స్వాముల ఆశ్రమం వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు పలువులు దేవాలయ పునర్నిర్మానం కోసం 40 వేల రూపాయలను అందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఊర్కొండ ఎంపిడిఓ కృష్ణయ్య



**ఊర్కొండ, జనవరి 2 (జనం సాక్షి) :** నిరుపేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఊర్కొండ ఎంపీడీవో క ృష?య్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను సందర్శించి నర్సరీల ఏర్పాటు పనులను, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పురోగతిని పరిశీలించడం జరిగింది. మండల పరిధిలోని పలు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచుల సహకారంతో నర్సరీలకు మట్టి తెప్పించుకోవడం,ఈ సంవత్సరానికి గ్రామ లక్ష్యం ప్రకారం బ్యాగ్ ఫిల్లింగ్ పనులను జనవరి 6 తేదీ లోపల పూర్తిచేయుటకు సూచనలు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని వేగవంతం చేయుటకు లబ్ధిదారులకు తగు సూచనలు చేయుటకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్శనలో ఎంపీఓ లక్ష్మణ్,పంచాయతీ కార్యదర్శులు ముస్తఫా,పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ఘనంగా జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బోడుప్పల్, జనవరి 2 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా డీసిసి అధ్యక్షులు, ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలను కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సేవాలోనే ఉంటానని అన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగే క ృష?, మొదుగు శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుముల అజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తా..



**ఊరుకొండ, జనవరి 2 (జనం సాక్షి) :** గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంతో ప్రజలు నాపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అంకితభావంతో సేవ చేస్తానని ఊరుకొండ మండలంలోని రాంరెడ్డి పల్లి సర్పంచ్ అలివేల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం రోజు పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టారు. గ్రామం నుండి పలు వెళ్లే రహదారుల ములమలపుల దగ్గర రోడ్డుకి ఇరువైపులా దట్టమైన చెట్లతో కొమ్మలు రోడ్డుపైకి వచ్చి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఉండి ఎన్నో రోజుల నుండి ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో గ్రామ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జెసిబి సహాయంతో ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ జెసిపి సహాయంతో చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ గుప్తా, ఉర్సు ఆంజనేయులు, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
03 జనవరి 2026

# పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

- నూతన కార్యవర్గంతో గ్రామసభ
- గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలి



**మహమ్మదాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** పార్టీలకు అతీతంగా గ్రామాని అభివ ృద్ధి చేయాలని, సర్పంచ్ టీ. మాణిక్యమ్మ అన్నారు. శుక్రవారం నాడు నూతనంగా ఎన్నికైన పాలకుల వర్గంతో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, గాధిర్యాల్ మాజీ సర్పంచ్ పి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ టీ. మాణిక్యమ్మ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రామస్తులు కొత్తగా గెలుపొందిన వార్డ్ మెంబర్స్ నాయకులు సహకరించాలని, అన్నారు.గ్రామంలో అందరం కలిసి పని చేస్తే గ్రామ అభివ ృద్ధి మరింత ముందుకు సాగుతుందని.తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యల గురించి తెలుపుకున్నారు.గ్రామానికి ఏ నిధులు వచ్చినా గ్రామ సర్పంచ్ తీర్మానం తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి హాజీ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి టాక్సీ రూపంలో వచ్చిన పన్నును గ్రామ అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ టి మణికమ్మ, ఉపసర్పంచ్ ఇ హన్మంత్ గౌడ్,మాజీ సర్పంచ్ పి వెంకట్రాంరెడ్డి, ఉపసర్పంచ్ బి. రామకృష్ణ, నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్స్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి బాలరాజ్, కేశవులు, జి. కృష్ణయ్య, కోట్ల రాములు, హస్నాబాద్ వెంకటరామ్ రెడ్డి,గ్రామ పెద్దలు నాయకులు పంచాయతీ కార్యదర్శి హాజీ పాల్గొన్నారు.

## కాంపౌండ్ వాల్ ఉంటే బాగుంటుంది



యుపిఎస్ ఉన్నత పాఠశాలలో 115 విద్యార్థులు ఉన్నారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారింది.నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి.కాబట్టి విద్యార్థులకు ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయంతోనే ఉంటున్నాం. పాఠశాల విద్యార్థులకు ఎలాంటి హాని జరగకుండా,త్వరగా పాఠశాల కాంపౌండ్వాల్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.గతంలో ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే. ఈసారి విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు గ్రామస్తులు.క ృషిచేయాలి అన్నారు.

**మహేశ్వర్, గాధిర్యాల్ పాఠశాల హెడ్మాస్టర్**

## తిరుమలనాతుని గుట్ట పైకి మట్టి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖిల్లా ఘనపురం, జనవరి 2 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని తిరుమలయాపల్లి గ్రామంలో వున్న తిరుమలనాథ స్వామి గుట్ట పైకి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎం. పి. టి. సి.ఒమేష్ మాట్లాడుతు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాడిపర్తి సాయి చరణ్ రెడ్డి సహకారంతో గుట్టపైకి మట్టి రోడ్డు పనులను ప్రారంభించం అని అన్నారు, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను తిరుమలయా గుట్టపై అంగరంగ వైభావంగా జరుపుకుంటామని తెలిపారు. స్థానిక గ్రామ ప్రజల నాయకులు భక్తులు అడిగిన వెంటనే స్పందించి ఇరువురు నాయకులు మట్టి రోడ్డు వేపించడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొల్గరా ఓమేష్ సత్యయ్య,శ్రీను, రాము, వెంకటయ్య,శంకర్, రామస్వామి, రమేష్, పాండు పాల్గొన్నారు.

## ఆదర్శ పాలన అందించాలి

### బిమాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మాగనూర్, జనవరి 2 (జనంసాక్షి) :** కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రజలకు ఆదర్శ పాలన అందించాలనీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం నేరడగం గ్రామ స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్గా విజయం సాధించిన దాసరి వెంకటమ్మ వారి కుమారుడు వార్డు సభ్యుడు ప్రకాష్ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి యల్లలింగమ్మ, చిన్న హనుమంతు ,సుదర్శన్ గౌడ్, ఈశ్వర్ యాదవ్, నేతాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ప్రతిపౌరుడు తప్పనిసరిగా పాటించాలి



**సంగారెడ్డి టౌన్, జనవరి 2 (జనం సాక్షి) :** సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు రోడ్డు ప్రమాదాలు తగ్గించడం, ప్రాణాలను కాపాడటం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు అనే కార్యక్రమం సందర్భంగా జాతీయ ట్రాఫిక్ నియమాలు ప్రతిపౌరుడు తప్పనిసరిగా పాటించాలని వాహనం నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనం నడపటం చట్టరీత్యా నేరమని, మైనర్ రైడింగ్, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, గురించి తగిన శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు." ట్రాఫిక్ నియమాలు శిక్షణ కోసం కాదు మన జీవితాలను రక్షించుకోవడం కోసమని" ప్రజలు గుర్తించాలి. ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన తోనే రహదారి భద్రతా సాధ్యమవుతుందని సంగారెడ్డి ఆర్టీవో అధికారి స్రవంతి, సూర్య నాయక్ తెలిపారు. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ రవికుమార్, విద్యార్థులకు రహదారి నియమాలను గురించి ప్రత్యేకంగా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫాంను సందర్శించిన అధికారులు



**మాగనూర్ జనవరి 2 (జనంసాక్షి) :** ఆయిల్ ఫాం సాగుతో అధికా లాభాలు పొందవచ్చని ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొల్పూర్. మహాదేవ్ పొలంలో పామ్ ఆయిల్ తోట ను ఆర్టికల్చర్ అధికారులు, రామక ృష? వినోద్ .అగ్రికల్చర్ అధికారులు, పవన్, మాగనూర్ పి ఎ సి ఎస్ అధికారి ఆంజనేయులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజి చైర్మన్ వేంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంద్ గౌడ్, రైతులు మల్లారెడ్డి ,నరేందర్ రెడ్డి, వెంకటేష్ , వివిధ గ్రామాల రైతుల పాల్గొన్నారు.

## పునాదులకే పరిమితమైన జిల్లా గ్రంథాలయ భవనం



**గద్వాల టౌన్, జనవరి 2 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా గ్రంథాలయ భవనం పునాదులకే పరిమితమైంది. గ్రంథాలయ నిర్మాణానికి కోటి అరవై లక్షల రూపాయలు మంజూరు కాగా గత ఏడాది పిల్లర్ల వరకు పనులు చేసి నిధులు లేక నిలిపివేశారు.దీంతో కాంట్రాక్టర్ కూడా బిల్లుల మంజూరు కాక మధ్యలో నిలిచిపోవడంతో పాఠకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రంథాలయం కేఎల్ఐ క్యాంపులో ఇరుకు గబులలో నిర్వహిస్తున్నారు.అక్కడ కనీసం వసతులు కూడా లేవు.దీనిపై ఇదివరకే పలువురు ఆందోళనలు వ్యక్తం చేసినా నేటి వరకు జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు పాఠకులు ఆరోపిస్తున్నారు. వెంటనే గ్రంథాలయ భవన నిర్మాణ పనులు పున ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

## బాల్య వివాహాలు లేని గ్రామంగా సత్యారాన్ని తీర్చిదిద్దాలి




**మక్తల్, జనవరి 2 (జనంసాక్షి) :** మండలంలోని సత్యారం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో శు క్రవారం న్యాయ విజ్ఞాన సదస్సును అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లేష్, జిపిఓ టి. సువర్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సదస్సుకు పిఎల్వి వాలంటీర్ డేవిడ్ తల్వార్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డేవిడ్ తల్వార్ మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని, వాటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా వారి బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు అందించాల్సిన కనీస హక్కుల గురించి వివరిస్తూ, ప్రతి బిడ్డకు విద్యా హక్కు చట్టం ప్రకారం నాణ్యమైన చదువు అందేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, పసిపిల్లలను పనుల్లో కాకుండా బడుల్లో చేర్పించాలని కోరారు. అనంతరం వారు పర్యావరణ పరిరక్షణ గురించి వివరిస్తూ ప్రక ృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు అందించే పోషకాహారం వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో కీలకమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల సంరక్షణ విషయంలో గ్రామంలో అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు జి.రాజు రెడ్డి కల్వాల్, సత్యారం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

## నామాజీని సన్మానించి విరక్త మఠం స్వామి



**నారాయణపేట, జనవరి 2 (జనం సాక్షి) :** నారాయణపేట సరిహద్దులోని గుర్మిత్కల్ విరక్తమఠం స్వామి మ ృగేశ్వర స్వామి శుక్రవారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నానాజీని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు హైందవ ధర్మం సనాతన ధర్మం రక్షణ కోసం విరక్త మఠం స్వామి చేస్తున్న క ృషిని కొనియాడారు.స్వామీజీ మాట్లాడుతు మఠంలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని నామాజీ పాల్గొనడమే కాకుండా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మఠం నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## వెలిమెలలో సరోజనమ్మ గుట్ట జాతర



**అమీన్పూర్, జనవరి 2 (జనం సాక్షి) :** ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమల పరిధిలోగల సరోజినమ్మ గుట్ట ఆలయంలో శుక్రవారం నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇప్పటికే ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, ఒగ్గు సుచరిత కొమురయ్య, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత ఆస్పత్రి భవనంలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

**నారాయణపేట, జనవరి 2 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని నారాయణపేట పాత జిల్లా ఆసుపత్రిలోని ఓపి విభాగంలో అర్బన్ హెల్త్ సెంటర్ ను శుక్రవారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. జయచంద్ర మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదాశివ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే.హనుమంతు, డిస్ట్రిక్ట్ ఆర్టీఓ డైరెక్టర్ రాజేష్, కమిటీ సభ్యులు కృష్ణా కొర్వర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ శరణప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జయ చంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ఇకముందు జిల్లా ఆసుపత్రిలోనే ప్రజలకు గర్భిణీ స్త్రీల సేవలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,బాలింత సేవలు, ఓపిఐపి సేవలు, ల్యాబ్ సేవలు,(134 రకాల టెస్ట్ లు)ఎన్ డి డి సేవలు, ఆయుష్ విభాగానికి సంబంధించిన సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఈ సేవలు ప్రతిరోజూ ఉద యం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని ప్రజలు ఈ సేవలను పూర్తిగా వినియో గించుకోవాలని, అవసరమైతే మరిన్ని సేవలు అందించేం దుకు ప్రభుత్వం నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు.



## అభయుడి హుండీ ఆదాయం లెక్కింపు పూర్తి



**ఊర్కొండ, జనవరి 2 (జనం సాక్షి) :** మండల పరిధిలోనీ ఊరుకొండ పేటలో వెలసిన శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణాదరి, దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,ఈవో సత్యాచంద్ర రెడ్డి,దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. 9 నెలల 6 రోజుల హుండీ ఆదాయం రూ 15,28,790 రూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు


- గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల, జనవరి 2 (జనంసాక్షి) :** జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. శు క్రవారం ఉదయం నుండే నాయకులు కార్యకర్తలు ఎవరి గ్రామాలలో వారు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో ప్రచారాలతో హెూరెత్తించారు. కొమురవెల్లి మల్లన్న దర్శనం చేసుకున్న ప్రతాప్ రెడ్డి కొమురవెల్లి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి నియోజకవర్గ నాయకులందరితో కలసి దాదాపుగా 150 కార్లు, వందలాది బైకులతో ర్యాలీగా చేర్యాల పట్టణానికి చేరుకోగానే చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, మండల నాయకుల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికి నాయకులందరి సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం ర్యాలీగా కొమ్మూరి స్వగ్రామమైన నర్సాయపల్లికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన భారీ సభలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. నాకు ఎంత ప్రేమ చూపిస్తున్న ఈ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, గెలిచినా ఓడినా, పదవులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాసేవకై అంకితమై అనునిత్యం ఈ నియోజకవర్గ అభివ ృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా దర్శకులు ఎస్వీ కృషారెడ్డి, నిర్మాత అచ్చిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్లనాగుల శ్వేతా-వెంకట చారి, బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి, మండల అధ్యక్షులు మ్యాక మల్లేశం, కొమ్మురవి, మహదేవుని శ్రీనివాస్, కోల సాయిలు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, బందీగ రాకేష్ కృష, మెరుగు శ్రీనివాస్, పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, అందే నాని బాబు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, కొమురవెల్లి ఆలయ, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఐదు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# నన్నెవరు పట్టించుకుంటారో!

- ఆరు నెలలుగా అంధకారంలో కలక్టరేట్ ప్రధాన రోడ్డు
- చిమ్మ చీకట్లతో భయం భయం
- భయపడుతున్న పట్టణ ప్రజలు



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** అది ప్రతీరోజూ వీఐపీలు వచ్చిపోయే రోడ్డు. అంతేకాదు వేలాదిమంది నిత్యం ఆదారి గుండా ప్రయాణం చేస్తుంటారు. పగలు రాత్రి నిత్యం ట్రాఫిక్ తో బిజీగా ఉంటుంది. కానీ రాత్రి ఐతే మాత్రం ఆ రోడ్డు చిమ్మ చీకట్లు కమ్ముకుని నిర్మానుష్యంగా మారుతుంది. గత ఆరు నెలల కాలం నుంచి ప్రతీరోజూ అంధకారం నెలకొంటుంది. తెల్లవారుజాము ఇంకా రాత్రి వేళల్లో ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే పట్టణ ప్రజలు అమ్మో అని బయపడుతున్నారు. ఆ రోడ్డే జిల్లా కేంద్రంలోని ప్రధానమైన కలెక్టరేట్ కు వెళ్ళే దారి.ఆ రోడ్డు మీదుగా నిత్యం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్జి, ఇంకా పలువురు జిల్లా సంబంధిత అదికారులు వస్తూ పోతుంటారు. కానీ రాత్రి వేళల్లో ఆ రోడ్డు పూర్తిగా చిమ్మ చీకట్లలో నిండిపోయి కనిపిస్తుంది.ఉదయం రాత్రి వేళల్లో ఆ రోడ్డు గుండా వెళ్లాలంటేనే ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడిపోతున్నారు. విద్యుత్ స్తంభాలకు వీధి లైట్లు ఉన్నప్పటికినీ అవి వెలగడం లేక నిరుపయోగంగా మారాయి. ఈ రోడ్డును ఎవరు పట్టించుకోవడంలేదు. ఎవరు పట్టించుకుంటారో కూడా అర్థం కాకుండా పోతుంది. దీంతో రోజుల తరబడి ఈ రోడ్డు అందకారంలోనే ఉండిపోతుంది. జిల్లా కలెక్టర్, ఎస్పీలు వెళ్ళే రోడ్డు ఇలా రోజుల తరబడి అంధకారంలో ఉంటుంటే ఎవరు పట్టించుకోక పోవడం విస్మయం కలిగిస్తుంది. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తెల్లవారుజాము సమయంలో ఈరోడ్డు గుండా పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు ఇతర వాహనాలు స్పీడ్ గా వెళ్తుంటాయి. చిమ్మచీకటి ఉంటుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియకుండా పోతుంది. ఇప్పటికైనా ఏ ప్రమాదం జరగక ముందే జిల్లా సంబంధిత శాఖా ఉన్నతాఅదికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## బావిలోకి జారిపడి యువతి మృతి



**గూడూరు, జనవరి2 (జనంసాక్షి):** ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలంలోని తేజవత్ రాం సింగ్ గ్రామ పంచాయతీ పరిధిలోని దిడ్డి తండాకు చెందిన గుగులోత్ మంగమ్మ-సూర్య దంపతులకు కుమార్తె అఖిల 18సం,,లు. అనే యువతీ 10వ, తరగతి వరకు చదువుకొని, తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటుంది. శుక్రవారం మేకలను మెపడానికి వెల్లిన అఖిల ప్రమాదవ శాత్తు వ్యవసాయ బావిలో పడి మ ృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తండ్రి గుగులోత్ సూర్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్లేడిలో సర్పంచ్ 'గుడ్‌మార్నింగ్' కార్యక్రమం

- వినూత్నంగా వార్డుల్లో పర్యటన
- ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్న సర్పంచ్



**భీమిని జనవరి 2 (జనం సాక్షి) :** భీమిని మండలంలోని మల్లేడి గ్రామంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ మమతా శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో గుడ్ మార్నింగ్ మల్లిడి కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సర్పంచ్ మమతా శ్రీనివాస్ ఇల్లు తిరుగుతూ వారికున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో పరదా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ సమస్య పరిష్కారం కోసం ముందుంటానని ఇచ్చిన హామీ మేరకు గుడ్ మార్నింగ్ మల్లి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఇంటి సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగిందని ముఖ్యంగా పెన్షన్లు ఇందిర మైండ్ల మంజూరు త్రాగునీటి సౌకర్యం పరిశుభ్రత అంశాలపై వారికి అవగాహన కల్పించి ఆ సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా చూస్తానని ప్రజలందరూ కూడా గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేస్తూ పారిశుద్ధ కార్మికులకు సహకరించాలని తాగునీటి కోసం అధికారులతో మాట్లాడి స్వచ్ఛమైన తాగునీరు అందేలా కృషి చేస్తానని పెన్షన్లు రానివారికి పెన్షన్లు మంజూరు చేయించేలా చూస్తానని వివేకాకుండా గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు సిమెంట్ రోడ్ల నిర్మాణం ఇతరత్రా సమస్యలను కూడా పరిష్కరిస్తానని గుడ్ మార్నింగ్ మల్లీ డి కార్యక్రమం ఐదేళ్లు కొనసాగుతుందని సర్పంచి తెలిపారు. మల్లీడి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పనిచేస్తానని అన్నారు మురికినీటి కాలువల నిర్మాణం చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పున్నంనాయక్ ఉపసర్పంచ్ పత్తి పాక పావని జగదీశ్వర్ అశోక్ సాయి నరేష్ సంజీవ్ అనిల్ సాయి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కాసిపేట జనవరి 02 (జనంసాక్షి) :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, పురోషోత్తం నాయక్ అన్నారు. మండలంలోని రేగులగూడా ఆశ్రమ పాఠశాలను శుక్రవారం తనిఖీ చేసారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థుల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు ఉన్న భోజనం అందించాలని వంటకు తాజా కూరగాయలు నిత్యవసర వస్తువులు ఉపయోగించాలని సూచించారు. అన్ని తరగతులను పరిశీలించి టీచర్ల బోధన విధానమును తెలుసుకొన్నారు.10 వ తరగతి లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మీడియా ప్రతినిధులు



**నిర్మల్ రూరల్, డిసెంబర్2 (జనంసాక్షి) :** నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్ లో పలువురు మీడియా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కలు,పుష్ప గుచ్చాలను అందించారు. అనంతరం కలెక్టర్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలువురు జిల్లా మీడియా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు

## ఉరేసుకుని యువకుని ఆత్మహత్య



**శాయంపేట, జనవరి 2 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని నేరేడుపల్లె గ్రామానికి చెందిన బన్నీ అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మ ృతుని అక్క రుచిక 7 నెలల క్రితం బోసు గణేష్ ను ప్రేమ వివాహం చేసుకోంది. కొన్ని రోజులు కాపురం సజావుగానే సాగింది, తరువాత భార్యను అనుమానిస్తూ బోసు గణేష్ పదేపదే కొట్టేవాడు అదే క్రమంలో తను పుట్టింటికి వచ్చింది. బోసు గణేష్ తండ్రి అయిన బోసు ఐలయ్య, మేనమామ సూర భాస్కర్ అను ముగ్గురు వ్యక్తులు తన ఇంటి మీదికి వచ్చి విచక్షణారహితంగా తన కుమారుడిని కొట్టి, తిట్టి ,బట్టలు చింపి, గర్భవతి అయిన తన కూతుర్ని బోసు గణేష్ కడుపులో తన్నారని మ ృతుని తల్లి అయిన కోమల తెలిపారు. కడుపునొప్పితో బాధపడుతున్న తన కూతుర్ని 108 లో ఆస్పత్రికి తీసుకువెళ్లానని, నా కొడుకు ను కొట్టి ,తిట్టడంతో నా తల్లి గారి ఇంటిలోకి వెళ్లి మనస్థాపానికి గురై అవమానభరంతో ఆత్మహత్య చేసుకున్నాడు. నా కొడుకు మ ృతికి కారణమైన పై ముగ్గురి వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోమని మ ృతుని తల్లి అయిన కోమల ఫిర్యాదు చేసింది. కోమల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

## ముదిరాజ్‌ల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం


- మత్స్యకారులను వృద్ధిలోకి తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్
- దుర్గేష్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్‌లో చేరికలు



**తొర్రూరు, జనవరి 2 (జనం సాక్షి) :** ముదిరాజుల అభివ ృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దుర్గేష్ ఆధ్వర్యంలో తొర్రూరుతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాలకు చెందిన 1000 మంది ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని గాంధీ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం డివిజన్ కేంద్రంలో 150 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మత్స్య రంగం అభివ ృద్ధి కోసం తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. త్వరలోనే పాలకమండలి సైతం ఏర్పాటు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చెరువులపై పూర్తి హక్కులు మత్స్యకారులకు ఉండే విధంగా చట్టం తెచ్చేందుకు క ృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాతనే ముదిరాజుల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ముదిరాజ్ కులస్తులకు చెరువుల లైసెన్స్, జీవిత బీమా సౌకర్యం కల్పించిన ఘనత సర్కారుకే దక్కుతుందన్నారు.ముదిరాజ్ లు రాజకీయంగా ఎదిగేందుకు మూడు అసెంబ్లీ స్థానాల్లో టిక్కెట్లను కేటాయించారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకొని ఒక్క అసెంబ్లీ సీటును కూడా ఇవ్వకుండా అవమాన పరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, జెయరాం సర్పంచ్ మారబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, చిన్నగూడూరు సర్పంచ్ బత్యం రమేష్ ముదిరాజ్, సింగారం సర్పంచ్ దొంతరబోయిన నరేష్ ముదిరాజ్, జంగలికొండ సర్పంచ్ గుండెల రేణుక ముదిరాజ్, సూదనపల్లి సర్పంచ్ నీలం వెంకన్న ముదిరాజ్,తోడెలగూడెం సర్పంచ్,కనేగుళ్ల సర్పంచ్ జిల్లా నాయకులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్,తోట రమేష్ ముదిరాజ్,గుండెల యాదగిరి,సింగని అశోక్ ముదిరాజ్,గంగారాబోయిన శ్రీనివాస్,తోట రమేష్ ముదిరాజ్, శీలం సత్యనారాయణ ముదిరాజ్, బీసు మల్లేశం,కుక్కల ఐలయ్య, మల్లం యాకయ్య,కనుకుట్ల నరేష్, జిల్లాలోని 18 మండలాల అధ్యక్షులు,సభ్యులు తదితరులు సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు.

## సారలమ్మ ప్రధాన ఆర్చి పిటి భీమ్ అమరిక పనులు ప్రారంభం

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు బ్యూరో,జనవరి02(జనం సాక్షి):** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివ ృద్ధిలో భాగంగా సారలమ్మ వన దేవత ప్రధాన ఆర్చి పి.టీ. భీమ్ ను అమరిక పనులు ప్రారంభం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివ ృద్ధిలో భాగంగా సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులను, మోడల్ క్యూలైన్స్ నిర్మాణ పనులు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసే గ్రిల్స్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారలమ్మ ప్రధాన ఆర్చి పిటి భీమ్ అమరికా పనులు ప్రారంభించడం జరిగిందని,పిటి భీమ్ పైన సారలమ్మ వనదేవత వంశవృక్షం, కోయ బొమ్మల లిపి, చిత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు,ఆలయ పూజారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హసన్ పర్తిలోని ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి జనవరి 2 (జనం సాక్షి) :** విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి రోడ్డు లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(కాజీపేట)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించి బోర్డుపై రాయించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎం జె పి ఆర్ సి ఓ రాజ్ కుమార్, ప్రిన్సిపల్ ప్రపుల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు జర్నలిస్టుల అరెస్టు

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** బోథ్ పట్టణంలో బ్లాక్మెయిలింగ్ కు పాల్పడుతున్నట్లు ఆరోపణలతో పోలీసులు ఇద్దరు జర్నలిస్టులు ఐన తూము సూర్యం, మల్లెపూల గంగన్న లను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా బోథ్ పోలీస్ స్టేషన్ సీఐ డి గురుస్వామి మాట్లాడుతూ బోత్ పట్టణంలో గత నెల 25వ తారీఖున గేమింగ్ యాక్ట్ లో పట్టుబడ్డ నిందితుల వివరాలు వార్తా పత్రికలలో రాకుండా ఉండటానికి బాధితుని వద్ద ఆరువేల రూపాయలను డిమాండ్ చేసి 5200 వసూలు చేసి మిగిలిన వాటికై బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు. బాధితుడు షేక్ అలీ ఫిర్యాదు మేరకు బోత్ పోలీస్ స్టేషన్ నందు బవఇ 308 (5) ఆర్/డబ్ల్యూ 3(5) తో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని ఎవరైనా బెదిరింపులకు ఎక్స్‌టార్షన్, బ్లాక్ మెయిలింగ్ పాల్పడితే అధికార దుర్వినియోగియానికి పాల్పడితే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోత్ ఎస్సై శ్రీ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల లిస్ట్ జాబితాల్లో పొరపాట్లను సర్దుచేసుకోండి

**రామకృష్ణాపూర్, జనవరి 02 (జనంసాక్షి) :** క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ప్రజలు ఓటర్ల జాబితాలో తప్పొప్పులను సరిచేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న 22 వార్డులకు సంబంధించిన ఓటరు ముసాయిదా జాబితాను మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఓటర్ లిస్టులో తప్పులను సరిచేసుకోవడంతో పాటు ఓటరు కార్డు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని పుర ప్రజలను ఈ సందర్భంగా కోరారు.

## ప్రతి రైతుకి ఒక గుర్తింపు నెంబరు తప్పనిసరి...

- జిల్లా రైతులకు యూరియా కొరత లేదు
- ములుగు జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్



**ములుగు బ్యూరో, జనవరి2 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనగా ప్రతి రైతుకి ఒక గుర్తింపు నెంబరు కేటాయించుటకు నిర్ణయించిందని జిల్లా వ్యవసాయాధికారి వి.సురేష్‌కుమార్ తెలిపారు. దీనికిగాను పట్టాదారు పాసుబుక్ ఉన్న ప్రతి ఒక్క రైతు తమ సమీప మీసేవ కేంద్రంలో గాని లేదా వ్యవసాయ విస్తీర్ణఅధికారిని గాని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. యాసంగి పంటలకు సంబంధించి ములుగు జిల్లాకు కావలసినటువంటి యూరియా సరఫరా చేయుటకు ప్రభుత్వపరంగా వ్యవసాయ శాఖ పరంగా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కావున రైతులు ఆందోళన చెందవద్దని మరొక్కసారి రైతులకు తెలియజేస్తున్నాం అని ములుగు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సురేష్ తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి



**ములుగు బ్యూరో,జనవరి02 (జనం సాక్షి) :** పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బైరెడ్డి భగవాన్ రెడ్డి కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించడంతో పాటు శాలువాతో సత్కరించారు. పంచాయతీరాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్‌గా నియామకమైన తరువాత మొదటిసారిగా కలెక్టర్ ను కలవటం పట్ల ఆయన భగవాన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో భగవాన్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్,మాడుగుల రమేష్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

- **కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 2 (జనంసాక్షి) :** మున్సిపాలిటీలలో ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా తయారు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి గురువారం వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని తెలిపారు.ఈ ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించి అధికారులు అభ్యంతరాలను వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించాలని ఆదేశించారు.ఆయా జాబితాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో ఈ నెల 5న మున్సిపాలిటీలలో, 6న జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీలించి ఈనెల 10న మున్సిపాలిటీ వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.ఓటర్ జాబితాలో నమోదై నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.ప్రతి మున్సిపాలిటీలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తూ,సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, ప్రొహిబిషన్ డిప్యూటీ కలెక్టర్లు అనూష, రవితేజ,డిపిఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి,శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి,మున్వర్ అలీ, సి సెక్షన్ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్సుడ్ టికెట్ బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం



**ఖమ్మం, జనవరి 2 (జనంసాక్షి) :** ఖమ్మం రీజియన్లో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రిజినల్ మేనేజర్ ఏ సరి రామ్ ఖమ్మం నూతన బస్టాండ్ లో ప్రతేక అడ్వాన్స్ టికెట్ బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. టికెట్ బుకింగ్ విధానం లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య, బస్టాండ్ కంట్రోలర్ పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి

- **మరొకరికి తీవ్ర గాయాలు**



**మహేశ్వరం, జనవరి 2 (జనంసాక్షి) :** వాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మ ృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకాన్ పల్లి గ్రామ సమీపంలో చేటుచేసుకుంది.మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామానికి చెందిన తావుటి శ్రీకాంత్(35),సంగెం గిరీష్ (32),దయ్యాల శివ ముగ్గురు యువకులు కలిసి టావేరా కారు లో తుక్కుగూడకు వెళ్లారు.శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో స్వగ్రామం పోరండ్లకు తిరిగి వస్తుండగా ఆకాన్ పల్లి గ్రామ సమీపంలోకి రాగానే అడవి పంది అడ్డు రావడంతో కారు నడిపే గిరీష్ సడన్ బ్రేక్ వేసి స్టీరింగ్ ను కుడి వైపుకు తిప్పాడు.వాహనం అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న శ్రీకాంత్,గిరీష్ అక్కడిక్కడే మ ృతి చెందారు.దయ్యాల శివకు తీవ్ర గాయాలలైయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## నేడు గోదావరి నది హారతి

- **జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్**



**భద్రాచలం, జనవరి 2 (జనంసాక్షి) :** భద్రాచల క్షేత్రంలో గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. 3 వ తేదీ పౌర్ణమి తిథి శనివారం సాయంత్రం 5:30 గంటల నుండి నదీ హారతి కార్యక్రమం జరగనుందని కలెక్టర్ పేర్కొన్నారు. మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి మరియు పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి. చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నదీ తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఏరు ? ది రివర్ ఫెస్టివల్ లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నదీ హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 2026 జనవరి 03 తేదీ నుండి ఇకపై ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నదీ ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నదీ సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ కోరారు.

## మోత్కూర్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**దోమ, జనవరి 2 (జనం సాక్షి) :** దోమ మండలం మోత్కూరు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి వెంకట్ ఆకస్మికంగా సందర్శించాడు. విద్యార్థుల రీడింగ్, రైటింగ్, నైపుణ్యాలు పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్కులు, నోట్ బుక్ లను పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మిడ్ డే మిల్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి సిబ్బందితో చర్చించారు.మిడ్ డే మిల్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె. పాండు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ గొంతుక టీయస్‌యుటిఎఫ్



**వికారాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** బంట్వారం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు టీయస్ యుటిఎఫ్ 2026 కాలమాన పత్రిక క్యాలెండర్ బంట్వారం మండల వనరుల కేంద్రం ఆవరణలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి రాములు, మండల విద్యాధికారి వెంకటేశ్వర రావు, తొర్మామిడి సర్పంచ్ సంజీవ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూర్నంపల్లి నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు టీయస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం అతిథుల సమక్షంలో, 2026 కాలమానిని డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బంటారం మండల టీయస్ యుటిఎఫ్ అధ్యక్షులు సి.వెంకటేశం మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డీఏ లు విడుదల చేసి, పీఆర్ సి ని త్వరగా ప్రకటించాలని ప్రభుత్వంను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎన్ ప్రకాష్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శైలజ, ఉపాధ్యాయులు యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దుండగుల అరాచకం..

- **మంటల్లో కాలి బూడిదైన బత్తాయి చెట్లు**



**గుర్రంపోడు, జనవరి 2 (జనంసాక్షి) :** గుర్రంపోడు మండలంలోని మోసంగి గ్రామపంచాయతీ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న బత్తాయి తోటను గుర్తుతెలియని దుండగులు నిప్పంటించి తగులబెట్టారు. ఈ ఘటనతో బాధితుడు నామాల సురేందర్ అనే రైతుకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.ఘటన వివరాలు:రైతు నామాల సురేందర్ తనకున్న 6 ఎకరాల పొలంలో బత్తాయి తోటను సాగు చేస్తున్నారు. ఎంతో కష్టపడి పెంచిన చెట్లు ప్రస్తుతం పంట చేతికి వచ్చే దశకు చేరుకున్నాయి. అయితే, డిసెంబర్ 31వ తేదీ రాత్రి గుర్తుతెలియని దుండగులు కావాలనే తోటకు నిప్పంటించారు. ఈ మంటల్లో సుమారు 16 బత్తాయి చెట్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.లక్ష రూపాయల నష్టం:సుమారు ఒక లక్ష రూపాయల మేర పంట నష్టం వాటిల్లిందని బాధితుడు విలేకరుల ముందు వాపోయారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను కళ్లముందే నాశనం చేయడంతో రైతు సురేందర్ కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని, దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.పోలీసుల దర్యాప్తు:ఈ ఘటనపై బాధితుడు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరలోనే గుర్తించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్




**హయత్‌నగర్, జనవరి 2 (జనం సాక్షి) :** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశా ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో పసుమాముల కళానగర్ గ్రామాలలో శీతాకాల ప్రత్యేక శిబిరాలను కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.పి.సురేష్ బాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 వాలంటీర్లు కళానగర్ లో యూనిట్ 2 వాలంటీర్లు పసుమాముల గ్రామంలో జనవరి 8 వరకు, ఏడు రోజులపాటు గ్రామంలో ఉంటూ గ్రామస్తుల సహకారంతో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధి కొత్త జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ వాలంటీర్లు మా గ్రామానికి సేవ భావంతో రావడం సంతోషమని మా గ్రామం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు, కళాశాల అకాడమి కోఆర్డినేటర్ బి. నరసింహ, అధ్యాపకులు రమాదేవి, సుబ్రహ్మణ్యం, శ్రీపతి నాయుడు, నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, స్థానికులు బిక్షపతి, బాలరాజు, వాలంటీర్లు, తదితరు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీకి నోటీసు

- **నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన వంట మనిషి**




**కల్లూరు, జనవరి 2 (జనం సాక్షి) :** పేరు వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం మండల స్థాయి అధికారులు ఆకస్మికంగా పరిశీలించారు. తహసిల్దార్ పులి సాంబశివుడు ఎం ఇ ఒ పత్తిపాటి నివేదిత. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి తయారుచేసిన పప్పు పల్చగా ఉండటంతో ఏమిటి ఇలా చేశారని వంట మనిషిని ప్రశ్నించగా పప్పు ఎంత వేయాలి మీరే చెప్పండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అధికారులతో మాట్లాడే తీరు కూడా బాగాలేకపోవటంతో తాసిల్దార్ వంటే ఏజెన్సీ వారికి నోటీస్ ఇవ్వండి అని మౌఖికంగా ఆదేశించారు. మళ్ళీ వచ్చి తనిఖీ చేస్తామని అప్పటికీ వంట ఏజెన్సీ తీరు మారకపోతే పేరెంట్స్ కమిటీ మీటింగ్ పెట్టి ఏజెన్సీ మారుస్తామని హెచ్చరించారు. అక్కడే ఉండి హెడ్మాస్టర్ తో వంట ఏజెన్సీ కి నోటీసు ఇచ్చేవరకు అధికారులు అక్కడ నుంచి కదలలేదు. విద్యార్థులకు శుచికరమైన ఆహారాన్ని వండి పెట్టడంతో పాటు ప్రదేశాన్ని ,గిన్నెలు శుభ్రంగా ఉంచాలని ఆ విధంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఏజెన్సీకి హెచ్చరించారు నిత్యం పరిశీలించాలని ప్రధానోపాధ్యాయులు మౌలాలిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## భద్రాచలంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలు.

- **విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన..**



**భద్రాచలం, జనవరి 2 (జనంసాక్షి) :** భద్రాచలం విద్యార్థుల భద్రతే లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్లకు పట్టణ ఎస్ఐ లు స్వప్న, శ్యామ్ శుక్రవారం 'డ్రంక్ అండ్ డ్రైవ్' పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై అవగాహన..**

తనిఖీల అనంతరం ఎస్ఐ స్వప్న పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వారికి 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' (మంచి స్పర్శ - చెడు స్పర్శ) గురించి వివరంగా వివరించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు మిమ్మల్ని అసభ్యంగా తాకినప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదని, ఏదైనా ఆపద కలిగితే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ స్వప్న విద్యార్థినులకు సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో అటు పాఠశాల యాజమాన్యం, ఇటు తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

# మాటల వరకే సరిపెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే...

- **అభివృద్ధిపై చర్చకు సిద్ధమా.....?**
- **మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సవాల్!**
- **సంచలనం పుట్టిస్తున్న ఎమ్మెల్యే వ్యాఖ్యలు**



**తాండూరు, జనవరి 2 (జనంసాక్షి) :** గత ఐదేళ్ల కాలంలో తాండూరునియోజకవర్గాన్ని దోపిడీలకు, కబ్జాలకు కేంద్రంగా మార్చిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి, ప్రస్తుత అభివృద్ధిపై చర్చకు వచ్చే దమ్ముందా అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నిలదీశారు. బుధవారం తాండూరులో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఉత్తుత్తి ప్రోసిడింగ్ లు చూపిస్తూ అభివృద్ధి కొరకు వందల కోట్లు తెచ్చానని, మాయ మాటల వరకే సరిపెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే అని విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్న రోహిత్ రెడ్డి కేవలం దౌర్జన్యాలు, భూ కబ్జాలకే ప్రాధాన్యత ఇచ్చారని మనోహర్ రెడ్డి విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఐదేళ్ల పాలనలో తాండూరు ఏ రంగంలో అభివృద్ధి చెందిందో చెప్పాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ హయాంలో చేసిన కొన్ని పనుల బిల్లులు కాంట్రాక్టర్లకు రాకపోవడంతో హార్ట్ఎటాక్ వచ్చి మృతి చెందాడని, పెండింగ్లో ఉన్న బిల్లులు మొత్తం మా ప్రభుత్వం చెల్లిస్తుందని పేర్కొన్నారు. దాదాపు 40 నుండి 50 కోట్ల వరకు ఉన్న బిల్లులు ఇవ్వకుండా, గత ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. ఉత్తుత్తి మాటలు, ఉత్పత్తి పసిడింగు చూపించి తాండూరు నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టారన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో తాండూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో హయాంలో తాండూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పనులపై తాము ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.తాండూరు అభివృద్ధిపై మీకు చిత్తశుద్ధి ఉంటే, మేము చేసిన పనులపై చర్చకు రావాలి. దమ్ముంటే సమయం, సందర్భం చెప్పండి.. నేను సిద్ధం" అని రోహిత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు.ప్రజా సంక్షేమమే మా లక్ష్యంప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, త్వరలోనే తాండూరును ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మనోహర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అవినీతిపై ప్రజలకు అన్నీ తెలుసని, అందుకే వారిని తగిన రీతిలో బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేసిన వాక్యాలు ప్రస్తుతం తాండూర్ రాజకీయాల్లో దడ పుట్టిస్తుంది.




# ఆల్‌టైమ్ గరిష్టానికి నిఫ్టీ

## భారీ లాభాల్లో సూచీలు..

**ముంబయి:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభా ల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్ర మ సంకేతాలున్నా.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ వంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభ పడగా.. నిఫ్టీ ఆల్‌టైమ్ గరిషా'లను తాకింది. సెన్సెక్స్ ఉదయం 85,259.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,188.60) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,812.27 వద్ద గరిషా'న్ని తాకిన సూచీ.. చివరికి 573.41 పాయింట్ల లాభంతో 85,762.01 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,340.00 వద్ద గరిషా'న్ని తాకి.. చివరికి 182 పాయింట్ల లాభంతో 26,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మళ్లీ 90 మార్కు దాటి 90.20కి



చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60.82 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4387 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## హ్యుందాయ్ వెన్యూ
# కొత్త వేరియంట్ లాంచ్

**న్యూఢిల్లీ:**హ్యుందాయ్ ఇండియా.. ఇటీవల ప్రవేశపెట్టిన వెన్యూ లైనప్‌ను విస్తరిస్తూ.. కొత్త ట్రిమ్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 9.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇది సాధారణ వెన్యూ కంటే కొన్ని ఎక్కువ ఫీచర్స్ పొందినట్లు తెలుస్తోంది. వెన్యూ కారులో 1.2 లీటర్ కప్పా పెట్రోల్ ఇంజిన్, మాన్యువల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. స్టాండర్డ్ వేరియంట్‌తో పోలిస్తే.. కొత్త వేరియంట్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, రూఫ్ రెయిల్స్, రియర్ విండో సన్‌షేడ్, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ ఛార్జింగ్, స్టోరేజ్‌తో డ్రైవర్ ఆర్మ్‌రెస్ట్, రియర్ వైపర్ వాషర్ పొందుతుంది. వెన్యూ కారు సాండ్, మడ్, స్నో మోడ్స్ పొందుతుంది. ఇందులో ఇప్పుడు డ్రైవర్ సీటు ఎత్తు సర్దుబాటు ఫీచర్ కూడా ఉంది. మారుతి సుజుకి కార్లకు దేశీయ మార్కెట్లో మాత్రమే కాకుండా.. అంతర్జాతీయ మార్కెట్లో కూడా మంచి ఆదరణ ఉంది. దీంతో అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి. దీనిని ద ృష్టిలో ఉంచుకుని కంపెనీ 2025లో ఏకంగా 22.55 లక్షలకు వాహనాలను ఉత్పత్తి చేసింది. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ అయిన మారుతి సుజుకి.. 2021లో 16.29 లక్షల యూనిట్లను, 2022లో 19.16 లక్షల యూనిట్లను, 2023లో 19.34 లక్షల యూనిట్లను, 2024లో 20.63 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేసింది. ఇప్పుడు కంపెనీ గత ఏడాది 22.55 లక్షల యూనిట్లను ఉత్పత్తి చేసినట్లు వెల్లడించింది. దీంతో మారుతి సుజుకి ఉత్పత్తి 20 లక్షల యూనిట్ల మార్కును దాటడం ఇది వరుసగా రెండవ సంవత్సరం. గత ఏడాది కంపెనీ ఉత్పత్తి చేసిన కార్లను.. మన దేశంలో విక్రయించడానికి మాత్రమే కాకుండా. ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసింది. ఇందులో ఫ్రాంక్స్, బాలెనో, స్విఫ్ట్, డిజైర్, ఎర్టిగా మొదలైన మోడల్స్ ఉన్నాయి. కాగా మారుతి సుజుకి ప్రస్తుతం హర్యానాలోని గురుగ్రామ్, మనేసర్, ఖారో?డాలలో తయారీ సౌకర్యాలను నిర్వహిస్తోంది. భారత ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు అనుగుణంగా పెరుగుతున్న దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి, ఎగుమతి చేయడానికి కంపెనీ దేశంలోనే తన ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తోంది. అంతే కాకుండా మారుతి సుజుకి తన తయారీ సామర్థ్యాన్ని సంవత్సరానికి 40 లక్షల యూనిట్లకు విస్తరించాలని యోచిస్తోంది. ఇదే జరిగితే కార్ల ఉత్పత్తి మరింత పెరుగుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# మళ్లీ ధరల మోత!

- రిఫ్రిజిరేటర్లు, ఏసీల ధరలకు రెక్కలు!
- 10 శాతం వరకు పెరిగే అవకాశం
- జనవరి 1 నుంచి కొత్త స్టార్
- రేటింగ్ నిబంధనలు

**న్యూఢిల్లీ:**కూలింగ్ ఉత్పత్తులైన ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు 5-10 శాతం మధ్య పెరగనున్నాయి. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ సవరించిన స్టార్ రేటింగ్ నిబంధనలు అమల్లోకి రానుండడంతో ఈ పరిణామం చోటుచేసుకోనుంది. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో సెప్టెంబర్ 22 నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు 10 శాతం వరకు తగ్గగా.. ఇప్పుడు స్టార్ రేటింగ్ ప్రమాణాల కార ణంగా ఆ ప్రయోజనం మొత్తం కనుమరుగు కానుంది. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడం, కాపర్ ధరలు పెరిగిన కారణంగా ఏసీలు, రిఫ్రిజిరేటర్ల తయారీ సంస్థలు వ్యయ భారాన్ని ఎదుర్కొంటున్నాయి. దీంతో ధరలు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడినట్టు చెబుతున్నాయి. అయితే ఈ చర్య కర్బన ఉద్గారాల తగ్గింపునకు మేలు చేస్తుందని వోల్టాస్, డైకిన్, బ్లూస్టార్, గోద్రేజ్ అప్లయెన్సెస్ పేర్కొన్నాయి.

**కరెంటు ఆదా..**

సవరించిన బీఈఈ నిబంధనల కింద.. కొత్త 5 స్టార్ రేటింగ్ ఏసీలు 10 శాతం మరింద ఇంధనాన్ని ఆదా చేయనున్నాయని, అదే సమయంలో ఉత్పత్తుల ధరలు 10 శాతం పెరగనున్నాయని బ్లూస్టార్ ఎండీ బి.త్యాగరాజన్ తెలిపారు. కొత్త 5 స్టార్ అన్నది ప్రస్తుత ఉత్పత్తుల కోణంలో నుంచి చూస్తే 6-7 స్టార్ ఇంధన సామర్థ్యానికి సమానంగా ఉంటుందన్నారు. ఇప్పుడున్న 5 స్టార్ ఏసీ, రిఫ్రిజిటేటర్ జనవరి 1 తర్వాత 4 స్టార్‌కు తగ్గిపోనున్నాయి. ఇలా ప్రస్తుత ప్రమాణాల ప్రకారం తయారైన ప్రతీ ఉత్పత్తికి సంబంధించి స్టార్ రేటింగ్ ఒక మెట్టు కిందకు వెళ్లిపోనుంది. ఇంధన రేటింగ్ మార్పు కారణంగా ఏసీల ధరలు 5-7 శాతం మేర, రిఫ్రిజిరేటర్ల ధరలు 3-5 శాతం మేర పెరుగుతాయని గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ బిజినెస్ హెడ్ కమల్ నంది తెలిపారు. కరెన్సీ విలువ క్షీణత, కమోడిటీ ధరల పెరు గుదలతో వ్యయాల భారాన్ని కంపెనీలు ఎదుర్కొం టున్నట్టు చెప్పారు. కొత్త ఇంధన ప్రమాణాలు అమల్లోకి రానుండడంతో డిమాండ్ ఊపందుకుంటుందని వోల్టాస్ సీనియర్ బిజినెస్ లీడర్ జయంత్ బలాన్



అంచనా వేశారు. ధరల పెరుగుదలకు ముందుగానే డీలర్లు, వినియోగదారులు ఆర్డర్లు పెట్టేందుకు ఆసక్తి చూపించొచ్చన్నారు.

**ఇతర ఉత్పత్తులకూ కొత్త ప్రమాణాలు**

ఏసీలు, రిఫ్రిజిరేట్లతోపాటు.. టెలివిజన్లు, ఎల్‌పీజీ గ్యాస్ స్టవ్‌లు, కూలింగ్ టవర్లు, చిల్లర్లకు సైతం కొత్త బీఈఈ స్టార్ రేటింగ్ ప్రమాణాలు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.

### ఆర్యా.ఏజీకి జీఈఎఫ్ క్యాపిటల్ నుంచి
## రూ.725 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ:**భారతదేశంలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రెయిన్ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఆర్య.ఏజీ.. జీఈఎఫ్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ నుంచి రూ.725 కోట్లు ఈక్విటీ పెట్టుబడిగా సమీకరించినట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడితో.. కంపెనీ రైతులు, వారికి సంబంధించిన సంస్థలతో తన అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసి, వాతావరణ మార్పులను ఎదుర్కొనే క్లైమేట్ స్మార్ట్, మార్కెట్ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించనుంది. ఆర్య.ఏజీ.. సాంకేతిక పరిష్కారాల ద్వారా చిన్న రైతులు వాతావరణ మార్పుల అనిశ్చితులను ఎదుర్కొనేలా చేయడం, పంట కోత అనంతరం ఫార్మ్ గేట్ వద్ద మొత్తం వ్యవసాయ సరఫరా గొలుసులో నష్టాలను తగ్గించడం వంటివి చేస్తుంది. దీనిని 2013లో ప్రసన్న రావు, ఆనంద్ చంద్ర, చట్టనాథన్ దేవరాజన్ స్థాపించారు. ప్రస్తుతం ఆర్యా.ఏజీ కార్యకలాపాలు భారతదేశంలోని 60 శాతం జిల్లాలకు విస్తరించి ఉన్నాయి. 12,000 అగ్రి-వేర్‌హౌస్‌ల నెట్‌వర్క్ ద్వారా ఏటా సుమారు 3 బిలియన్ డాలర్ల విలువైన ధాన్యాన్ని సమీకరించి నిల్వ చేస్తోంది. అలాగే, వ్యవసాయ రంగంలోని వివిధ వర్గాలకు 1.5 బిలియన్ డాలర్లకు పైగా రుణాల పంపిణీకి తోడ్పడుతోంది.



**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 6.30 | ₹ 6.32 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
**హైదరాబాద్**

| | |
|---|---|
| ₹ 1,23,950 | ₹ 1,35,220 |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
**హైదరాబాద్**
₹ 2,60,000



# 10 నిమిషాల్లో డెలివరీ దుష్ప్రచారాలు మానండి

### స్పందించిన జొమాటో సీఈఓ

**న్యూఢిల్లీ:**
జీతం, పని పరిస్థితులు, సామాజిక భద్రత లేకపోవడాన్ని నిరసిస్తూ డిసెంబర్ 31న గిగ్ వర్కర్లు సమ్మె నిర్వహించారు. ఆ తరువాత ప్రోత్సాహాలు అందిస్తున్నట్లు ప్రకటనలు వచ్చాయి. ఇప్పుడు 10 నిమిషాల డెలివరీపై జొమాటో సీఈఓ.. దీపిందర్ గోయల్ స్పందించారు. దీనికి సంబంధించిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 10 నిమిషాల డెలివరీ సర్వీస్.. డెలివరీ ఏజెంట్స్ లేదా రైడర్లపై ఒత్తిడి తెస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్న సమయంలో, దీపిందర్ గోయల్ స్పందిస్తూ.. ఇళ్ల చుట్టుపక్కల్లో దుకాణాలు ఎక్కువ కావడం వల్లనే 10 నిమిషాల డెలివరీ అనేది తీసుకొచ్చాము. దీని ఉద్దేశ్యం డెలివరీ ఏజెంట్ వేగంగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాలని కాదని అన్నారు. అంతే కాకుండా డెలివరీ కోసం కస్టమర్లకు ఇచ్చిన టైమర్.. డెలివరీ ఏజెంట్లకు కనిపించదని వెల్లడించారు. బ్లింకిట్‌లో ఆర్డర్ వచ్చిన తరువాత.. దానిని 2.5 నిమిషాల్లో ప్యాక్ చేస్తారు. ఆ తరువాత రైడర్ 8 నిమిషాలకు 2 కిలోమీటర్ల చొప్పున రైడ్ చేసినా.. గంటకు సగటున 15 కిలోమీటర్ల వేగంతో వెళ్లగలడు. ఈ విధానం అర్థం చేసుకోకపోవడం వల్లనే.. దీనిని రిస్క్ అని భావిస్తున్నారు. కాబట్టి దీనిని గిగ్ వర్కర్లు తప్పకుండా అర్థం చేసుకోవాలి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా నమ్మవద్దని గోయల్ పేర్కొన్నారు. ఇక కార్మికుల భద్రత గురించి వివరిస్తూ.. డెలివరీ భాగస్వాములకు వైద్య, జీవిత బీమా ఉందని గోయల్ అన్నారు. ఆలస్యానికి జరిమానాల విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ.. డెలివరీ ఏజెంట్స్.. సమయానికి అందించకపోతే ఏమీ జరగదు. కొన్నిసార్లు అనుకోకుండా ఆలస్యాలు జరుగుతాయని గోయల్ వెల్లడించారు

# 'పుతిన్ ప్యాలెస్'..ఓ మిస్టరీ

**మాస్కో:**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చెందిన ఓ నివాసంపై ఇటీవల ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై మాస్కో చేస్తోన్న ఆరోపణలను కీవ్ ఖండించింది. ఈ పరిణామాలతో పుతిన్ వ్యక్తిగత భద్రత, ఆయన అధికారిక నివాసాలపై చర్చ మొదలైంది. రష్యా అధ్యక్షుడికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నివాసాలు, ప్రైవేటు ఎస్టేట్‌లు ఉన్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. మరి వాటిల్లో ఏయే సౌకర్యాలు, ఎలాంటి భద్రత ఉందో తెలుసా..? ఇది మాస్కోలో ఉన్న రష్యా అధ్యక్షుడి రాజ్యాంగబద్ధ అధికారిక భవనం. ఇక్కడే పుతిన్ వివిధ దేశాధినేతలకు ఆతిథ్యమిస్తారు. అనేక కీలక సమావేశాలకు ఇది వేదికగా ఉంటుంది. అయితే, చాలా అరుదైన సందరాల్లో మాత్రమే పుతిన్ ఇక్కడ ఒక రాత్రి మొత్తం బస చేస్తారని సమాచారం. మాస్కోకు పశ్చిమాన ఉన్న ఒడింత్సోవ్‌స్కీ జిల్లాలో ఉందీ భవనం. ఇది శివారు ప్రాంతంలో అధ్యక్షుడికి అధికారికంగా కేటాయించిన నివాసం. పుతిన్ రోజువారీ పాలనా వ్యవహారాలు ఇక్కడినుంచే చూస్తారని అంచనా. అత్యున్నత స్థాయి సమావేశాలు, సీనియర్ అధికారులతో వీడియో కానారేన్స్‌లు వంటివి ఈ నివాసం నుంచే నిర్వహిస్తారట. ఈ సైట్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత, ఎయిర్ సెక్యూరిటీ పెరీమీటర్ వంటివి ఉంటాయి. నోవ్‌గొరోడ్ గ్రామీణ ప్రాంతంలో వల్దాయ్ సరస్సును ఆనుకుని ఉన్న విలాసవంతమైన ప్యాలెస్ ఇది. ఇక్కడ నిరంతరం కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని సమాచారం. దీన్ని 'ఆబ్జెక్ట్ 201' అనే కోడ్ నేమ్‌తో పిలుస్తారు. మొత్తం 250 హెక్టార్లలో విస్తరించి



ఉంటుంది. ఈ ఎస్టేట్ చుట్టూ అధునాతన గగనతల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు శాటిలైట్ చిత్రాలతో వెల్లడైంది. ఇటీవల ఈ నివాసం పైనే ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించినట్లు మాస్కో ఆరోపించింది. మొత్తం 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఆ దేశం ప్రయోగించినట్లు రష్యా విదేశాంగ శాఖ మంత్రి లవ్రోవ్ తెలిపారు. అయితే అన్నింటినీ నిర్వీర్యం చేశామని, ఇంటికి ఎటువంటి నష్టం కలగలేదని ఆయన వెల్లడించారు. ఇందులో మొత్తం 80 భవనాలు ఉన్నాయి. ప్రధానమైన నాలుగంతస్తుల ప్యాలెస్‌ను 3,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. ఇందులో మినీ కాసినో, వీఐపీ రెస్టరంట్, సినిమా రూమ్, గోల్‌ేఏరియా తదితర సదుపాయాలు ఉంటాయి.

**బోచరోవ్ రుచేయ్..**

సోచిలోని క్రాస్‌నోడార్ క్రాయ్‌లో ఉండే ఈ నివాసాన్ని అధ్యక్షుడి వేసవి విడిదిగా పేర్కొంటారు. సాధారణంగా పుతిన్ ఇక్కడికి విశ్రాంతి తీసుకునేందుకు వస్తారని సమాచారం. అయితే, గత కొంతకాలంగా ఈ నివాసానికి డ్రోన్ ముప్పు ఉన్నట్లు నిఘా వర్గాల అంచనాలతో అధ్యక్షుడు ఇక్కడికి రావడం తగ్గించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

**ఈ నివాసాలు ఎప్పటికీ రహస్యమే..**

పైన చెప్పినవన్నీ అధికారిక నివాసాలే. అయితే, పుతిన్‌కు కొన్ని రహస్య ప్రాంతాల్లోనూ అనధికారిక భవనాలు ఉన్నట్లు సమాచారం. అందులో ఒకటి గెలెండ్‌జిక్‌లోని 'పుతిన్ ప్యాలెస్'. దీని గురించి 2021లో తొలిసారి బయటికొచ్చింది. నల్ల సముద్రతీరంలో ఉండే ఈ విశాల ప్రాంగణం చుట్టూ భారీ భద్రత ఉంటుందని సమాచారం. దీన్ని పుతిన్ తన వ్యక్తిగత అవసరాలు, షెల్ కంపెనీ నెట్‌వర్క్ కోసం వినియోగిస్తున్నట్లు గతంలో కొన్ని అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. ఈ ప్యాలెస్ నిర్మాణం కోసం ఏకంగా ఒక బిలియన్ డాలర్లను ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. రష్యాలో అత్యంత ఖరీదైన ప్రైవేటు నివాసాల్లో ఇదొకటని దర్యాప్తు సంస్థలు తెలిపాయి. అయితే, ఇది పుతిన్ నివాసం కాదని క్రెమ్లిన్ పలుమార్లు వెల్లడించినప్పటికీ.. దీని చుట్టూ ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ భద్రత ఉన్నట్లు పేర్కొన్నాయి. దీన్ని నో-ఫ్లై జోన్‌గానూ రష్యా ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం.

# మళ్లీ కనిపించిన కిమ్ కుమార్తె

**ప్యాంగ్యాంగ్(జనంసాక్షి):**
ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కుమార్తె కిమ్-జు-యే మళ్లీ బహిరంగంగా కనిపించింది. తల్లిదండ్రులతో కలిసి దేశ మాజీ నేతల స్మారక ప్రదేశం 'కుమ్‌సుసన్' స్మారకాన్ని ఆమె సందర్శించింది. గత మూడేళ్ల నుంచి తండ్రి కిమ్‌జోంగ్ ఉన్‌తో పాటు జు-యే పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటోంది. కిమ్ తన కుమార్తెను అధికారిక పర్యటనలకు తీసుకువెళ్తుండడంతో.. భవిష్యత్తులో అధికారిక పగ్గాలు ఆమెకే అందించనున్నట్లు సంకేతాలను పంపుతున్నారని దక్షిణ కొరియా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయాన్ని కిమ్ త్వరలో ప్రకటించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేశ మాజీ నాయకులకు నివాళులు అర్పించిన ఈ కార్యక్రమానికి కిమ్‌తో పాటు అతని భార్య రి సోల్ జు, కుమార్తె కిమ్-జు-యే, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. గతేడాది కిమ్ చైనాకు అధికారిక పర్యటనకు వెళ్లిన సమయంలోనూ కిమ్-జు-యే ఆయనతో ఉంది.

**వారసత్వ సంకేతాలు..**

మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తె కిమ్-జు-



యేను ప్రపంచానికి పరిచయం చేశారు. 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందరరేగా ప్యాంగ్యాంగ్‌లో మరోసారి కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇవన్నీ ఆమె కిమ్ వారసురాలన్న వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్-జు-యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. కిమ్ కూడా వంశపారంపర్యంగానే అధికారానికి వచ్చారు. తండ్రి కిమ్ జోంగ్-2 2011లో మరణానంతరం ఈయన పగ్గాలు చేపట్టారు.

# నీరే కాదు.. విషాన్నీ పంపిణీ చేస్తోంది

**- ఇండౌర్‌లో మరణాల నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రాహుల్ మండిపాటు**

**- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని ఆవేదన**

పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు అని అన్నారు. ఈ హక్కును కాలరాసిన భాజపా ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. దుష్పరిపాలనకు మధ్యప్రదేశ్ కేంద్రంగా మారిందని విమర్శించారు. మొన్నటి వరకు దగ్గు మందు కారణంగా, ఆ తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పుడు కలుషిత నీరు కారణంగా మృతి చెందుతున్నారన్నారు. ఇలా ఎప్పుడు పేదలు మరణించినా.. మోదీజీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శించారు. ఇక, ఓ మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తాజాగా తెలిపారు. ఈ కలుషిత నీరు తాగి ఇప్పటివరకు 10 మంది మృతి చెందారని ఇండౌర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు.




# జోరుగా జీఎస్‌టీ వసూళ్లు

**డిసెంబర్‌లో 6 శాతం అధికం • రూ.1.74 లక్షల కోట్లు**

**న్యూఢిల్లీ:** నిత్యావసరాలపై వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) 2025 డిసెంబర్ నెలకు రూ.1.74 లక్షల కోట్లు వసూలైంది. 2024 డిసెంబర్‌లో ఆదాయం రూ.1.64 లక్షల కోట్లు కంటే 6 శాతం పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్ 22 నుంచి 375 వస్తువులపై జీఎస్‌టీ రేటు తగ్గించడం తెలిసిందే. 12, 28 శాతం శ్లాబులు ఎత్తివేయడం ఫలితంగా వాటి రేట్లు దిగొచ్చాయి. అయినప్పటికీ జీఎస్‌టీ ఆదాయం మెరుగ్గా నమోదవుతుండడం గమనార్హం. దేశీ ఉత్పత్తులపై ఆదాయం 1.2 శాతం పెరిగి రూ.1.22 లక్షల కోట్లుగా ఉంటే, దిగుమతి అయిన వస్తువులపై జీఎస్‌టీ రూపంలో ఆదాయం 19.7 శాతం పెరిగి రూ.51,977 కోట్లకు చేరింది. రిఫండ్‌లు సైతం 31 శాతం పెరిగి రూ.28,890 కోట్లుగా ఉన్నాయి. డిసెంబర్ నెలకు నికర జీఎస్‌టీ ఆదాయం రూ.1.45 లక్షల కోట్లుగా నమోదైంది. 2024 డిసెంబర్ నెలకంటే 2.2 శాతం పెరిగింది. సెస్సు రూపంలో ఆదాయం రూ.4,238 కోట్లకు పరిమితమైంది. 2024 డిసెంబర్‌లో రూ.12,003 కోట్ల సెస్సు వసూలు కావడం గమనించొచ్చు. సెప్టెంబర్ 22 నుంచి సెస్సు అన్నది కేవలం పొగాకు, వాటి ఉత్పత్తులకే పరిమితం చేయగా, లగ్జరీ వస్తువులపై తొలగించడం తెలిసిందే.

# సిద్ధార్థ భయ్యా ఇక లేరు

### ప్రముఖుల దిగ్భ్రాంతి



**ముంబై:** ప్రముఖ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఫండ్ మేనేజర్ సిద్ధార్థ భయ్యాగుండెపోటుతో కన్నుమూవారు. అక్విటాస్ మేనేజింగ్ డైరెక్టర్ , చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సిద్ధార్థ్ (47) అస్తమయం వార్తను ఎక్విటాస్ ధ ్రువీకరించింది, డిసెంబర్ 31న న్యూజిలాండ్‌లో కుటుంబ సెలవుల్లో ఉండగా భయ్యా మరణించారని పేర్కొంది. దిగ్భ్రాంతికరం నమ్మశక్యంగా లేదు. ఒక లెజెండ్‌ను కోల్పోయామంటూ ఇండస్ట్రీ ప్రముఖులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. సిద్ధార్థ భయ్యా అకాల మరణంపై పెట్టుబడిదారులు సంతాపం వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిభావంతుడైన సిద్ధార్థ చాలా చిన్న వయసులోనే వెళ్లి పోయారంటూ విచారం వ్యక్తం చేశారు. అని అభివరి?ంచారు. హీలియోస్ క్యాపిటల్‌కు చెందిన సమీర్ అరోరా ఎక్విటాస్ సిద్ధార్థ భయ్యా మరణం చాలా బాధాకరమన్నారు. కేవలం 47 ఏళ్ల వయసులోనే సిద్ధార్థ భయ్యా వార్త వినడం చాలా బాధగా ఉందని ఫిన్‌ఫ్లూయెన్సర్ అలోక్ జైన్ కూడా మరణానికి సంతాపం వ్యక్తం చేశారు. జీవితం క్షణ భంగురం.. ఎపుడైనా ముగిసిపోవచ్చు అనడానికి ఆయన మరణమే నిదర్శన్నారు. ఫిన్‌ఫ్లూయెన్సర్ రాజర్షి షోమ్ సూరజ్ బాలక ృష?న్, ట్వీట్ చేసారు. పరిశ్రమలో తాను గౌరవించే వారిలో సిద్ధార్థ భయ్యా ఒకరు. ఆయన మరణం షాక్‌కు గురి చేసిందంటూ వివేక్ జోషి సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలిపారు. కాగా 2012లో అక్విటాస్‌లో చేరడానికి ముందు, భయ్యా 2011 వరకు నిప్పాన్ ఇండియా మ్యూచువల్ ఫండ్ %ూమీ% విభాగంలో పనిచేశారు. అతి పిన్న వయస్కుడైన ఫండ్ మేనేజర్లలో ఒకరిగా ఖ్యాతి గడించారు.

# మేవత్ గ్యాంగ్ ముఠా కోసం పోలీసుల వేట

### నిజామాబాద్ పోలీసులకు సహకరించని హర్యానా పోలీసులు




**నిజామాబాద్ బ్యూరో, జనవరి 2 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించిన ఏటీఎం దొంగల కోసం వేట కొనసా గుతుంది. ఈ రెండు ఏటీఎంలలో చోరీ కీ పాల్పడింది హర్యానాలోని మేవత్ గ్యాంగ్ ముఠా గా గుర్తించి వారిని పట్టుకునేందుకు పోలీసులకు తిప్పలు తప్పడం లేదు. హర్యానా పోలీసులు నిజామాబాద్ పోలీసులకు దొంగల ముఠాను పట్టుకునేందుకు ఏలాంటి సహకారం అందిం చడం లేదని తెలుస్తోంది. మొత్తం ఐదు బృందాల ద్వారా ఏటీఎం దొంగల కోసం గాలింపు చేపట్టా రు. చోరీ జరిగిన వెంటనే హర్యానా ముఠాగా గుర్తించిన పోలీసులు వారిని రాష్ట్రం దాటకుండా పట్టుకునేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమ య్యాయి. దీంతో దొంగలను పట్టుకునేం దుకు ఏర్పడిన ప్రత్యేక బృందాలు గత నాలుగు రోజు లుగా ఢిల్లీ, హర్యానాలలో మకాం వేసి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. అయితే కరడు కట్టిన ఈ దొంగల ముఠా పోలీసులకు పట్టుబడ కుండా స్థానికులతో పాటు అక్కడి పోలీ సుల సైతం సహకరించకపోవడంతో దొంగల ముఠా చిక్కడం కష్టమేనన్న ప్రచారం జరుగు తుంది. గత వారం రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్య నగర్ ప్రాంతంలో గల డి సి బి ఏటీఎంలో 27 లక్షలు, ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్ లో గల ఎస్బిఐ బ్యాంక్ ఏటీఎంలో నాలుగు లక్షల వరకు చోరీ చేసిన విషయం తెలిసిందే. ఈ చోరీ ని సవాల్ గా తీసుకున్న పోలీస్ శాఖ దొంగల కోసం వేట ప్రారంభించారు. , ఈ దొంగల ముఠా ను పట్టుకు నేం దుకు మాత్రం ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొ ంటున్నారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు ఏర్పడిన ఐదు బృందాలు అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. దీంతో జిల్లా ఉన్నతా ధికారులు హర్యానా పోలీస్ పెద్దలతో మాట్లాడి నట్లు తెలుస్తోంది. దొంగలముఠాను పట్టుకు నేం దుకు సహకారం అందించాలని కోరినట్లు తెలిసి ంది. అయితే జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది ప్రశ్నార్థ కంగా మారింది. హర్యానాకు వెళ్లిన ప్రత్యేక బృ ందాలు దొంగలను పట్టుకొని వస్తారా లేదా వట్టి చేతులతో వస్తారన్నది ప్రస్తుతం పోలీస్ శాఖలో చర్చనీ యాంశంగా మారింది. నిజామా బాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాత్రం తొంద ర్లోనే దొంగలను పట్టుకుంటామని ఇవ్వడం అక్క డి పోలీసు ఉన్నతాధికారులు సహక రిస్తు న్నా రన్న నమ్మకం ఏర్పడింది. దీంతో ప్రత్యేక బృందా లు దొంగలతోనే వస్తారన్న భరోసా ఏర్పడింది.

# అల్ఫోర్స్ టైనిటాట్స్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి



**కరీంనగర్, జనవరి 02 (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - తమిళ నాడులో చాలా వైభవంగా జరుపుకుంటారని లోగిళ్ళను కొత్త అల్లుళ్ల ఓతో, బంధుమిత్రులతో, కళకళలాడుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో పండుగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలు మహోత్స వానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ మహా విష్ణుమూర్తికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంక్రాం తి పండుగకు ప్రత్యేకత ఉన్నదని, శ్రీమహా విష్ణువు అత్యంత ప్రీతికరమైన పండుగ అని ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం ఉట్టిపడేలా కనబడుతుం దని చెప్పారు. ఈ పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ము గ్గులు, ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు, హరిదా సు కీర్తనలు, బసవన్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమతో నిర్వహించు కుం టానని, కొత్త ధాన్యాలతో వంటలు చేస్తారని చెడు పై మంచి గెలుపుకు ఈ పండుగ ప్రతికని గుర్తు చేశారు గంగిరెద్దుల తో విన్యాసాలు చేయించడం, పాటలు పాడించడం ఈ పండగ ప్రత్యేకత అని వారు చెప్పారు. కుటుంబ సభ్యులందరం పల్లెలకు వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడంతో పాటు చాలా వృక్షాయంగా నిర్వహించు కుంటానని చెప్పారు. ఈ పండుగ ప్రకృతికి, పంటలకు, కుటుంబ సంబంధాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని వారు చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పలు నమూనాలు సంక్రాంతి వైభవాన్ని తెలియపరిచాయి. ప్రత్యేకంగా డూ డూ బసవన్న చేసినటువంటి చేష్టలు అబ్బురపరి చాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సంప్రదాయ దుస్తులలో విచ్చేసి పండగ వైభవాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థి ప్రతిభ

### అంతర్జాతీయ స్థాయి రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో



**కరీంనగర్, జనవరి 02 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గ్రాండ్ ఫినాలేకు ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో చదువు.. ఆలోచించు.. స్పందించు.. అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ రీడ్ ఇండియా పోటీలలో పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొని తన అద్భుత ప్రదర్శనతో మొదటి రెండు రౌండ్లను ఎదుర్కొని విజయవంతంగా గ్రాండ్ ఫినాలేకు ఎంపిక కావడం పారమి త పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరచిన రాచమల్ల ఆధ్యను పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి. యు.ఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్, సమన్వయ కర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.

# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన వొడితల ప్రణవ్




**హుజురాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లను శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. 2026 నూతన సంవత్సరనీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్‌లకు ప్రణవ్ శుభాకాంక్షలు తెలిపారు. వొడితల ప్రణవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడి హుజు రాబాద్ నియోజకవర్గ పరిస్థితులపై ఆరా తీశారు. నియోజ కవర్గం అభివృద్ధి, సంక్షేమానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రణవ్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

### గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు..

# డబుల్ రోడ్డు నిర్మాణం అక్టోబర్ కల్లా పూర్తి

- పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులు
- అసెంబ్లీలో రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 02(జనంసాక్షి):** వచ్చే అక్టోబర్ మాసాంతం వరకల్లా గుండ్లపల్లి నుండి పొత్తూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అడిగిన అను బంధ ప్రశ్నకు మంత్రి వెంకటరెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరిక మేరకు గుండ్లపల్లి - పొత్తూర్ డబుల్ రోడ్ నిర్మాణానికి 71 కోట్ల రూపా యలు మంజూరు చేశామని మంత్రి చెప్పారు. కొండాపూర్, జంగాల పల్లి, చాకలివారిపల్లి, చొక్కా రావుపల్లి, మాదాపూర్, గన్నేరువరం మీదుగా పొత్తూర్ వరకు 21 కిలోమీటర్ల పొడవున ఉన్న సింగిల్ రోడ్ ను డబుల్ లైన్ రోడ్డుగా మార్చి స్టేట్ హైవేతో అనుసం ధిస్తున్నామన్నారు. గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టామని మంత్రి వివరిం చారు. ఈ రహదారి రాజీవ్ రహదారి వద్ద ప్రారం భమై 8 గ్రామాల మీదుగా ఒక వైపు కరీంనగర్ జిల్లా కేంద్రానికి, మరో వైపు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుసంధానమై ఉంద న్నారు. ఈ పనిని 24 నెలల్లో పూర్తి చేయాలని ఎంఎస్ రియల్ కన్ స్ట్రక్షన్స్ తో ఒప్పందం చేసుకున్నామ ని, సదరు కాంట్రాక్టర్ ఇప్పటి వరకు 3.5 కిలోమీటర్ల పొడవున పని పూర్తి చేశారని, అలాగే కిలో మీటర్ పొడవున కాంక్రీట్ రహదారి పనులు జరిగాయని, జరిగిన పనుల విలువ రూ 10.50 కోట్ల మేరకు ఉంటుందని, మిగితా పనులు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి చెప్పారు. డబుల్ రోడ్ నిర్మాణంలో జాప్యం గురించి తన దృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో సమీక్షించి 2026 అక్టోబ ర్ నాటికి పూర్తి చేయమని ఆదేశించినట్టు చెప్పా రు. కాంట్రాక్టర్ కమాలుద్దీన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, అతనికి చెల్లించాల్సిన పెండి ంగ్ బిల్లులు కూడా వెంటనే ఇప్పిస్తానని మంత్రి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కవ్వంపల్లికి హామీ ఇచ్చారని వారు తెలిపారు.



# పెండింగులో ఉన్న టాయిలెట్లను త్వరగా పూర్తి చేయాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ దశల్లో పెండింగ్ లో ఉన్న టాయిలెట్లను త్వరగా పూర్తి చేయాలని పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై సమీక్ష సమా వేశం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. పాఠశాలల టాయిలెట్ల నిర్మాణంపై శుక్రవారం డీఈఓ, సీపీఓ, డీఆర్డీఓ, ఏపీడీ, ఈఈ పీఆర్ కామారెడ్డి బాన్సువాడ అధికారులతో సమావేశం నిర్వహించి,పెండింగ్‌లో ఉన్న పాఠశాలల టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన జాబితా పై ఆరా తీశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల పురోగతి వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న టాయిలెట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ నివేదిక సమర్పించాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విద్యా ర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిం చాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే ప్రారం భించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి,పాఠశాలల్లో పరిశు భ్రత, ఆరోగ్య పరిరక్షణకు మరుగు దొడ్ల నిర్మాణం అత్యంత కీలకమని, ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణ పనుల పురోగతిపై ప్రతిరోజూ సంబంధిత సమగ్ర నివేదిక ను సమర్పిం చాలని ఆదేశించారు.పెండింగ్ పనులు, పూర్తైన పనులు, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార చర్యలను నివేదికలో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు..

# 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం

### బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు సాగర్

**మంథని, (జనంసాక్షి) :** ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి గద్దెక్కిన కాంగ్రెస్ పాలకులు.. ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యలన అమలు చేయడంలో విఫలం అయ్యారని బిఆర్ఎస్ ఎన్నారై నాయకుడు సాగర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రజలను పక్కదారి పట్టించడం కోసమే కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి పుట్ట మధుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పుట్ట మధు ఆరు గ్యారంటీ లు ఎప్పుడు ఆమలుచేస్తారు అని మంథని ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు కాంగ్రెస్ నాయకులు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరోగ్యలన అమలు చేయడంలో విఫలం అయ్యారని బిఆర్ ఎస్ ఎన్నారై నాయకుడు సాగర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. పుట్ట మధుపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, జనవరి02,(జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను నిర్మల్ నియో జకవర్గ ఇన్చార్జి, మాజీ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూ ర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భం గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచా యతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడంపై శ్రీహరి రావుని సీఎం అభినందిం చారు. మున్సి పల్ ఎన్నికల్లోను విజయ దుందుభీ మోగించాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుడు నిర్మించుకుం టున్న ఇంటిని పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని గమనించిన కలెక్టర్, లబ్ధిదారుడితో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివ రకు ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, తీసుకున్న రుణ వివరాలు, దశల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధుల కేటాయింపు పరిస్థితి, గతంలో నివసించిన ప్రాంతం, ప్రస్తుతం చేస్తున్న పని తదితర అంశాలపై లబ్ధిదారుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియో గం చేసుకుని, నాణ్యతతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం గిద్ద గ్రామంలో డ్రైనేజీ కాలువలు, రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు చేపడుతున్న చర్యలను ఆయన గమనించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే పిచ్చి మొక్కలు, చెత్తను పూర్తిగా తొలగించాలని, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా నిరంతరం శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా మొక్కల తొలగింపుతో పాటు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓ వీణ, తహ సిల్దార్ ఉమలత, డిపిఓ, డి ఎం, సంబంధిత అధికారులు ఉన్నారు.ద

# పెద్ద చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టాలని ఇంచార్జి మంత్రికి వినతి



**నిర్మల్ బ్యూరో, జనవరి02,(జనంసాక్షి):** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పెద్ద చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. చెరువు కట్ట తెగిపోవడం వలన పంట పొలాలు దెబ్బతిన్నాయని, మత్స్యకారులు ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. పంట పొలాల్లోకి వెళ్లే రహదారులు సైతం దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పెద్ద చెరువుపై ఆధారపడి సుమారు 150 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేసుకుంటున్నారని, రబీ సీజన్ ప్రారంభమైందని చెరువులో నీరు లేక పంటలు ఎలా సాగు చేయాలో రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే స్పందించి చెరువు కట్ట మరమ్మతులు చేపట్టాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నిర్మల్, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ ఆది, ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉన్నారు.

# జాగ్రత్తలు తీసుకోండి లేదంటే మీ సంపద మాదే





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనంసాక్షి):** సంక్రాంతికి వస్తున్నాం జాగ్రత్తలు తీసుకో లేదంటే మీ సంపద మాదె అని ఎదురుచూస్తున్న దొంగలు పండుగ మనకు ఆనందం ఇస్తుంది నిర్లక్ష్యం జీవితానికి గాయం చేస్తుంది. సంక్రాంతికి ఊరు పిలుస్తుం దని, బంధువుల కలయిక మధ్య రెండు రోజులే కదా అని ఇంటికి తాళం వేసి వెళ్తాం. కానీ అదే విషయం దొంగలకు పెద్ద ప్రకటనగా మారుతుంది అనే విషయం గుర్తించుతాం తాళం బయటకి అగుపించేలా ఉండడం, ఇంటి ముందు లైట్లు లేకపోవడం, పత్రికలు పేరుకుపోవడం వంటి చిన్నచిన్న సంకేతాలు దొంగలను ఆహ్వాని స్తాయి. మనకు అవి సాధారణ విషయాలుగా కనిపించినా, దొంగలకు మాత్రం అవే అవకాశాల సూచికలు. ఈ నిర్లక్ష్యమే వారి ధైర్యానికి బలం అవును జాగ్రత్తలు తీసుకోలేని ఆ ఒకటి రెండు రోజులే మన జీవిత కష్టార్జితాన్ని మాయం చేస్తాయి. పండుగ ముగించి తిరిగి ఇంటికి వచ్చాక జరిగిన నష్టం చూసి తట్టుకోలేక పోతాం. అప్పుడు అర్థమవుతుంది ముందు జాగ్రత్తలు లేకపోతే ఆనందం ఆవేదనగా మారుతుందని.అందుకే ఈ సంక్రాంతికి పోలీసు వారు తెలిపే జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకుందాం. బలమైన మరియు బయటకు అగుపడకుండా ఉండే తాళం వేయడం . ఇంటి ముందు పక్కల లైట్లు వెలిగేలా చూసుకో వడం. విలువైన మరియు బంగారు వస్తువులు మీ వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకులో దాచుకోవడం. పక్కింటి వారికి పోలీసు స్టేషన్ నందు సమాచారం ఇవ్వడం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని ఇవ్వడం అన్ని జాగ్రత్తలు పాటిద్దాం కష్టార్జితాన్ని కాపాడుకుందాం.

ఈ సంక్రాంతి మనకు పండుగ మాత్రమే కాదు మన బాధ్యతలను మరింత గుర్తుచేస్తాయిఇంటికి తాళం వేసేటప్పుడు తీసుకున్న జాగ్రత్తలు ఏళ్ల తరబడి సంపాదించిన సంపదను కాపాడుతుంది. కావున ప్రజలందరూ జాగ్రత్తలు పాటించ వలసింది గా జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ఐపిఎస్ తెలిపారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 2 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.ఈ సందర్భం గా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో బోర్డుపై గణిత శాస్త్ర లెక్కలు వ్రాయించి, వారి విద్యా స్థాయిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నీ అభినందించారు.విద్యార్థులు చదు వుపై మరింత శ్రద్ధ చూపాలని, ఉపాధ్యా యులు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, బోధనా ప్రక్రియను గమనించారు. బోర్డుపై ప్రశ్నలు వ్రాయించి విద్యార్థులతో సమాధానాలు చెప్పిస్తూ వారి అవగాహన స్థాయిని అంచనా వేశారు. విద్యా ర్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంగా పెట్టుకుని చదవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి లోపాలను గుర్తించి తగిన మార్గనిర్దేశం చేయా లని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికి తీసే విధంగా బోధన సాగించాలని, పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు.అలాగే స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఆర్డిఓ వీణ, డీఈవో రాజు, తహసిల్దార్ ఉమలత, ఎంఈఓ, తదితరులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్ పలాయనవాదం

**చర్చకు భయపడే అసెంబ్లీ సమావేశాల బహిష్కరణ**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా ఇతర నీటి పారుదల ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలు, సాంకేతిక లోపాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే బీఆర్‌ఎస్ నాయకులు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మెఘారెడ్డి, మధుసూదన్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై శాసనసభలో చర్చిద్దాం, సభకు రండి అని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినా, బీఆర్‌ఎస్ నేతలు పారిపోవడం వారి పలాయనవాదానికి నిదర్శనం. మైక్ ఇవ్వడం లేదని హరీష్ రావు, ఇతర బీఆర్‌ఎస్ నాయకులు స్పీకర్‌పై నెపం మోపడం హాస్యాస్పదం. సభలో చర్చలో పాల్గొంటే కదా మైక్ ఇచ్చేది? సభకే రాకుండా గొంతు నొక్కుతున్నారని చెప్పడం విడ్డూరంగా ఉంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో జరిగిన భారీ తప్పిదాలు, నిధుల మళ్లింపు, కృష్ణా నదీ జలాల కేటాయింపులో తెలంగాణకు జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పుకోలేకనే బీఆర్‌ఎస్ ఈ 'బహిష్కరణ డ్రామా' ఆడుతోంది. ప్రాజెక్టుల పేరుతో జరిగిన ధన దోపిడీని ప్రజలకు వివరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, చర్చ నుంచి తప్పించుకోవడానికి బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది. బీఆర్‌ఎస్ హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఎలా కాలరాశారో ఒకసారి గుర్తు చేసుకోవాలి. 2018లో గవర్నర్ ప్రసంగం సమయంలో నిరసన తెలిపారనే సాకుతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల సభ్యత్వాన్ని అన్యాయంగా రద్దు చేశారు. జానారెడ్డి సహా 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బడ్జెట్ సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన చరిత్ర బీఆర్‌ఎస్‌ది. అలాంటి వారు నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా, ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారు. పనులు పూర్తి కాకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని గొప్పలు చెప్పుకున్నారు. భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి, డిండి, గట్టు వంటి ఏ ఒక్క ప్రాజెక్టును వారు పూర్తి చేయలేదు. మరోసారి సెంటిమెంట్‌ను రగిల్చి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్‌ఎస్ చూస్తోంది. కానీ ప్రజలు అమాయకులు కారు. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, సర్పంచ్ ఎన్నికల్లోనూ వారిని తిరస్కరించారు. మీరు సభను బహిష్కరిస్తే.. ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా బహిష్కరిస్తారని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ నేతలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వెంటనే సభకు వచ్చి ప్రాజెక్టులపై చర్చలో పాల్గొనాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రైతు కమిషన్ బృందం

- కమిషన్ పనితీరును మెచ్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- కేరళ, హర్యానా పర్యటనలపై సీఎం కు వివరించిన కమిషన్ చైర్మన్, సభ్యులు
- సీఎం రేవంత్ కు కమిషన్ న్యూ ఇయర్ విషెస్
- కోదండరెడ్డికి బర్త్ డే విషెష్ తెలిపిన సీఎం రేవంత్



**ఇబ్రహీంపట్నం, జనవరి 2 (జనంసాక్షి):** అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి ఛాంబర్ లో రైతు కమిషన్ బృందం కలిసింది. రైతు కమిషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి చేపట్టిన కార్యక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఊహించిన దానికంటే ఎక్కువగా కమిషన్ చైర్మన్, సభ్యులు పనిచేస్తున్నారని కితాబిచ్చారు. రైతుల్లో మరింత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.. రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పంట మార్పిడి విధానం, సేంద్రియ వ్యవసాయం చేసేలా కమిషన్ రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆ బాధ్యతను కూడా కమిషన్ తీసుకొని పర్యటనలు చేపట్టాలన్నారు. అవసరం ఐతే కమిషన్కు అదనపు నిధులు కూడా కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో తృణధాన్యాలు, పప్పుదినుసుల సాగు తగ్గుతోందని దాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే సాంప్రదాయ పంటల విషయంలో కూడా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. వరి కి ఇస్తున్నట్లుగానే అవసరమైతే ఇతర పంటల వైపు వెళ్లే రైతులకు కూడా ప్రోత్సహకాలు ఇవ్వడంపై కూడా ఆలోచన చేస్తామన్నారు. ఇక కమిషన్ ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పర్యటనలు, కేరళ, హర్యానా టూర్ లపై సీఎం కు వివరించారు. ఉద్యానవన పంటల సాగు, కౌలు రైతు విధానంలో కేరళ పాలసీ బాగుందని దానిపై కమిషన్ ఓ నివేదిక సిద్ధం చేస్తున్నట్లు సీఎంకు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి కమిషన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఐతే ఈ రోజు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి బర్త్ డే విషయం తెలియగానే.. సీఎం రేవంత్ రెడ్డి .. కోదండరెడ్డికి బర్త్ డే విషెస్ చెప్పారు. సీఎంను కలిసిన వారిలో చైర్మన్ కోదండరెడ్డి తోపాటు కేవీఎన్ రెడ్డి, గడుగు గంగాధర్, కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ వున్నారు.

# నిర్లక్ష్యంగా రోడ్డు వెడల్పు నిర్మాణపు పనులు

- ఆదమరచి వాహనం నడిపినా అంతే సంగతులు
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం



**యాలాల జనవరి 2 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా యలాల మండలం లక్ష్మీనారాయణ పూర్ ప్రాంతం నుండి బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు అలసత్వ ధోరణికి అద్దం పడుతూ నిర్లక్ష్యంతో నత్తనడకన కొనసాగుతున్నాయి. మొదటి దశ రోడ్డు వెడల్పు నిర్మాణంలో భాగంగా లక్ష్మీనారాయణ పూర్ నుండి బషీరాబాద్ వరకు అనుభవలేమి గుత్తేదారులకు పని అప్పగించడంతో రోడ్డు పనులు సరైన విధానంలో కొనసాగక చివరకు ఆ గుత్తేదారు పనిలో నుండి నిష్క్రమించి ఎక్కడి పనులను అక్కడనే వదిలేయడంతో సైడ్ డ్రైన్ల కొరకు త్రవ్విన గుంతల వల్ల కొన్ని గ్రామాలలో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా పట్టించుకునే వారే లేకుండాపోయారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా రెండవ దశ నిర్మాణంలో భాగంగా బషీరాబాద్ నుండి మైల్వార్ వరకు గల నిర్మాణం పనులను మరియొక గుత్తేదారుకు అప్పగించగా ఈ మధ్యనే అక్కడ పనులు ప్రారంభించినారు. అయితే రోడ్డు వెడల్పు లో భాగంగా ఎక్మాయి పరిసర ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన రెండు న్నర అడుగుల మేర మట్టి తవ్వకాలు జరిపి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేరు. దీనివల్ల రోడ్డు ఇరుకుగా ఏర్పడి ఎదురెదురుగా వస్తున్న వాహనాదారులు పగలు,రాత్రి వేళలో ఆదమర్చి వాహన ములు నడిపినా ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. ప్రైవేటు గుత్తేదారులు ప్రజల ప్రాణాలు లెక్కచేయకుండా వారి ఇష్టారితిన రోడ్డు నిర్మాణపు పనులు కొనసాగించడానికి ప్రభుత్వ యంత్రాంగము యొక్క నిఘా వైఫల్యమే కారణమని అదేకి లబ్ధి చేకూరుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# "కాలాపాని" జైలును సందర్శించిన బండి సంజయ్

**అండమాన్, నికోబార్ దీవుల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన**

**అండమాన్, జనవరి 2 (జనంసాక్షి) :** మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం అండమాన్ నికోబార్ దీవులకు వెళ్లిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిరోజు చారిత్రక "కాలాపానీ" జైలును సందర్శించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం ఈ జైలు. వినాయక్ దామోదర్ సావర్కర్ (వీర సావర్కర్) ను ఏళ్ల తరబడి నిర్బంధించిన జైలు ఇదే కావడం గమనార్హం. అండమాన్ లోని ఈ సెల్యూలర్ జైలును స్వాతంత్ర్యం అనంతరం నేషనల్ మెమోరియల్ గా గుర్తించి ఈ జైలులో కారాగారం అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుల వివరాలను పొందుపర్చారు. ఇంతటి చారిత్రక నేపథ్యమున్న ఈ అండమాన్ జైలును బండి సంజయ్ కుమార్ సందర్శించడంతోపాటు వీరసావర్కర్ నిర్బంధించబడిన సెల్ ను పరిశీలించారు. దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆయన అందించిన అపూర్వ త్యాగాలు, సేవలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేంద్ర మంత్రి గౌరవార్థం ఈ సెల్యులర్ జైల్లో సాయంత్రం నిర్వహించిన లైట్ అండ్ సౌండ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ షోలో భారత స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటాలను, ముఖ్యంగా వీర సావర్కర్ జీ జీవితం, త్యాగాలను కళ్లకు కట్టినట్లు చూపించడం విశేషం. అంతకుముందు బండి సంజయ్ సుభాష్ చంద్ర బోస్ ద్వీప్‌ను (మునుపటి రాస్ ఐలాండ్) సందర్శించారు. అక్కడ దీవి చుట్టూ పర్యటిస్తూ వలస



పాలన కాలానికి చెందిన చారిత్రక అవశేషాలు, శిథిలాలను పరిశీలించారు. దీవి గొప్ప చారిత్రక వారసత్వాన్ని వీక్షించారు. అనంతరం భారత స్వాతంత్ర్య ఉద్యమంతో సన్నిహితంగా అనుసంధానమై, స్వాతంత్ర్య సమరయోధులు ఎదుర్కొన్న కష్టాలను ప్రతిబింబించే వైపర్ ఐలాండ్‌ను సందర్శించారు.

# ప్రభుత్వ భూమి 14 ఎకరాలు ఆక్రమన్

**మోమిన్ పేట, జనవరి 02 (జనంసాక్షి) :** మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 42లో గ్రామానికి చెందిన గుట్టమీది రామయ్య 14 ఎకరాల భూమిని ఆక్రమించుకొని గ్రామస్తులకు ఎన్నో ఇబ్బందులు కలిగిస్తున్నాడని ఎన్కేపల్లి గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిని గత కొన్ని సంవత్సరాలుగా కబ్జా చేసుకొని అనుభవిస్తున్నాడని, ప్రస్తుతం ప్రజల అవసరాల కోసం వాడుకుందామంటే అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. వ్యక్తి గుట్టమీద రామయ్య నుండి ప్రభుత్వ భూమిని కాపాడి ఎన్కేపల్లి గ్రామస్తులకు న్యాయం చేసి గ్రామాన్ని



రక్షించాలని కోరారు. గ్రామంలోని రాజకీయాలకతీతంగా కుల మతాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు వినతిపత్రం ఇచ్చినవారిలో ఉన్నారు.

# బస్సు ప్రమాదంపై స్పందించిన కృష్ణ చైతన్య



**ఖమ్మం (జనంసాక్షి):** గణేష్ పాడు వద్ద జరిగిన స్కూల్ బస్సు ప్రమాదంపై స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్, యువ నాయకుడు చింతనిపు కృష్ణ చైతన్య స్పందించారు. తన సొంత గ్రామ పంచాయతీ గణేశ్ పాడు వద్ద స్కూల్ బస్ ప్రమాదం జరగడంతో సమాచారం అందుకున్న చైతన్య వెంటనే స్పందించి ఊర్లోని నాయకులని, ప్రజలను, యువతను అప్రమత్తం చేశారు. వెంటనే గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులని హాస్పిటల్‌కి తరలించేలా చర్యలు తీసుకున్నారు. భగవంతుడి దయ వల్ల పెను ప్రమాదం చిన్నారులు బయట పడ్డారు. భాదిత కుటుం బాలకి భరోసా. దీనిపై స్పందించిన కృష్ణ చైతన్యను పలువురు అభినందిస్తున్నారు.

# ఫుడ్ పాయిజన్‌తో మూడేళ్ల బాలుడు మృతి

**యాచారం, జనవరి 2(జనంసాక్షి):** ఫుడ్ పాయిజన్ తో మూడేళ్ల బాలుడు మృత్యువాత పడ్డ సంఘటన శుక్రవారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తమ్మలోనిగుడలో ప్రుథ్వీచారికి చెందిన పౌల్ట్రీ ఫారంలో గత కొంతకాలంగా జాయ్‌దోర్ అలీ (24), రోమేసా ఖాతమ్ (19) అనే వ్యక్తులు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 1న సాయి రెడ్డిగూడెంలోని మరో పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న జాయ్‌దోర్ బంధువులు అబ్దుల్ మాలిక్ (36), బనేసా ఖాతుమ్ (28), మజుదా ఖాతున్ (12),మాముని (8),ఆరిఫుల్ (3) తమ్మలోనిగూడకు వచ్చారు. మూడేళ్ల మాముని ఆరిఫుల్ చికిత్స పొందుతూ దురదృష్టవశాత్తు మృతి చెందారు. మిగిలిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు చెప్పారు.

# హత్యచేసి అంత్యక్రియలకు రెడీ చేశారు

- ప్రాణం తీసిన 10 గుంటల భూమి
- రెండు గుద్దులు గుద్దిన సచ్చిండు సార్
- పోలీసులకు తెలిపిన నిందితుడు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** 10 గుంటల భూమి ఓ వ్యక్తి ప్రాణం తీసింది. సొంత అన్నదమ్ముల మధ్య నెలకొన్న వివాదం చివరికి అన్నను తమ్ముడు చంపి జైలుకెళ్ళిన దుస్థితి నెలకొంది. రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండలం పీర్జాపూర్ గ్రామానికి చెందిన మిద్దెల వెంకటయ్య తన తమ్ముడైన రాములు దగ్గర 10 గుంటల భూమిని కొనుగోలు చేశాడు. మొత్తం పది గుంటల భూమి విలువ తొమ్మిది లక్షల 70 వేల రూపాయలు అయితే అడ్వాన్సుగా 2 లక్షల60 వేల రూపాయలు చెల్లించారు. అదే భూమిని తమకు తెలియకుండా మరొకరికి అమ్మివేశారని విషయం తెలియడంతో వెంకటయ్య రాములును గ్రామంలో నిలదీయడంతో గ్రామంలో చిన్నపాటి ఘర్షణ మొదలై తమ్ముడు రాములు అన్న వెంకటయ్యపై దాడి చేయడంతో వెంకటయ్య అక్కడికక్కడే ఊపిరాడక మృతి చెందాడు. దీంతో వెంకటయ్య డెడ్ బాడీని అదే స్థలంలో ఉంచకుండా ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా విషయం తెలుసుకున్న చౌదర్ గూడ మండల ఎస్సై విజయ్ తన సిబ్బందితో పీర్జాపూర్ గ్రామానికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడి వెంకటయ్య భార్య నర్సమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి హత్యకు కారకుడైన రాములు, అతడి భార్య అరుణను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సైకిళ్లు







**ఖమ్మం టౌన్( జనంసాక్షి):** ఖమ్మం నగర పరిధిలో గల ఇందిరా నగర్ కాలనీ లోని ఏక్ మీనార్ మసీ దులో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం సైకిళ్లు బహుకరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రతి రోజూ ఐదు పూటల నమాజ్ కు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏక్ మీనార్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో 40 రోజుల పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 8 మంది విద్యార్థులు పోటీపడగా.. అందులో నలుగురు మాత్రమే ఒక్కరోజు కూడా గైర్హాజరు కాకుండా 40 రోజులు మసీదు లో నమాజ్ కు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు సాద్ అమీన్ ఖాన్, మహ్మద్ రయ్యాన్, షేక్ ఆఖిబ్ అహ్మద్, షేక్ అమీర్ బాషా లకు మసీదు కమిటీ ఆధ్వర్యంలో సైకిళ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మీనార్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఇమామ్ ఖతీబ్ హాఫిజ్ అమిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి భేటీ



**హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** నూతన సంవత్సరం - 2026 సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి డీ.జీ.పీ. శివధర్ రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. డీ.జీ.పీ కార్యాలయంలో జరిగిన భేటీలో పరస్పరం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, రానున్న కాలంలోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని చిన్నారెడ్డి అభిలాషించారు.

# ఏప్రిల్‌లో భారత్ స్టీల్ అంతర్జాతీయ సమావేశం






**న్యూఢిల్లీ, జనవరి 02 (జనంసాక్షి) :** భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న అంతర్జాతీయ సమావేశం- కమ్-ఎగ్జిబిషన్ భారత్ స్టీల్, 2026 ఏప్రిల్ 16-17 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. ఒక ప్రధాన ప్రపంచ వేదికగా ఊహించబడిన భారత్ స్టీల్, భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా ఉక్కు రంగం భవిష్యత్తుపై చర్చించడానికి విధాన నిర్ణేతలు, పరిశ్రమ నాయకులు, సాంకేతిక ప్రదాతలు, పెట్టుబడిదారులు, అంతర్జాతీయ వాటాదారులను ఒకచోట చేర్చుతుంది. భారత ప్రభుత్వం, ప్రపంచ ఉక్కు పర్యావరణ వ్యవస్థ మధ్య అర్థవంతమైన నిశ్చితార్థాన్ని సులభతరం చేస్తూ, భారతదేశ ఉక్కు దార్శనికత, విధాన దిశ, పెట్టుబడి సామర్థ్యాన్ని ప్రదర్శించడం ఈ సమావేశం లక్ష్యం. భారత ప్రభుత్వ సీనియర్ నాయకత్వం, కీలక మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రముఖ భారతీయ మరియు అంతర్జాతీయ ఉక్కు మరియు మైనింగ్ కంపెనీల సీఈఓలు, ప్రపంచ సాంకేతిక ఆటగాళ్ళు, ఆర్థిక సంస్థలు, వాణిజ్య సంస్థలు, అంతర్జాతీయ ప్రతినిధుల నుండి ఉన్నత స్థాయి భాగస్వామ్యం ఆశించబడుతుంది. భారత్ స్టీల్ ఉక్కు పరిశ్రమ స్థిరత్వం, ఆవిష్కరణ, దీర్ఘకాలిక వృద్ధిపై దృష్టి సారించిన ముఖ్యమైన విధాన చర్చలు, పరిశ్రమ ప్రకటనలు, వ్యాపార సహకారాలు, జ్ఞాన భాగస్వామ్య సెషన్‌లను చూడనుంది. ఈ కార్యక్రమం స్థాయి, ప్రాముఖ్యత, అంతర్జాతీయ భాగస్వామ్యం దృష్ట్యా, భారత్ స్టీల్ విస్తృత జాతీయ, ప్రపంచ ఆసక్తిని సృష్టిస్తుందని భావిస్తున్నారు. సమగ్రమైన, ప్రభావవంతమైన, బహుళ-ప్లాట్‌ఫారమ్ కవరేజీని నిర్ధారించడానికి ప్రముఖ మీడియా సంస్థలతో భాగస్వామ్యం కావాలని స్టీల్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదిస్తోంది.

# సంక్రాంతికి పండుగకు ఊరు వెళ్లేవారు అప్రమత్తతతో వ్యవహరించండి

**అనుమానితుల కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**శేరిలింగంపల్లి జనవరి 02 (జనంసాక్షి) :** తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో జరుపుకునే అతి పెద్ద పండుగల్లో సంక్రాంతి పండుగ ముందు వరసలో నిలుస్తుందని సైబరాబాద్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం డీసీపీ ఉత్తమ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగకు ఎంతో సంబరంగా ఊర్లకు వెళ్లేవారు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే సంక్రాంతి సంబరాలన్నీ వారి ఇంటి లోగిళ్ళలో అలరారుతాయని వారు తెలిపారు. సొంతూళ్ళకు వెళ్లేముందు పరిసరాలలో అనుమానాస్పదంగా సంచరించే కొత్తవారి కదలికలపై ఆయా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని పోలీసు అధికారులు సూచించారు. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాల ఏర్పాటు ఎంతో శ్రేయస్కరమన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పిల్లలకు, స్కూళ్లకు సెలవులుండటంతో చాలా మంది సహజంగానే తమ తమ ఊళ్ళకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు. పండుగదృష్ట్యా సహజంగానే జరిగే చోరీల నియంత్రణకు అన్నిచర్యలు చేపట్టామని, ప్రజలకు తగిన సమాచారం ఇవ్వడంద్వారా అప్రమత్తం చేస్తున్నామన్నారు. దొంగతనాలకు అవకాశం ఉన్నచోట రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు సైతం పలు జాగ్రత్తలు తీసుకోవాలని డిసిపి సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు నిఘానేత్రంకింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సిసి కెమెరాలను ఆయా ప్రాంతాల్లో అమర్చడం జరిగిందని వివరించారు. ప్రజలు స్వతహాగా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు. ఇంటి దగ్గరగల నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు సమాచారం అందించి ఇంట్లో లేనిసమయంలో ఇంటిని గమనిస్తు ఉండమని చెప్పడం బాగుంటుందన్నారు. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కార్లలో పెట్టడం చేయరాదని, ద్విచక్రవాహనాలను, ఇతర వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేసుకోవడం ఉత్తమం అన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచకూడదని, తమతోపాటే తీసుకెళ్లడం అన్నింటా శ్రేష్టమన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచితే మంచిదన్నారు. ఇళ్ల యజమానులు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, దినపత్రికలు, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలని, వాటిని సాకుగా చూపిస్తూ నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం



ఉందన్నారు. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని, ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని డిసిపి ముత్యంరెడ్డి సూచించారు. ఇంట్లో అమర్చిన కెమెరాలను ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలని, ఎల్లమంద సంచరించే వారి పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని, ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ప్రజలకు సూచించారు.



## విద్యారంగ బలోపేత చర్యలు అభినందనీయం

- **ఉపముఖ్యమంత్రి భట్టికి ఎస్టీఎఫ్ కృతజ్ఞతలు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. పోచయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం విద్యారంగ బలోపేతం కోసం చేపడుతున్న పలు కీలక కార్యక్రమాలకు ఎస్టీఎఫ్ రాష్ట్ర శాఖ అభినందనలు తెలిపింది. ముఖ్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా స్కావెంజర్ల నియామకం, విద్యార్థుల మెస్ చార్జీల పెంపు, ఉపకార వేతనాలను సకాలంలో చెల్లించడం వంటి నిర్ణయాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయని ఎస్టీఎఫ్ నాయకత్వం అభిప్రాయపడింది. అలాగే గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317లోని లోపాలను సరిదిద్దుతూ జీవో నం.190ను జారీ చేసినందుకు ఉప ముఖ్యమంత్రికి ఎస్టీఎఫ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న 317 ఉపాధ్యాయుల డిప్యుటేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరగా, ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.పోచయ్య, ఎస్టీఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, రత్నమాల, మహేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంధంగూడలో 12.17 ఎకరాల భూమికి ఫెన్సింగ్

- **రూ. 1200 కోట్ల విలువైన భూమి కాపాడిన హైడ్రా**



**హైదరాబాద్, జనవరి 02 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ గ్రామంలో 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 43 ఉన్న ఈ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఇదే సర్వే నంబరులో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో ఒక ఎకరాను విద్యుత్ సబ్ స్టేషన్‌కు, మరో 9 ఎకరాలను జీహెచ్ ఎంసీ చెత్తవేయడానికి ప్రభుత్వం గతంలో కేటాయించింది. ఈ కేటాయింపులు ఇలా ఉండగా.. మిగిలిన భూమి క్రమంగా కబ్జా అవుతోందని స్థానికుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫెన్సింగ్ వేసింది. ఇప్పటికే ఒక ఆలయం, మాస్క్ నిర్మాణం అక్కడ జరిగింది. వాటిని కాపాడుతూనే ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి భవిష్యత్తులో కబ్జాలకు గురి కాకుండా హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది.

## అన్వేష్ కేసులో ముమ్మర దర్యాప్తు

- **ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసుల లేఖ**



**హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** యూట్యూబర్ అన్వేష్‌పై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్వేష్ యూజర్ ఐడీ వివరాలు సమర్పించాలని కోరుతూ ఇన్‌స్టాగ్రామ్ నిర్వాహకులకు పోలీసులు లేఖ రాశారు. ఇన్‌స్టాగ్రామ్ నుంచి సమాధానం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. కాగా.. ఇటీవల హిందూ దేవతలపై అన్వేష్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. విదేశాల్లో ఉంటూ దేవీదేవతలపై అన్వేష్ వివాదాస్పద కామెంట్స్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. అన్వేష్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ వ్యాఖ్యలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో అన్వేష్‌పై సినీనటి, బీజేపీ నేత కరాటే కళ్యాణి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిపై బీఎన్ఎస్ సెక్షన్లు 352, 79, 299, ఐటీ చట్టంలోని 67 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా కూడా అన్వేష్‌పై వరుస ఫిర్యాదులు వస్తున్నాయి. అన్వేష్‌ను వెంటనే భారత్‌కు రప్పించాలని... అరెస్ట్ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. హీరోయిన్ల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్స్‌ను నిరసిస్తూ అన్వేష్ ఓ వీడియో చేశారు. అంతా బానే ఉంది. కానీ ఆ వీడియోలోనే హిందువులు దేవతగా కొలిచే సీతమ్మ వారితో పాటు ద్రౌపదిపై అన్వేష్ జుగుప్సకరమైన వ్యాఖ్యలు చేశారు. దీంతో హిందూ సంఘాలతో పాటు నెటిజన్లు కూడా ఆ వీడియోపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## దొరికింది తక్కువన్న అనుమానంలో సిట్

- **మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం**
- **శబరిమల బంగారం చోరీ వ్యవహారం**

**తిరువనంతపురం, జనవరి2 (జనంసాక్షి) :** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంతి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# పెద్దధన్వాడలో విద్యుత్ స్తంభాలు ఎత్తివేత





- **గతంలో ఇథనాల్ ఫ్యాక్టరీ కోసం తెచ్చిన పోల్స్**
- **ఇక కాలుష్య మహమ్మారి పోయినట్టేనని ప్రజల హర్షం**

**రాజోలి, జనవరి 02 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ రైతుల పోరాటంతో ఆగిపోయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏపీలోని నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం రాచర్లపాడు గ్రామంలో డిసెంబర్ 30న ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి స్థానికులు సానుకూలత చూపడంతో యాజమాన్యానికి అక్కడ మార్గం సుగమమైంది. దీంతో పెద్దధన్వాడ నుంచి శాశ్వతంగా ఎత్తివేస్తున్నట్టు స్పష్టమవుతోంది. శుక్రవారం పెద్దధన్వాడ ఫ్యాక్టరీ నిర్మించతలపెట్టిన స్థలంలో ఉన్నటువంటి కరెంట్ స్తంభాలను తొలగించారు. గతంలో అక్కడ విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు తీసుకొచ్చిన స్తంభాలు ప్రస్తుతం వెనక్కి తరలించడంతో ఫ్యాక్టరీ ఇక శాశ్వతంగా తరలిపోయినట్టేనని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి వివరణ కోరగా.. ఆ ఇథనాల్ కంపెనీతో తమకు ఎలాంటి ఒప్పందం కాలేదని తెలిపారు. వాళ్లకు సంబంధించిన ప్రాపర్టీ కావడంతో వారే నిర్ణయం తీసుకుంటారని, కానీ విద్యుత్ శాఖతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

## యూరియల కొరతపై ప్లకార్డులతో బిఆర్ఎస్ ప్రదర్శన

- **ప్లకార్డుల ప్రదర్శనను అడ్డుకున్న పోలీసులు**




**హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. యూరియా కొరతకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని శాసనసభలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా? కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది.

# నేడు కొండగట్టుకు పవన్ కళ్యాణ్

- **టిటిడి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**



**అమరావతి, జనవరి2 (జనంసాక్షి) :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం తెలంగాణ రాష్ట్రంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. ఈ క్రమంలోపవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు. గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్.. ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## ఈవీఎంలపై దుమారం వేళ కర్నాటకలో ఊహించని షాక్

- **ఈవీఎంల పనితీరుపై జనం సంతృప్తి**
- **రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్**

**బెంగళూరు, జనవరి2 (జనంసాక్షి) :** ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవం ఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు.

## ముఖ్యమంత్రికి డబ్బా కొట్టాలా?

**స్పీకర్ తీరుపై జగదీశ్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి 2 (జనంసాక్షి) :** అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయిందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు. దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వనన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడన్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపో వడం ఏంటని నిలదీశారు. సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డి , సునీతా లక్ష్మారెడ్డి మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ఉప్పల

- **సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కలిసారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆకాంక్షించారు.

## స్కూలు బస్సు బోల్తా..

- **తప్పిన ప్రమాదం**

**ఖమ్మం, జనవరి2 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేశ్‌పాడు వద్ద స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలో బోల్తా పడింది. వేంసూరు మండలం మద్దులగూడెంలోని వివేకానందా విద్యాలయం నుంచి సుమారు వంద మంది విద్యార్థులతో గణేశ్‌పాడు, ఎల్ఎస్ బంజరు, కేఎం బంజరు, మార్లకుంట, ముత్తుగూడెం తదితర గ్రామాలకు బయలు దేరింది. గణేశ్‌పాడు గ్రామ శివారులోకి రాగానే.. డ్రైవర్ వేగంగా బస్సు నడపంతో అదుపుతప్పి కాల్వలోకి పల్టీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో దాదాపు 40 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను విద్యార్థుల తల్లిదండ్రులు, వీఎం బంజరు పోలీసులు.. పెనుబల్లి, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు.

## ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసై అప్పులపాలు

- **తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య**

**కామారెడ్డి, జనవరి 2 (జనంసాక్షి) :** ఆన్‌లైన్ గేమ్‌ల వ్యసనం కారణంగా మరో యువకుడు బలయ్యాడు. కామారెడ్డి జిల్లాలోని ఓం శాంతి కాలనీకి చెందిన శ్రీకర్(30) ఆన్‌లైన్ గేమ్‌లో నష్టాలు రావడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంత కాలంగా శ్రీకర్ ఆన్‌లైన్ బెట్టింగ్స్, రమ్మీ వంటి గేమ్స్‌కు బానిసయ్యాడు. తల్లిదండ్రులు, స్నేహితులు ఎంతగా వారించినా వారి మాటలు పట్టించుకోలేదు. తొలుత చిన్న మొత్తాల్లో లాభాలు రావడంతో.. మరింత ఆశతో బంధువులు, స్నేహితుల వద్ద అప్పుచేసి మరీ ఆడటం మొదలుపెట్టాడు. గత రెండు సంవత్సరాలుగా సుమారు రూ.20లక్షల వరకు ఆన్‌లైన్ గేమ్‌లో నష్టపోయాడని బాధితుడు తల్లి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీకర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అతడు ఏయే యాప్‌లలో ఎంత డబ్బు పోగొట్టుకున్నాడు? ఎవరెవరు అతన్ని వేధించారు? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. రెండేళ్లుగా ఎన్నో చోట్ల అప్పులు తీసుకున్నాడని.. ఇటీవల అప్పిచ్చిన వాళ్లు తిరిగివ్వాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల డిజిటల్ యాక్టివిటీస్‌పై దృష్టి సారించాలని, బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ గేమింగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370